KidsHubs

వీడియో మీడియా 1-10 తరగతులు

# వీడియో మాన్యువల్

బుక్ 1 - వర్షన్ 3



చిన్నారులను, యవ్వనస్తులను శిష్యులుగా తీర్చిదిద్దే ఉచిత గ్లోబల్ కార్యక్రమమే కిడ్స్ హబ్స్. ఇప్పటికే అమలులో ఉన్న ఒక కార్యక్రమంలో భాగంగానైనా లేదా ఒక గ్రూపులోనైనా ఉపయోగించవచ్చు, లేదా ఒక సంఘంలో, బడిలో, క్యాంపులో లేదా మీ సమాజంలో ఒక కొత్త గుంపు ఆరంభించడానికైనా దీన్ని ఉపయోగించవచ్చును. బైబిల్ ఆధారంగా చిన్న పిల్లలు యేసును వెంబడించడం ఎలాగో నేర్చుకోవడానికి సహాయం చేసేదే అయినా ఈ కిడ్స్ హబ్స్ జీవితానికి కావలసిన క్రొత్త నైపుణ్యతలు కూడ నేర్చుకోవడానికి ఉపయోగపడుతుంది. పెద్దలు, యువకులు చిన్న బిడ్డలతో సంభాషించేలా పురికొల్పి, వారిని శిష్యులుగా తీర్చిదిద్దడానికి సహాయపడే గొప్ప మార్గమిది. కిడ్స్ హబ్స్ కార్యక్రమాన్ని దేని ఆధారంగానైనా ఉపయోగించుకోవచ్చు- అది క్రీడలైనా, మీడియా అయినా ఫోటోగ్రఫి, డ్రామా, వంటలు, వ్యవసాయం, చదరంగం, సంగీతంలాంటివి మరేవైనా కావచ్చు. కిడ్స్ హబ్స్ అనేది ఒక సంస్థకాదు కాని, ఒక ఉచిత ఆలోచన, ఓ ఉద్యమం. మీరు ఏది రూపొందించినా, దాన్ని www.kidshubtv.com అనే వైబ్‌సైట్ లో అప్‌లోడ్ చేయడం ద్వారా లేదా Max7 వారి ఓపెన్ సోర్స్ వెబ్‌సైట్ www.max7.org ద్వారా కిడ్స్ హబ్స్ తో పంచుకోవచ్చు. ఒక కిడ్స్ హబ్ కార్యక్రమం చెయ్యాలంటే, ఆ హబ్ నాయకులందరిలో సంపూర్ణ యథార్థత ఉండాలి, అలాగే చిన్నబిడ్డలకు సేవచేసి, వారిని ఎల్లవేళ్లల కాపాడగలిగి ఉండాలి. ఇది అందరూ నేర్చుకోగలిగేలా సురక్షితమైన, చురుకైన ఉల్లాసభరిత వాతావరణంలా ఉండాలి. యేసు, బైబిల్ తమ జీవితంలో అన్ని భాగాలకు చెందిన అంశాలను చిన్నబిడ్డలు నేర్చుకుంటారు.



## ఈ కిడ్స్ హబ్ వీడియో మీడియా మాన్యువల్ ఎక్కడనుంచి వచ్చింది?

ఈ మాన్యువల్ కోల్‌కతాకు చెందిన కిడ్స్ హబ్‌వారు తయారుచేసిన కార్యక్రమం. ఆ నగరంలో నిరుపేదలు నివశించే ఒక ప్రాంతానికి చెందిన 44మంది చిన్నారులతో మొదట ఈ కార్యక్రమాన్ని తయారుచేశారు. వీడియో మీడియా శిక్షణ ఒక వారం రోజుల క్యాంపు. ఈ క్యాంపు ముగిసిన తర్వాత కూడ ఆ గుంపు తమ పాఠశాలలో నిర్వహించబడే కిడ్స్ హబ్ ద్వారా తాము నేర్చుకున్న విషయాలను కొనసాగిస్తారు. ఆ పిల్లలకోసం ఉపయోగించిన కార్యక్రమమే ఈ మాన్యువల్‌లో ఉంది. దీన్ని మీ సందర్భానికి అనుగుణంగా మార్చుకొని ఉపయోగించవచ్చు. కిడ్స్ హబ్ ప్రారంభం కావడానికి పూర్వం కోల్‌కతాలోని పిల్లల్లో కనీసం కెమెరా పట్టుకున్నవాళ్లు ఒక్కరూ కూడ లేరు. 4వ రోజుకల్లా

వాళ్లంతట వాళ్లే చిన్న చిన్న బైబిల్ కథలను కెమేరాలో బంధించే స్థాయికి వచ్చారు. దాని ఫలితాలు అద్భుతంగా వచ్చాయి. వాటిని కోల్‌కత అని సర్చ్ చేసినా లేదా, www.kidshubtv.com అనే చానెల్‌లోనైనా చూడవచ్చు.

కోల్‌కతా మాదిరి ప్రకారం పిల్లల్ని 14 గుంపులుగా విభజించి, ఒక్కో గుంపులో 3-4 ఉండేలా చూసి, వీరికి ఒక కెమెరా ఇస్తారు. వాళ్లు చిన్న కోడక్ "ప్లేస్పోర్ట్స్" కెమేరాలు ఉపయోగించారు. ఫ్లిప్, సోనీ బ్లాగీ లేదా స్మార్ట్ ఫోన్ వీడియో కెమెరా కూడ పనిచేస్తుంది.

కెమెరాలకు పేర్లు రాసి పెట్టడం ముఖ్యం. ఎందుకంటే తమ గుంపుకు చెందిన కెమెరా ఏదో తెలుసుకోవడానికి, ఎలాంటి గందరగోళం లేకుండ చేసుకోవడానికి వీలవుతుంది.

వారం రోజులు కొనసాగే ఈ వీడియో శిక్షణా కార్యక్రమంలో పిల్లలకు తమ వీడియోలను ఎడిట్ చేయడం నేర్పించడానికి సరిపోయినంత సమయం ఉండదు. కిడ్స్ హబ్ నాయకులే ప్రతిరోజు సాయంత్రం ఆ వీడియోలను ఎడిట్ చేసారు. ఒకవేళ మీ కిడ్స్ హబ్ అనేక వారాలు కొనసాగే వీలుంటే, పిల్లలే స్వయంగా ఎడిటింగ్ చేసుకోవచ్చు. దీనికోసం, ఐమూవీ, లేదా విండోస్ మూవీ మేకర్ వంటి ప్రత్యేక సాఫ్ట్ వేర్ ఉంటుంది. లేదా వీడియో ఎడిటింగ్ కోసమే రూపొందించిన ఇతర సాఫ్ట్ వేర్ అయినా ఉపయోగించవచ్చు.

ఉత్సాహంగా ఉండండి. నాయకులకు మీడియా గురించిన ఎంత జ్ఞానం ఉన్నప్పటికీ, బోధించడానికి అనువుగా ఉండేలా ఈ పాఠాలను సులభమైన రీతిలో రూపొందించారు.

## వీడియో పాఠాల విహంగ వీక్షణం


| సంఖ్య | సెషన్ టైటిల్ | పేజి |
|---|---|---|
| 1 | ఫ్రేమింగ్, ట్రిమింగ్ | 5 |
| 2 | కెమెరా ఉపయోగించడం ఎలా | 10 |
| 3 | కంపోజిషన్, రూల్ ఆఫ్ థర్డ్స్ | 17 |
| 4 | లైటింగ్ | 22 |
| 5 | ప్రాజెక్ట్ - 1 (పోగొట్టుకున్న నాణెం ఉపమానం) | 25 |
| 6 | ప్రాజెక్ట్ - 2 (స్టోరీ బోర్డింగ్) | 29 |
| 7 | ఎడిటింగ్ అంటే ఏమి? | 33 |
| 8 | సౌండ్ | 36 |
| 9 | ప్రాజెక్ట్ - 2 బి (చిత్రీకరణ, నటన) | 39 |
| 10 | షోకేస్ | 41 |


వీడియో ప్రొడక్షన్ గురించి మీకు పెద్దగా ఏమీ తెలియకపోయినా, మీరు నడిపించగలిగే విధంగా వీటిలో ఒక్కొక్క పాఠం రూపొందించడం జరిగింది. మీరు పిల్లలకు నేర్పించే ముందు ఒక్కో పాఠం పూర్తిగా చదవండి. మీ అంతట మీరు ఒక్కో యాక్టివిటీ / ఎక్సర్‌సైజు వీడియో తీయడానికి ప్రయత్నించండి. వీడియో ఉదాహరణలను www.kidshubtv.com లేదా www.max7.org అనే వెబ్‌సైట్లలో డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.



| పాఠం సంక్షిప్తంగా | |
|---|---|
| ప్రతి కిడ్స్ హట్స్ పాఠం ఈ క్రింది అంశాలను ఉపయోగిస్తుంది, అయితే అవి ఖచ్చితంగా ఇదే క్రమంలో ఉండవలసిన అవసరం ఉండదు: | |
| ఊహలు రేకెత్తించండి | పాఠంలోనికి వెళ్లేముందు అందరి గమనాన్ని కేంద్రీకరించే ఒక తమాషా కార్యక్రమం చేపట్టండి. నేర్పించబోయే విషయాల గురించిన ఉత్సాహం కలిగించండి. తర్వాతి పాఠంలో ఉపయోగించబోయే కొన్ని సాధారణ నైపుణ్యాలను ఉపయోగించవచ్చు. |
| బైబిల్‌ని కమ్యూనికేట్ చెయ్యడం | వీడియో స్కిల్స్ గురించి నేర్పించే విషయాలు మనం బైబిల్‌లో కనుగొనే సంగతులతో ఎలా సంబంధం కలిగివుంటాయో పరిశోధించి తెలుసుకునే సమయం. |
| మీడియా గురించి తెలుసుకోవడం | ఈ పాఠం కోసం అవసరమైన వీడియో స్కిల్స్ నేర్పించే సమయం |
| నైపుణ్యాలను అన్వయించడం | నేర్చుకొంటున్న పాఠాలపై పనిచేయడం ద్వారా పిల్లలు ప్రాక్టికల్‌గా అనుభవం గడించేలా చెయ్యడం |
| పునఃపరిశీలన / రివ్యూ | పాఠంలో చివరి భాగం. నేర్పిన పాఠం పిల్లలు గుర్తుంచుకునేలా మరొక్కసారి ముఖ్యాంశాలు చెప్పడం. |

| ఈ మాన్యువల్‌లో ఉపయోగించిన పదాలు, వాటి వివరణ | |
|---|---|
| కెమెరా ఆపరేటర్ | చిత్రీకరించవలసిన ఒక విషయాన్ని రికార్డుచేయడం కోసం ఫిల్మ్ కెమెరాగాని, లేదా వీడియో కెమెరా గాని ఉపయోగించే వ్యక్తిని ఆపరేటర్ అంటారు. |
| క్యారెక్టర్ | 1. ఒక డ్రామా, కథ, మొదలైనవాటికి ప్రతినిధిగా ఉండే వ్యక్తి<br>2. ఒక నాటకంలో లేదా చిత్రంలోని ఒక భాగం లేదా ఒక పాత్రను క్యారెక్టర్ అంటారు |
| కంపోజిషన్ | వస్తువులను, నటులను, స్థలాన్ని ఫ్రేముకు తగ్గట్టు అమర్చడం |
| డైరెక్టర్ | కెమెరాని ఎంతవరకు ఉపయోగించాలి, ఎక్కడ ఉపయోగించాలి అనేవి నిర్ణయించే వ్యక్తి, అలాగే నీనటుల చేత పని చేయించే వ్యక్తి. |
| ఫ్రేమ్ | 1. కెమెరాలో రికార్డుచేయబడే దానినే ఫ్రేమ్ అంటారు. ఒక చిత్రం ఎలాగో అలాగే వీడియో |

| | |
|---|---|
| | కెమెరా చతురస్రాకారపు బొమ్మలను రికార్డు చేస్తుంది. ఆ ఫ్రేమ్‌కి వెలుపట ఉండేది కెమెరాలో రికార్డు చేయబడదు.<br>2. ఫ్రేమ్ చేయడం అంటే, ఒక ప్రత్యేకమైన దృశ్యాన్ని కెమెరాలో బంధించడానికి తీసే షాట్ అని కూడ చెప్పవచ్చు. |
| ఫుటేజ్ | ఇది చిత్రీకరణ రంగంలో ఉపయోగించబడే పాత మాట. ఒక చిత్రాన్ని తీయడానికి ఎంత ఫిల్మ్ పట్టింది, ఎంత ఎక్స్‌పోజ్ చేయబడింది చెప్పేటప్పుడు ఫుటేజ్ అనే పదం వాడతారు. దీన్ని అడుగులలో కొలుస్తారు. వీడియో తీసేటప్పుడు, ఎంత వీడియో తీసాము, 'స్క్రీన్‌మీద దాని నిడివి ఎంత ఎంత వస్తుందో చూద్దాం' అనే సందర్భంలో ఫుటేజి అనే పదాన్ని ఉపయోగిస్తారు. |
| హెడ్‌రూమ్ | తెరమీద, ఒక సబ్జెక్ట్ (ఒక వ్యక్తి లేదా వస్తువు) తలకు పైన, ఫ్రేమ్ యొక్క పై భాగానికి మధ్య ఉన్న స్థలాన్ని హెడ్‌రూమ్ అంటారు. |
| లీడ్‌రూమ్ | ఒక సబ్జెక్ట్ (ఒక వ్యక్తి లేదా వస్తువు) ముందుకు సాగడానికి తన ఎదుట ఉన్న స్థలాన్ని లీడ్‌రూమ్ అంటారు. ఉదా; తెరకు ఎడంవైపున ఒక వ్యక్తి బైక్‌మీద ఉన్నాడనుకోండి, అతను ముందుకు వెళ్లడం కోసం కుడివైపున ఉన్న ఖాళీ ప్రదేశాన్ని లీడ్‌రూమ్ అంటారు. |
| షాట్ | ఒక కెమెరాలో ఏకకాలంలో ఎలాటిం అంతరాయం లేకుండ చిత్రీకరించిన సన్నివేశాన్ని షాట్ అంటారు. షాట్స్ అనేవి కథను నిర్మించడానికి ఉపయోగించే ఇటుకల వి. ఒక్కో షాట్ తీశాక, అన్నినీ కలిపి ఎడిటి చేసి  ఒక కథను తయారు చేస్తారు. |
| స్టోరీబోర్డ్ | కథను తయారుచెయ్యడానికి ఏది చిత్రీకరించాలో తెలిపడం కోసం ఒక కాగితం మీద వేసే బొమ్మలను స్టోరీబోర్డ్ అంటారు. కథ మొత్తానికి అది ఒక (బ్లూప్రింట్) నమూనా వలె ఉంటుంది. |
| సబ్జెక్టు | ఏ షాట్లోనైనా మీరు చిత్రీకరించే ప్రధాన వ్యక్తి, జంతువు లేక వస్తువును సబ్జెక్ట్ అంటారు. |
| టైమింగ్ | ఒక షాట్ తీయడానికి పట్టే సమయాన్ని టైమింగ్ అంటారు. ఎక్కువ షాట్స్ చాల చిన్నవిగా ఉంటాయి. |

పాఠం 1

# ఫ్రేమింగ్, షాట్స్, టైమింగ్

రన్నింగ్ టైమ్: 60-90 నిమిషాలు

| బైబిల్ వాక్యభాగం, సందేశం |
| --- |
| మత్తయి 18:10-14 - దేవుడు చూసినప్పుడు, ప్రమాదంలో ఉన్న ఓ చిన్న గొర్రెపిల్లనైనా ఆయన గమనిస్తాడు. లూకా 15:3-7 కూడ చూడండి |
| **ముఖ్యమైన తలంపులు** |
| ▪ ఫ్రేమ్: ఈ పాఠం చివరికల్లా పిల్లలు కెమెరా ఫ్రేమ్‌లో ఏమున్నదో ఎలా చూడాలి అనే విషయాన్ని అర్ధంచేసుకుంటారు.<br>▪ షాట్స్: వీడియో అనేది 'షాట్స్'తో లేక చిన్న చిన్న వీడియోలను కలిపి ఒక పెద్ద కథను తయారు చెయ్యడానికి ప్రయత్నించడమే అని వారు గ్రహిస్తారు.<br>▪ టైమింగ్: షాట్స్ అంటే కొద్ది సమయంలో తీసేవిగా అర్ధం చేసుకుంటారు. |
| **సిద్ధపాటు** |
| ▪ పిల్లలు అక్కడికి చేరుకునే లోపు, పాఠంలో ఉన్న అంశాన్ని మీరు బాగా తెలుసుకోండి.<br>▪ www.max7.org నుంచి తప్పిపోయిన గొర్రె కథను డౌన్‌లోడ్ చేయండి. |
| **అవసరమైన పరికరాలు:** |
| కెమెరా, బొమ్మ, ప్రొజెక్టర్ లేదా టివి మానిటర్ (ఫుటేజిని చూడానికి), కంప్యూటర్, వర్క్ బుక్, పెన్సిల్ (పిల్లలందరికి ఒక్కొక్కటి), ఒక బోర్డు (బొమ్మలు వేయడానికి), ఈ పాఠానికి అవసరమైన వీడియోలు డౌన్‌లోడ్ చేసుకోండి, ఒక స్టాప్‌వాచ్, కార్డుబోర్డ్ ఫ్రేములు (ఇది తప్పనిసరిగా అవసరమైది కాదు). |

## పాఠం 1 - సంక్షిప్తంగా

| ఊహలకు పని కల్పించండి | 15 నిమిషాలు |
| --- | --- |

| యాక్టివిటీ 1 | యాక్టివిటీ 2 - ఆహారాన్ని లెక్కించండి. |
|---|---|
| పుస్తకం చివరిలో ఇచ్చిన అనుబంధ సమాచారంలో నుంచి ఒక యాక్టివిటీ ఎంచుకొని, దానితో పిల్లలకు స్వాగతం పలకండి. ఇది పిల్లలు ఒకరినొకరు తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది. ఏదైనా ఒక తమాషా ఆట ఆడించవచ్చు. ఉదా. పీపుల్ టు పీపుల్ గేమ్. | మీరొక సంచి నిండా స్వీట్లు, లేదా చాక్లెట్లు, లేదా పండ్లు తెచ్చారని, అవి అందరికీ సరిపోతాయని పిల్లలకు చెప్పండి. అయితే, ఉన్న పిల్లల సంఖ్యకంటే ఆ సంచిలో ఒక చాక్లెట్ తక్కువగా ఉండేలా ముందుగానే జాగ్రత్తపడండి. పిల్లలంతా ఎంతమంది ఉన్నారో లెక్కించమని ఒకరికి, చాక్లెట్లు/స్వీట్లు ఎన్ని ఉన్నాయో లెక్కించుమని మరొకరికి చెప్పండి. ఇప్పుడు వాళ్ల జవాబు ఏమిటో చెప్పమని అడగండి. అందరినీ ఈ క్రింది ప్రశ్నలు అడగండి:<br>• ఏదైనా సమస్య ఉందా (అవును, అయితే ఒక్కటి కనిపించదు)<br>• మనం ఏమి చెయ్యవచ్చు?<br>ఈ సమస్యను తర్వాత పరిష్కరించుదామని పిల్లలకు చెప్పండి |

## యాక్షన్ పదాలు - ''యాక్షన్'', ''కట్'' 1 MIN

అనేక పాఠాలలో మనం ఒక 'యాక్షన్ పదాన్ని' నేర్పిస్తాం. ఇవన్నీ సరదాగా సాగిపోయే కార్యక్రమాలు. వీటిలో ఒక కాన్సెప్ట్ నేర్పించడంతో పాటు అందరినీ మౌనంగా కూర్చుండ బెట్టడానికి ఉపయోగపడతాయి. పిల్లలకు ఆ పదాలనూ, వాటితో పాటు చేసే పనులనూ నేర్పండి:

మీరు ''యాక్షన్'' అని అనగానే, పిల్లలు చుట్టూ పరుగెత్తడం, దూకడం, మాట్లాడటం, డాన్సు చెయ్యడం లేదా వారికిష్టమొచ్చిన పని ఏదైనా చెయ్యవచ్చు. మీరు 'కట్' అని అరవగానే అందరూ ఆగిపోయి నిశ్శబ్దంగా ఉండాలి. ఇదంతా సరదాగా సాగిపోయేలా చేసి, పిల్లలకు విషయం అర్థమయ్యేంతవరకు 2-3 సార్లు ఇలా ప్రయత్నించండి.

## ఫ్రేమ్ ఆట (ఫ్రేమ్‌లు, షాట్లు, టైమింగ్) 6 MINS

*ఈ యాక్టివిటీ ద్వారా పిల్లలకు ఫ్రేమింగ్ గురించి, కెమెరా ఏం 'చూస్తుంది' అనే విషయాలు నేర్పడానికి వీలవుతుంది. పిల్లలందరినీ రెండు వరుసల్లో నిలబడమని చెప్పండి. మధ్యలో 7 అడుగులు దూరం ఉండాలి. అందరూ చేతులు చాపి నిలబడమనండి. (రెండు చేతుల బొటనవేలు నుంచి చూపుడువేలు వరకు చాపి, ఒక ఫ్రేమ్ తయారుచెయ్యాలి). ఆవిధంగా ఒక చతురస్రాకారం ఏర్పడేలా చెయ్యాలి. ఇది వారి 'ఫ్రేమ్' అని వాళ్లకు వివరించండి. ఇది గోడమీద తగిలించే పటం ఆకారంలో ఉంటుందని, మీరు కెమెరాని ఉపయోగించినప్పుడు కెమెరాలో కనిపించే ఫ్రేమ్‌కూడ ఇలాగే ఉంటుందని చెప్పండి. ఆ ఫ్రేమ్‌లో గుండా వారి ఎదురుగా నిలబడిన వ్యక్తిని చూడమనండి.*

పార్ట్ 1: ప్రతి లైనులో ఉన్న పిల్లలు వంతులవారీగా రావాలి. ఒక లైను 'యాక్టర్లు'గా రెండో లైను 'కెమెరా ఆపరేటరు'గా ఉంటారు. కెమెరా ఆపరేటరు తమ చేతులతో ఫ్రేమ్ తయారుచేస్తుండగా, వాళ్లకు ఎదురుగా ఉండే యాక్టరు తమాషా పోజులో నిలబడతారు. (ఉదా. చిరునవ్వు చిందించడం, పెద్దగా నవ్వడం, బాధపడుతున్నట్టు, లేక వెర్రివాడిలా చూడటం). ప్రతి నిమిషానికి వారి పాత్రలను మారుస్తూ ఉండాలి.

వివరించండి: మీ వేళ్లసందుల్లోనుంచి మీరు చూస్తున్నది, వీడియో తీస్తున్నప్పుడు కెమెరాలో చూసేలాటిందని చెప్పండి. ఫ్రేముకు లోపల ఏమున్నది, బయట ఏమున్నది చూడానికి మీ వేళ్లతోనే ప్రాక్టీసు చెయ్యాలి. కెమెరా చూసే భాగాన్ని ఫ్రేమ్ అంటారని పిల్లలకు అర్థమయ్యిందో లేదో పరీక్షించి చూడండి.

పార్ట్ 2: తమ ఫ్రేమ్‌ను (వేళ్లను) కాస్త దూరంగా లేదా కళ్లకు దగ్గరగా జరిపి చిత్రం యొక్క ఫ్రేమ్‌లో వస్తున్న మార్పును గమనించుమని పిల్లల్ని ప్రోత్సహించండి. వేళ్లు కంటికి దగ్గరగా ఉన్నప్పుడు (ఎక్కువ చూడవచ్చు) ఫ్రేమ్‌లో ఏమి కనిపించింది, లేక వేళ్లను దూరంగా పెట్టి చూసినప్పుడు (తక్కువ చూడటం) ఏమి గమనించారో పిల్లలను అడిగి తెలుసుకోండి.

**పిల్లలు మాట్లాడతారు** **4 నిమిషాలు**

పిల్లలందరిని ఒకచోట మీకు సమీపంగా కూర్చోబెట్టండి. చర్చను ఆరంభించడానికి పిల్లలను ఈ ప్రశ్నలు అడగండి. అలాగే మీరు మొట్టమొదటిసారి కెమెరాని ఎప్పుడు ఉపయోగించారు, అప్పుడు మీకు ఎలా అనిపించింది వాళ్లకు చెప్పండి.

- మీలో ఇంతకు ముందు కెమెరా పట్టుకొన్నది ఎవరు? (లేక మీరు చివరిసారిగా కెమెరాని ఉపయోగించింది ఎప్పుడు?)
- కెమెరాని ఉపయోగించడంలో మీరు బాగా ఆనందించిన విషయం ఏది?
- ప్రజలు కెమెరాని ఎందుకు ఉపయోగిస్తారు?

## బైబిల్ గురించి మాట్లాడటం - 20 నిమిషాలు

### ఒక వీడియో చూడండి

3 MINS



కొన్ని వరుస దృశ్యాలున్న ఓ చిన్న వీడియోని చూపండి.
దానిలో వైడ్, మీడియమ్, క్లోజప్ షాట్స్ కలిపి చూపండి.

మీరు ఉపయోగించదగిన మంచి వీడియో ఇక్కడ చిత్రంలో చూపిన ''తప్పిపోయిన గొర్రెను గూర్చిన ఉపమానం'' (www.kidshubtv.com లేక www.max7.org నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు).

### యాక్టివిటీ - చేసి చూపడం (ఐచ్ఛికం - 5 నిమిషాలు)

మీకు ఎక్కువ సమయం ఉన్నట్లయితే, కొన్ని నిమిషాలు పిల్లలచేత ఈ కథలోని వివిధ భాగాలను నటింపచెయ్యవచ్చు. తద్వారా కథలో ఏమి జరిగింది అనేది పిల్లలు అర్థంచేసుకోవడానికి ఉపయోగపడుతుంది. వాళ్లచేత గొర్రెల కాపరి, 99 గొర్రెలు, తప్పిపోయిన గొర్రె మొదలైన పాత్రలు వేయించవచ్చు.

### చర్చ (లూకా 15:3-7)

7 MINS

పిల్లలతో కూర్చొని, లూకా 15:3-7 లో ఉన్న బైబిల్ కథను గురించి ఈ ప్రశ్నలు చర్చించండి. ఈ వీడియో కథ బైబిల్లో నుంచే వచ్చింది అని పిల్లలు చూడానికి వీలుగా బైబిల్ తెరచివుంచండి. పిల్లలందరికీ బైబిళ్లు ఉన్నట్లయితే వాటిని తెరువమని చెప్పండి.

లూకా 15:3-7 కలిసి చదవండి.

- ఈ బైబిల్ కథలో మీకు నచ్చిన విషయమేమిటి?
- ఈ కథలో ఆశ్చర్యపరచే సంగతి ఏమున్నది?
- నీవే గొర్రెల కాపరివి ఐతే, ఏమి చేసి వుండేవాడవు?
- 99 గొర్రెలు ఉన్నందుకు తృప్తిపడి, పోయిన ఆ ఒక్క గొర్రె గురించి బాధపడటం ఎందుకు అనుకుంటావా?

యేసు ఈ కథ చెప్పడం వెనుక ఉన్న కారణాన్ని వివరించండి. యేసు సాధారణ ప్రజలతోను, వీధుల్లో ఉండేవారితోను కలిసిపోతున్నాడని కొందరు నాయకులు (పరిసయ్యులు, మత బోధకులు అని పిలువబడేవారు) అనుకున్నారు. యేసులాంటి వ్యక్తి కేవలం మంచివాళ్లతో, ముఖ్యమైనవాళ్లతో మాత్రమే కలవాలి అని వాళ్లు భావించారు! అయితే దేవుడు ప్రతి ఒక్కరి పట్ల  ఆసక్తి కలిగివున్నాడని, వారు ఎంత చిన్నవాళ్లయినా లేక ప్రాముఖ్యత లేనివాళ్లయినా సరే అందరిని ప్రేమిస్తాడని చూపడానికే యేసు ఈ కథను చెప్పాడు.

- యేసు వివరించినట్లుగా, ఆ కాపరి దేవునిలాంటివాడైతే, ఈ కథ మనకు దేవుని గురించి ఏం తెలియజేస్తుంది?
- నీవు దొడ్డిలో సురక్షితంగా ఉన్న 99 గొర్రెల వలె ఉన్నావని అనుకొంటున్నావా లేక అడవిలో తప్పిపోయిన గొర్రెలా ఉన్నావని అనుకొంటున్నావా?

యేసు తప్పిపోయిన గొర్రెలన్నిటిని కనుగొనాలి అనుకొంటున్నాడు. ఈ కథ అయిన తర్వాత, మరికొన్ని పేజీలు తిరగేస్తూ ఉండగా, యేసు తాను "నశించినదానిని వెదకి రక్షించడానికే వచ్చానని" లూకా 19:10లో చెప్పాడు. యేసు నిన్ను ప్రేమిస్తున్నాడు, నీ గురించి శ్రద్ధ కలిగివున్నాడు.

- పిల్లలు ఈ విషయమై ఇంకా తెలుసుకోగోరినట్లయితే, ఎవరితోనైనా మాట్లాడే అవకాశం వారికి కల్పించండి.

| మీడియాని పరిశోధించండి | 25-30 నిమిషాలు |
|---|---|

## యాక్టివిటీ: అన్నీ కలపండి. 12 నిమిషాలు

*ఒక వీడియో కథను ఎలా కూర్పు చేస్తారన్నది  ఈ యాక్టివిటీ ద్వారా పిల్లలు నేర్చుకొంటారు.*

ఒక వీడియోని ఎలా కూర్పు చేస్తారో వివరించడానికి అర్థం చేసుకోవడానికి మనం ఈ వీడియో కథను ఉపయోగించుకుంటామని పిల్లలకు వివరించండి. ఇది చాలా ముఖ్యం, ఎందుకంటే రానున్న రోజుల్లో వాళ్లు తమ సొంత బైబిల్ కథలను చిత్రీకరించబోతున్నారు.

మొదటి భాగం: ఈ క్రింది ప్రశ్నలు అడగండి (ఈ భాగాన్ని చాలా క్లుప్తంగా ఉండేలా చూడండి).

| | |
|---|---|
| ▪ ఇదే వీడియో కథను మీరు నిజమైన మనుష్యులు, నిజమైన గొర్రెలతో తయారు చేస్తుంటే మీకు ఏమేమి అవసరమవుతాయి? | జవాబు: నటులు, గొర్రెలు, కెమెరా, కెమెరా ఆపరేటర్, ఓ కథ, బండలు, చెట్లు, సంగీతం, మొ.వి. |
| ▪ ఈ కథలో నీవు ఏదైనా ఒక నటుడిగా ఉంటే, ఎలా నటిస్తావో ఒకసారి నాకు చూపించు. | పిల్లలందరూ ఎవరి పాత్రలు వారు ఒకేసారి కలిసి నటించాలి- కొందరు గొర్రెలుగా, మరికొందరు గొర్రెల కాపరిగా నటించాలి. |
| ▪ ఈ కథలో నీవు కెమెరా ఆపరేటర్‌వి అయితే, నీవు ఏం చేస్తావు? అందరూ ఒకేసారి చెయ్యాలి. | పిల్లలు తమ వ్రేళ్లను కెమెరా ఫ్రేమ్‌లా అమర్చి, ఆ యాక్షన్‌ని వీడియో తీయాలి. |

**రెండవ భాగం: కెమెరా ఆపరేటర్‌గా ఎలా ఉండాలి?**

పిల్లలను లేచి నిలబడమని చెప్పి, ఎదురెదురుగా రెండు లైన్లలో నిలబెట్టండి.

ఈ వీడియో కథను తయారుచెయ్యడానికి ఒక కెమెరా ఆపరేటర్ ఏమిచెయ్యాలి అనే విషయం గురించి మనం ఆలోచించబోతున్నామని పిల్లలకు వివరించండి. ఇది తెలుసుకోవడానికి, మీరు మూడు పదాలను అర్థం చేసుకోవాలి- అవి ''ఫ్రేమ్, 'షాట్', 'టైమింగ్'.

| ఆ మూడు విషయాల గురించి వివరించడం కోసం ఈ సామాన్యమైన యాక్టివిటీస్ చేయండి. మొదిసారి, ప్రతి యాక్టివిటీలోనూ, ఒక లైనులో ఉన్న పిల్లలు కెమెరా ఆపరేటర్లుగాను, రెండో లైనులోని పిల్లలు యాక్టర్లుగాను ఉంటారు. ఇది 30-60 సెకన్ల వరకు చేయించి, ఆ తరువాత వారి పాత్రలను మార్చండి: | |
|---|---|
| 1. ఫ్రేమ్ | ముందుగా, వారి చేతివేళ్లను కెమెరా ఫ్రేమ్ ఆకారంలో పట్టుకోమనండి. (పాఠం ఆరంభంలో ఉన్న ఫ్రేమ్ ఆటను చూడండి). మొదటి లైనులో ఉన్న కెమెరా ఆపరేటర్లు తమ వేళ్లను ఉపయోగించి వేరే లైనులో ఉన్న యాక్టర్లను వీడియో తీయమని చెప్పండి. రెండు వరుసల్లో ఉన్న పిల్లల పాత్రలు మార్చి ఈ పనులు మరల మరల చేయించండి. |
| 2. షాట్ | రెండవదిగా, వీడియోలో 'షాట్' అంటే ఏమిటో చూపించడానికి దాన్ని వివరించండి. ఆరంభంలో మనం నేర్చుకొన్న ''యాక్షన్'', ''కట్'' అనే మాటల్ని ఇప్పుడు మీరు ఉపయోగించబోతున్నారు.<br>▪ లీడర్ ''యాక్షన్'' అని చెప్పగానే - యాక్టర్లు నటించడం ఆరంభిస్తారు (గొర్రెలుగా, లేక గొర్రెల కాపరిగా), కెమెరా ఆపరేటర్లు యాక్టర్లు చేస్తున్నదానిని చిత్రీకరిస్తారు.<br>▪ లీడర్ ''కట్'' అని చెప్పగానే - అందరూ ఆగిపోవాలి.<br>ఇలా మరికొన్నిసార్లు చేయించి, రెండు వరుసల పాత్రలు మారుస్తూ ఉండండి.<br>'యాక్షన్' అని చెప్పింది మొదలు 'కట్' అనే వరకు ఈ మధ్యలో జరిగినదంతా 'షాట్' అంటారని వివరించండి. వీడియోలు ఇలాంటి ఎన్నో షాట్లతో తయారవుతాయి. ప్రతి షాట్ లోనూ కథలోని ఒక చిన్న భాగం ఉంటుంది. |
| 3. టైమింగ్ | మూడవది, ఈ యాక్టివిటీ కోసం రెండు వరుసలను కెమెరా ఆపరేటర్లుగా చెయ్యండి. మీ నాయకులలో మరొకరిని యాక్టర్‌గా ఉండమనండి. అతను తమాషా యాక్షన్లు చెయ్యడానికి వెనుకాడని వ్యక్తి అయితే మంచిది.<br>లీడర్ చేసే పనులన్నిని వీడియోలో చిత్రీకరించుమని కెమెరా ఆపరేటర్లను (పిల్లలందరిని) అడగండి. ఈ క్రింది మూడు యాక్టివిటీలను చేస్తూ, ఇవ్వబడిన సమయాన్ని పాటించండి. టైమింగ్ అనేది చాలా ముఖ్యమని యాక్షన్ చేస్తున్న మీ లీడర్ తెలుసుకోవాలి. ''యాక్షన్'' (మొదలుపెట్టాలని కోరినప్పుడు) మరియు ''కట్'' (ఆపాలని కోరినప్పుడు) అనే పదాలను ఉపయోగించండి.<br>1. యాక్షన్ - లీడర్ నడుస్తుటాండు, అనుకోకుండ తన చేతిలోనుంచి ఏదో పడిపోతుంది. కొన్ని అడుగులు ముందుకు వేసిన తర్వాత, ఆ సంగతి గుర్తించి, వెనక్కి తిరిగి వెళ్లి దాన్ని తీసుకొని విదిలిస్తాడు - కట్ (10-15 సెకండ్లు)<br>2. యాక్షన్ - పైకి ఎగిరి, చుట్టూ తిరిగి ''యే!'' అంటాడు - కట్ (3-4 సెకండ్లు)<br>3. యాక్షన్ - పిల్లలవైపు ఎంతో ఆశ్చర్యంగా చూస్తూ ఒక్కసారిగా నవ్వుతాడు - కట్ (1 సెకండ్) |

## వీడియో మరొకసారి చూడండి

10 నిమిషాలు

పిల్లల్ని వచ్చి కూర్చుని ఇంతకుముందు చూసిన వీడియోని మరల చూడమనండి. మనం ఇప్పుడే నేర్చుకొన్న ఫ్రేమ్, షాట్, టైమింగ్ అనే మూడు విషయాలను గమనించడంకోసం ఆ వీడియోని చూస్తాం.

**1. షాట్:** వీడియో చూసి, ఈ కథను సృష్టించడానికి ఎన్ని రకాల షాట్స్ ఉపయోగించారో పిల్లల్ని లెక్కించమనండి. వీడియోని చూపిస్తూ, అందరూ కలిసి షాట్లను బిగ్గరగా లెక్కించమనండి. వీడియో ఓ క్రొత్త షాట్ కి కదిలినప్పుడల్లా దాన్ని లెక్కించండి. ఇలా ఓ 30-40 సెకండ్ల వరకు లేదా వేరేవేరు షాట్స్ ఎలా ఉంటాయో పిల్లలకు అర్థమయ్యేవరకు ఇలా చేస్తూ ఉండండి. ఆ తర్వాత వీడియోని కాసేపు ఆపండి. ఉదాహరణకు, తప్పిపోయిన గొర్రె అనే వీడియోలో తొలి నాలుగు షాట్లు ఇవే:



**2. ఫ్రేమ్:** వీడియోలో తదుపరి భాగాన్ని చూసేముందు, ప్రతి షాట్లోనూ ఆ ఫ్రేమ్‌లో ఏమున్నదో పిల్లలను గమనించుమని అడగండి. అందులో ఏమి కనిపిస్తుందో అడుగుతూ వీడియోని ప్లే చేస్తూ, ఆపుతూ ఉండండి. కొన్ని షాట్లలో చాలా గొర్రెలున్నాయి, కొన్నిటిలో ఒక్క గొర్రెనే ఉంది. కొన్ని షాట్లలో కెమెరా యాక్టర్లకు చాలా సమీపంగా ఉంది కొన్నిటిలో చాలా దూరంలో ఉంది. ఈ విధంగా మరో 30 సెకండ్లు వీడియోని చూపించి ఒక్కో షాట్ ఎలా భిన్నంగా ఉంటుందో పిల్లలు చూడనిచ్చి, ఆ తర్వాత వీడియోని ఆపేయండి.

**3. టైమింగ్**: ఒక్కొక్క షాట్ ఎంతసేపు నడుస్తుందో చూడమని పిల్లలకు చెప్పండి. వీడియో చూపిస్తూ, కొన్ని షాట్లు చాలా తక్కువగా మరికొన్ని ఎక్కువసేపు ఉన్నట్టు గమనించండి. ఈ క్రింది యాక్టివిటీ చేయడం ద్వారా ఈ విషయాన్ని గట్టిగా చెప్పడానికి వీలవుతుంది.

## యాక్టివిటీ: కొన్ని సెకండ్లు

4 MINS

టైమింగ్ అంటే ఏమిటో అర్థంచేసుకోవడానికి ఈ యాక్టివిటీ పిల్లలకు బాగా ఉపయోగపడుతుంది.
మీకున్న సమయాన్ని బట్టి ఒకటి లేక రెండు యాక్టివిటీలు చెయ్యవచ్చు:
5 సెకండ్లలో మీరు ఏం చెయ్యగలరు? అని పిల్లల్ని అడగండి. ఒక్కో యాక్టివిటీ చెయ్యడానికి ఒకరిని ముందుకు రమ్మని అడగవచ్చు.

- 5 సెకండ్లలో నువ్వు ఎంతమందికి షేక్‌హ్యాండ్ ఇవ్వగలవు?
- పుస్తకంలోనుంచి పెద్దగా ఎన్ని మాటలు చదువగలవు?#
- ఎన్నిసార్లు (స్టార్ జంప్) దూకగలవు?

లీడర్ వాచ్ చూస్తుండగా గ్రూపులో ఉన్నవాళ్ళందరినీ ఈ క్రింది యాక్టివిటీలను చెయ్యమనండి:

- ఉన్నపళంగా మూడు సెకండ్ల సేపు పరుగెత్తాలి
- 5 సెకండ్లు పైకి క్రిందికి గంతులెయ్యాలి
- 2 సెకండ్ల సేపు ఊపిరి బిగబట్టాలి
- గట్టిగా ఊపిరిపీల్చుకొని, మరో 10 సెకండ్లు ఊపిరి బిగబట్టాలి.

వీడియోలో ఉన్న కథలు చిన్న చిన్న షాట్స్ తోనే తయారుచేస్తారని వివరించండి. కొన్ని షాట్లు 2 సెకండ్లు, 3 సెకండ్లు లేదా 5 సెకండ్ల వరకు ఉంటాయి. చాలా కొద్ది షాట్లే 10 లేక అంతకన్నా ఎక్కువ సెకండ్లు ఉంటాయి. తాను చూస్తున్నది ఏమిటో అర్థం చేసుకోవడానికి కంటికి ఎక్కువ సమయం అక్కరలేదు.

**యాక్టివిటీ: కార్డ్ బోర్డులో నుంచి ఒక ఫ్రేమ్‌ని తయారుచెయ్యండి. (సమయం ఉంటే చెయ్యవచ్చు)**

మీకు సమయం ఉంటే, పిల్లలను కార్డ్ బోర్డులోనుంచి ఒక ఫ్రేమ్ తయారుచెయ్యనివ్వండి. ఫ్రేమ్ లోపలిభాగం 10 సెం.మీ. 6 సెం.మీ. ఉండాలి. ఈ ఫ్రేమ్‌ల నుపయోగించి పిల్లలు ఆసక్తికరమైన బొమ్మలను చూడానికి ప్రాక్టీసు చెయ్యనివ్వండి. ఈ ఫ్రేమ్‌లతో ఆడుకోవడానికి వాళ్లు ఇంటికి తీసుకెళ్లవచ్చు.

| మీ నైపుణ్యాన్ని ప్రదర్శించండి 10 నిమిషాలు |
|---|

యాక్టివిటీ: కథలు చెప్పటం **10 నిమిషాలు**

పిల్లలను ఇద్దరిద్దరిగా కూర్చోమనండి. ప్రతివారూ తన తోటివారికి ఒక కథ చెప్పాలి. (ఉదా. మీకు ఇబ్బంది కలిగించిన ఒక సంఘటన, వారాంతంలో ఏంచేశారు, లేక స్కూలుకు వెళ్తుండగా దారిలో ఏం జరిగింది, మొ||వి.) 2 నిమిషాల తర్వాత వారి పాత్రలు మార్చాలి.

కథలు వినడం అంటే మనకు చాలా ఇష్టమని వివరించండి. మనం కథలు చెప్తాము, వాటినుంచి కొన్ని విషయాలు నేర్చుకుంటాము. ఈ కిడ్స్ హబ్ వీడియో పాఠాలలో మనం కథలు వీడియో ద్వారా ఎలా చెప్పగలమో నేర్చుకుంటాము.

| రివ్యూ 8 నిమిషాలు |
|---|

చిన్నారుల ప్రార్థన

పిల్లల్ని వృత్తాకారంలో కూర్చోమని చెప్పండి. ఇంతకుముందు యాక్టివిటీలలో నేర్చుకున్నట్లుగా తమ వేళ్లను కెమెరా ఫ్రేమ్‌లా చేసి, అందులోనుంచి వాళ్లు చూడగలిగే ప్రతి వస్తువును బట్టి దేవునికి కృతజ్ఞతలు చెప్పమనండి. చిన్న చిన్న వాక్యాలలో వాళ్లు ప్రార్థన చెయ్యవచ్చు.

రివ్యూ ప్రశ్నలు **2 నిమిషాలు**

పిల్లలందరినీ దగ్గరగా కూర్చోబెట్టి ఈరోజు నేర్చుకొన్నవాటి గురించి చర్చించండి.

- ఫ్రేమ్ అంటే ఏమి? ఒక ఫ్రేమ్‌లో మీరు ఏమి కేప్చర్ చెయ్యగలరు?
- షాట్ అంటే ఏమి?
- వీడియో షాట్లు ఎంత నిడివి ఉంటాయి? (రకరకాల నిడివిలో ఉంటాయి, కానీ ఎక్కువభాగం చాలా చిన్నవే ఉంటాయి.)

**చిన్నారులకు సవాలు** **2 MINS**

తమ చుట్టూ ఏమున్నదో గమనించుమని పిల్లలను అడగండి. సరిగ్గా ఆ గొర్రెల కాపరిలాగే దేవుడు కూడ అందరిని చూస్తాడు. 99 గొర్రెలు దొడ్డిలో క్షేమంగా ఉన్నప్పటికీ, తప్పిపోయిన ఒక గొర్రెకోసం ఆ కాపరి వెతికాడు. ప్రతి ఒక్కరూ దేవుని ఫ్రేమ్‌లో కనిపిస్తారు. ఆయన ఫ్రేమ్ ఈ విశ్వమంతటికన్నా పెద్దది గనుక ఎవ్వరూ, ఏదీ ఆయనకు కనిపించకుండ దాగిఉండలేరు.

ఈ వారపు సవాలు:

- మీ స్కూల్లో, వీధిలో లేక మీ సమాజంలో ఎవ్వరూ అసలు పట్టించుకోని ఎవరిని, లేక వేటిని యేసయ్య గమనిస్తున్నాడని మీరనుకొంటున్నారు?

### పాఠం అయిపోయింది

1 నిమిషం

ఈ యాక్టివిటీస్‌లో పాల్గొన్నందుకు పిల్లలకు కృతజ్ఞతలు చెప్పండి.

సమయం ఉంటే, ఒక సరదా గేమ్ ఆడించి పాఠాన్ని ముగించండి.

## 2వ పాఠం
# కెమేరాను ఉపయోగించడం ఎలా

**సమయం** 90 - 120 **నిమిషాలు***

**మీకు ఎక్కువ సమయం ఉన్నా లేదంటే ఈ పాఠం రెండు భాగాలుగా బోధించే అవకాశం ఉన్నా, పిల్లలు ఎక్కువ సమయం కెమెరా ఉపయోగించవచ్చు. ప్రతి ఒక్కరికి కెమెరా మీద ప్రయోగం చేసే అవకాశం ఇవ్వొచ్చు.*

| బైబిలు వాక్య భాగం, సందేశం |
| --- |
| కీర్తనలు 8 |
| ప్రధాన అంశం |
| ఈ పాఠం వివరణ తరువాత, పిల్లలు క్రింది వాటిని చేయగలగాలి<br>▪ వీడియో కెమెరాని ఉపయోగించగలగాలి.<br>▪ ఒక విషయాన్ని చిత్రీకరించేటప్పుడు కావలసిన ప్రాధమిక కెమెరా షాట్లను అర్ధం చేసుకోగలగాలి |
| ముఖ్య తలంపులు: |
| ▪ విషయం<br>▪ వైడ్ షాట్ /మీడియం షాట్ / హెడ్ అండ్ షోల్డర్ షాట్ / క్లోజప్ షాట్. |
| ప్రిపరేషన్: |
| ▪ పాఠంలోని సారాంశం పిల్లలు రాకముందే క్షుణ్ణంగా తెలుసుకోండి.<br>"ది వైస్ అండ్ ఫూలిష్ బిల్డర్స్" డౌన్ లోడ్ చేసుకోండి.<br>www.kidshubtv.com లేదా www.max7.org (లేదా మొదటి పాఠంలోని వీడియో నుండి “ది లాస్ట్ షీప్” మరలా చూపించండి.) |
| కావలసిన పరికరాలు: |
| కెమెరా, రేఖాచిత్రం, ప్రొజెక్టర్, టీవి మానిటర్, కంప్యూటర్, వర్క్ బుక్, పెన్సిల్, (ప్రతిఒక్కరికి) చాక్ బోర్డ్, (బొమ్మలుగీయడానికి), పాఠానికి, బైబిలుకు సంభంధించిన తగిన వీడియోలు డౌన్ లోడ్ చేసుకోండి. |

## పాఠ్యప్రణాళిక

**ఊహా ప్రణాళిక** 10నిమిషాలు

## ప్రారంభం

పిల్లలకు స్వాగతం పలకడానికి అప్పెండిక్స్ (ఈ మ్యానువల్ చివరిలో ఉంటుంది) నుండి ఒక వామప్ / సరదా యాక్టివిటీ ను ఎంచుకోండి. ఇది పిల్లలు ఒకరికొకరు పరిచయం అవ్వడానికి ఉపయోగపడుతుంది. సరదా ఆట/ శక్తినిచ్చేది ఆడుకోవచ్చు.

## యాక్షన్ పదాలు – వైడ్ అండ్ క్లోజప్

ఈ వారం బోధించే చర్య పదాలు" వైడ్ అండ్ క్లోజప్ ".

మీరు వైడ్ అని అన్నప్పుడు ,పిల్లలు మీ దగ్గర నుంచి దూరంగా పరుగెత్తి గది అంచులు వరకు చేరుకోవాలి. మీరు క్లోజప్ అన్నప్పుడు మీ దగ్గరకు పరుగెత్తుకు రావాలి. ఇలా కొన్ని నిమిషాలు ప్రయత్నించండి. చివరిగా క్లోజప్ తో ముగించి , వారిని తర్వాతి సెషన్ కొరకు నిశబ్దంగా కూర్చోమని చెప్పండి.

## పిల్లల మాటలు

**పిల్లలను దగ్గరగా కూర్చోమనండి. గత వారంలోని ఫ్రేమింగ్ మరియు వీడియో షాట్ల గురించి పిల్లలు ఏమి నేర్చుకున్నారో చెప్పమనండి.**

- వారికి పాఠంలో బాగా నచ్చిన అంశం ఏమిటో అడగండి?
- ఎవరైన ఫ్రేం లో ఏమి జరుగుతుందో చూడ్డానికి కెమేరా పట్టుకున్నారా?
- ఎవరినైన ఎవ్వరు కూడ పట్టించుకోకుండ (అనాధలు) ఉండడాన్ని ఎవరైన గమనించారా?
- అలాంటి వారి కోసం మీరేమైన సహాయం చేయగలరా?
- తప్పిపోయిన వారి కోసం యేసు ప్రభువు ఏమిచేసారు?

## వామప్ యాక్టివిటీ: కార్యచరణ

పిల్లలను లేచి వృత్తాకారములో నిలబడమని చెప్పండి.

ఈ ఆటలో పిల్లలు ఒక లైట్ బంప్ ను పట్టుకుని సర్కిల్ చుట్టూ తిరుగుతూ తర్వాత వారికి అందించాలి. ఆ టీమ్ లీడరు చప్పట్లు కొడుతూ అతని తర్వాత ఉన్న వారికి లైట్ బంప్ ను అందించాలి. అది అందుకున్న వ్యక్తి కూడా చప్పట్లు కొడుతూ తర్వాతి వానికి అందిస్తూ ఆ సర్కిల్ పూర్తయ్యేవరకు చేయాలి. ఇంకా ఇతర యాక్షన్లు ప్రయత్నించించండి లేదా పిల్లలను వారి సొంతంగా ఏదన్నా ప్రయత్నించమనండి (ఉదా: నవ్వు తెప్పించే శబ్దములు, నవ్వడం, తల ఊపడం, లాంటివి..)

### డ్రాయింగ్ యాక్టివిటీ – షాట్స్ & సబ్జెక్ట్ లు

*మనము అతి త్వరలో కెమెరాను ఉపయోగించబోతున్నామని వారికి చెప్పండి. కానీ దాని కంటే ముందు మనము కొన్ని విషయాలు తెలుసుకుందాం.*

క్రింద ఉన్నటువంటి బొమ్మను చాక్ బోర్డ్, వైట్ బోర్డ్ లేదా ఫ్లిప్ బోర్డ్ పై కాని గీయండి. మీరు ఏ విధముగా అయితే బోర్డ్ పై గీస్తున్నారో దాన్ని పిల్లలను వర్క్ బుక్ లో కాపీ చేసుకోమనండి. ఇంకా మీరు ఏదన్న పదాలను జోడించి చెప్పాలనుకుంటే చెప్పి, ఒక్కో కాన్సెప్ట్ ను పరిశీలించి వివరించమనండి.

నాలుగు వైపులా ఉన్న బోర్డర్ ను **ఫ్రేం** అంటారని వివరించండి. (ఇంతకు ముందు పాఠంలో నేర్చుకున్నాం).

- ఏ వీడియో అయినా కాని ఎన్నో షాట్స్ తో ఉంటుందని వివరించండి. (ముందు పాఠంలో నేర్చుకున్నాం).
- ఫ్రేం క్రింది భాగంలో "ఈ వీడియో ఎన్నో షాట్స్ తో రూపొందించబడిందని వ్రాయండి.". కెమేరా ఆపరేటరు ప్రతీసారి ఫ్రేం ని కాని సబ్జెక్ట్ ను కాని క్రొత్తగా మొదలు పెడతారని వివరించండి..



**షాట్** – ఈవీడియో ఎన్నో షాట్స్ తో రూపొందించబడింది

**సబ్జెక్ట్ (లేదా కేరెక్టరు)**

- ప్రతీ వీడియో ఒక అంశం గురించి కాని ఒక వ్యక్తి గురించి కాని ఉంటుంది.( ఆ అంశం , వ్యక్తి) అనే దానినే సబ్జెక్ట్ అని అంటారు. ఇదే వీడియో లోని ప్రధాన భాగం మరియు దేనిని చిత్రీకరిస్తున్నది అనే దానికి ప్రధానం.

పిల్లలు ఈ బొమ్మను గీయడం పూర్తయిన తరువాత , వారి పుస్తకాలను వారి సీట్లలో వదిలి పెట్టమని చెప్పండి.

### ఆట యొక్క వివరణ - 'నాలుగు షాట్స్ '

పిల్లలను లేచి నిలబడమని చెప్పి, వీడియోను ప్రారంభించడానికి ఉపయోగపడే మరియు నాలుగు షాట్స్ గురించి తెలిపే ఈ గేమ్ ను ఆడమని చెప్పండి. ఈ నాలుగు చర్యలను వారికి గుర్తుండి పోయే విదంగా నేర్పించండి.

| | | |
|---|---|---|
| **1. వైడ్ షాట్** | వారు నిలుచున్న వైపు ముందుకు వారి చేతులను ఎంత వరకు చాపగలరో చాపమనండి. | |
| **2. మీడియం షాట్** | ఒక పెద్ద బాక్సుని పట్టుకున్నవిధంగా, మీ భుజాలను కొద్దిగా వంచి అరచేతులను లోపలికి పెట్టండి. | |
| **3. హెడ్ అండ్ షోల్డర్స్ షాట్** | అరచేతులను భుజాలకు కొద్దిగా బయటకు వచ్చే విధంగా ఉంచండి.. | |
| **4. క్లోజ్ అప్ షాట్** | అరచేతులను మీ ముఖానికి ఏదో ఒక వైపు వచ్చే విధంగా ఉంచండి. | |

ఈ చర్యలను నేర్పడం పూర్తయిన తరువాత , వారికి గుర్తుండిపోయే విధంగా కొన్నిసార్లు రిపీట్ చెయ్యండి.

వారిని అన్ని షాట్స్ ను చెప్పమంటూ " సైమన్ సేస్ " గేమ్ లాంటిది ఆడించండి. " **వైడ్ షాట్** " అని చెప్తూ, ఒకదాని తరువాత ఒకటి **వైడ్ షాట్** యాక్షన్ నే చేస్తూ ఆడించండి. ఏదో ఒక సందర్భంలో ఒకదాని తరువాత ఒకటి వైడ్ షాట్ అని అంటూనే మధ్య ఒకటి తప్పుగా చెప్పండి. ఇది మీరు వారిని ఎలిమినేట్ చెయ్యడానికి కాని, లేదా సరదాగా ఆడొచ్చు. (ఎవరినీ ఎలిమినేట్ చెయ్యొద్దు). ఈ గేమ్ యొక్క ముఖ్య ఉద్యేశం వారికి ఈ నాలుగు షాట్ లు గుర్తుండిపోవాలని.

**నాలుగు షాట్లను గీయండి**

నాలుగు షాట్ లు వీడియోలో ఎలా రావాలో, ఎలా కనిపిస్తాయో వివరించండి. ఇది చేయడానికి ఈ నాలుగు షాట్లను చాక్ బోర్డ్ / వైట్ బోర్డ్ లేదా ఫ్లిప్ బోర్డ్ పై కాని గీసిన తరువాత పిల్లలకు అర్థం అయ్యే విధంగా ఇంకా వారు గుర్తుపట్టడానికి వీలుగా వీడియో క్లిప్ లను ప్లే చెయ్యండి.

నాలుగు షాట్లను ఫ్లిప్ బోర్డ్ లేదా చాక్ బోర్డ్ / వైట్ బోర్డ్ పై గీయండి*:*

**వైడ్ షాట్** **మీడియం షాట్**



**హెడ్ అండ్ షోల్డర్స్ షాట్** **క్లోజ్ అప్ షాట్**

**నాలుగుషాట్లను గమనించండి**

వీడియోను చూసి వారు ఆ వీడియోలో ఏ షాట్ వాడారో గుర్తుపట్టగలరేమో చూడండి. వీడియో ను మధ్య మధ్యలో పాజ్ చేస్తూ చూపించండి. ఇది వారికి వివిధ రకముల షాట్లను గుర్తుపట్టడానికి సహకరిస్తుంది. ఒకసారి పిల్లలు గుర్తుపట్టగలగుతున్నారం టే , వారు ఆ షాట్లను బయటకు పలకవచ్చు.

**మీ వీడియో ను ఎంచుకోండి:** ఇంతకు ముందు పాఠం నుంచి ది లాస్ట్ షీప్ కాని లేదా [www.kidshubtv.com](http://www.kidshubtv.com) ***లేదా* www.max7.org** *నుండి* **ది వైజ్ అండ్ ఫూలిష్ బిల్డర్స్** ని మరేదన్నా ఈ నాలుగు షాట్స్ ను గురించి తెలిపే వీడియోను ప్లే చెయ్యండి.

ఉదాహరణకు **ది వైజ్ అండ్ ఫూలిష్ బిల్డర్స్**:





*వైడ్ షాట్* ***హెడ్ అండ్ షోల్డర్స్ షాట్*** *క్లోజ్ అప్ షాట్*





***మీడియం షాట్*** *వైడ్ షాట్* ***హెడ్ అండ్ షోల్డర్స్ షాట్***

వీడియో తీసే వ్యక్తి వివిధ రకముల షాట్లను ఎందుకు ఉపయోగిస్తున్నాడో పిల్లలను అడగండి. వారు ఇచ్చే సమాధానాన్ని బట్టి ఈ క్రింది వాటిని వివరించండి:

| షాట్ | ఎందుకు దీన్ని ఉపయోగిస్తారు? | కిడ్స్ హబ్ కలకత్తా నుంచి |
|---|---|---|
| వైడ్ షాట్ | **వైడ్ షాట్** మనకు ప్రధాన కథను తెలియజేస్తుంది. ఒక్కోసారి మనము ఉపయోగించిన మొదటి షాట్, ఆ కథ జరిగేది ఊరిలోనా, ఇంటిలోనాలేక ఏదన్న ఆరు ఇంటి లోనా బయట పొలాలలోనా అనేది వీడియోను వీక్షించే వాళ్ళకు తెలియజేస్తుంది. |  |
| మీడియం షాట్ | **మీడియం షాట్** అనేది కేరెక్టర్లు యాక్షన్ చేస్తున్నప్పుడు తీయడానికి ఉపయోగపడుతుంది. (వాకింగ్, జంపింగ్, రైడింగ్. .మొదలగునవి) |  |

| | | |
|---|---|---|
| హెడ్ అండ్ షోల్డర్స్ షాట్ | హెడ్ అండ్ షోల్డర్స్ షాట్ నటుల ముఖాలను చూపించడానికి ఇంకను వారు కలసి మాట్లాడుకున్నప్పుడు మరియు ఒకరినొకరు చూసుకున్నప్పుడు షూట్ చేసుకోవడానికి ఉపయోగిస్తారు. |  |
| **క్లోజ్ అప్ షాట్** | క్లోజ్ అప్ షాట్ ను నటునికి గాని వస్తువుకు గాని చాలా దగ్గరగా ఉండడం వలన మనము షూట్ చేసేది వివరముగా ఉంటుంది. ఇది నటుడి యొక్క భావాలను ఎలా పలికిస్తున్నాడో చూడ్డానికి ఉపయోగిస్తారు. అలానే ఏదన్నా వస్తువు కథకు చాలా ముఖ్యం అనుకున్నప్పుడు దానిని దగ్గరగా చూపించడానికి ఉపయోగిస్తారు. |  |

**అనుభవ యాక్టివిటి – క్విక్ 4 షాట్లగేమ్ (అప్ష్ నల్)**

ఇది ఈ నాలుగు షాట్లను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుంది. పిల్లలకు ఎదురుగా నిలబడండి. వాళ్ళకు మీరు సబ్జెక్ట్ (సందేశం) అని వారు కెమేరా అని వివరించండి.

మీరు వైడ్, మీడియం, హెడ్ అండ్ షోల్డర్స్ షాట్, క్లోజప్ అని అరచినప్పుడు, పిల్లలు ఆ గదిలో ఎక్కడైతే సరైన చోటు అనుకుంటున్నారో ఆ ప్రదేశానికి వచ్చి షాట్ ను తీయడానికి ఫింగర్ ఫ్రేం ను పట్టుకోవాలి. ఉదాహరణకు మీరు వైడ్ అని చెప్పినప్పుడు వారు ఆ గదిలోఎంత మూల వరకు వెళ్ళగలరో అంత వరకు వెళ్ళమనండి. అలాగే మీరు క్లోజప్ అని పలికినప్పుడు, మీకు చాల దగ్గరగా రావాలి. ఇంకా మీరు సరదాగా ,ఈ సూచనలను వెనువెంటనే చెప్పండి, అప్పుడు వారు స్పాట్ లో అటు ఇటు స్పీడు గా కదలడం సరదాగా ఉంటుంది.

**పిల్లలను కిడ్స్ హబ్ గ్రూపులుగా విడిపోయి కూర్చోమనండి**

పిల్లలను ఒక్కో గ్రూపులో నాలుగు లేదా అయిదుగురు సభ్యులుండే విధంగా విడదీయండి.

వీళ్ళను 'కిడ్స్ ప్రాజెక్ట్ గ్రూప్' గా పిలవండి. ఈ పిల్లలు ఇంకా ఎన్నో కార్యకలాపాలలో పాల్గొంటారు కాబట్టి, వారు ఒకరికొకరు సహకరించే వారై ఉండేవిదంగా ఎంచుకోండి.

***ఒక్కో గ్రూపుకు ఒక్కో కెమేరా ఉండడం మంచిది.*** *ఉదా: 20 మంది సభ్యులకు 4 లేదా 5 కెమేరాలు .*

**కెమేరాను ఉపయోగించడం, దానిని జాగ్రత్తగా చూసుకోవడం వంటి కిడ్స్ హబ్ రూల్స్ వారికి వివరించండి.**

ఇక్కడ నుండి పిల్లలు కెమేరాను ఉపయోగించడం ఇంకా వీడియో తీయడం నేర్చుకుంటారు. కెమెరా రూల్స్ గురించి వారికి కొంత సమయం తీసుకుని వివరంగా చెప్పండి. కిడ్స్ హబ్ రూల్స్ ఈ విధంగా రూపొందిచమని మీకు సూచిస్తున్నాము.

| |
|---|
| 1.ఒక్కో సభ్యుడు ఒకసారి మాత్రమే కెమేరాను ఉపయోగించాలి. కెమెరా పెళుసుగా ఉంటుంది కాబట్టి దానిని ఈడ్చడం వంటివి చేస్తే అవి కింద పడి పగిలిపోయే అవకాశం ఉంటుంది. కెమెరాను పట్టుకున్న వారిని కెమేరా ఆపరేటర్ అంటారు. |
| 2. కెమేరా ఆపరేటరు మోచేతికి కెమేరా స్ట్రాప్ ను పెట్టుకోవాలి. దీని వల్ల అది క్రింద పడే అవకాశం ఉండదు. |
| 3. ఒక్కో కిడ్స్ హబ్ సెషన్ పూర్తయ్యేసరికి కెమేరాతో ఏమి జరుగుతుంది అనేది వారికి వివరించండి. |
| 4. ఒక్కో గ్రూపుకు ఒక్కో నంబరు, అలాగే ఒక్కో కెమేరాకు ఒక్కో నంబరు ఇవ్వవలసిందిగా సూచిస్తున్నాము. దీని వల్ల ఏ గ్రూపుసభ్యులు ఆ గ్రూపుకు సంబందించిన కెమేరానే ఉపయోగిస్తారు. |
| *5. ఇంకను మరేదన్న సంబంధిత సూచనలు ఇవ్వదలచుకుంటే ఇవ్వొచ్చు.* |

**కెమేరాను ఉపయోగించడం ఎలాగో వివరించండి (సమయం : 5-10 నిమిషాలు)**

కెమేరాను ఎలా ఉపయోగించాలో తెలుసుకునేందుకు క్రింది పట్టికను వివరించండి. ఒక్కో కెమెరా ఒక్కో మోడల్లో ఉంటుంది కాబట్టి వివరమయిన సూచనలు ఇవ్వలేము. మీ దగ్గర ఉన్న కెమేరాలను ఎలా ఉపయోగించాలో చెప్తూ క్రింది ఉన్న కెమేరా భాగాలను వారికి వివరించండి.:

| కెమేరా లక్షణాలు | చెప్పవలసిన అంశాలు |
|---|---|
| **పవర్ బటన్** | కెమేరాను ఎలా ఆన్ చేయాలి , ఎలా ఆఫ్ చేయాలి. |
| **కెమేరా యొక్క లెన్సు** | లెన్సు అనేవి కెమేరాకు 'కళ్ళు' వంటివి. మీరు కెమేరా ఉపయోగించేటప్పుడు మీ చేతివేళ్ళు లెన్సు పైకి పోకుండా జాగ్రత్తపడండి. ఎందుకంటే వాటి పైన మరకలు పడి మీరు తేసే వీడియో షాట్లు పాడయ్యే అవకాశం ఉంది. |
| **రికార్డు బటన్** | ఇది వీడియో రికార్డింగ్ ఎక్కడ మొదలు పెట్టాలో తెలుపుతుంది. చాలా కెమేరాలలో వీడియో రికార్డింగ్ అవుతున్నప్పుడు రెడ్ లైట్ వెలుగుతుంది. వీడియో ఎలా ఆపాలో చూపిస్తుంది. |
| **వీడియో ప్లేబాక్** | మీ కెమేరా గనుక ప్లేబాక్ అవుతుంది అంటే , వీడియో రికార్డింగ్ అయిన తరువాత ప్లేబాక్ ఎలా చేయాలోవారికి చూపించండి. |
| **డిలీట్** | ఇది మీరు ఎప్పుడూ ఉపయోగించని షాట్ నుండి విముక్తి పొందడానికి |

| | |
|---|---|
| **(తొలగించడం)** | సహాయపడుతుంది. ఈ బటన్ నొక్కేటప్పుడు జాగ్రత్తగా ఉండండి, ఎందుకంటే ఒకసారి తొలగించారంటే దానిని మరల తిరిగి పొందలేము. |
| **బ్యాటరి పవర్** | కెమెరా బ్యాటరీతో ఎలా పని చెస్తుందో చూపించండి. రికార్డింగ్ చేయనప్పుడు అది ఆపి వేయడం మర్చిపోవద్దు, ఎందుకంటే బ్యాటరి చార్జింగ్ అయిపోయి కెమేరా ఆగి పోయే అవకాశం ఉంది. |
| **మైక్రోఫోన్** | కెమేరా వాయిస్ ను, శబ్దమును ఎక్కడ రికార్డు చేస్తుందో చూపించండి. |
| ***ఇతర లక్షణాలు*** | *కొన్ని కెమేరాలు ఇంకా ఇతర ఉపయోగ పడే లక్షణాలు కలిగి ఉంటాయి. ఇవి కెమేరా ఉపయోగించడానికి ముఖ్యం అనుకుంటే వారికి చూపించండి.* |

**యాక్టివిటి: అయిదు ఫన్నీ ఫేసులను వీడియో తీయండి ( సమయం : 5-10 ని)**

ఒకసారి పిల్లలకు కెమేరా ఉపయోగించడం తెలిసాక వారికి ప్రతియొక్కరికీ వీడియో తీసే అవకాశం వచ్చే విధంగా ఒక యాక్టివిటీని రూపొందించండి. ఈ యాక్టివిటీకి కావలసిన సమయం అక్కడ ఉన్నటు వంటి పిల్లలు, కెమేరాల పై ఆధారపడి ఉంటుంది. ప్రధానంగా పిల్లలకు మూడు చిన్న వీడియో షాట్ లు తీసే విధంగా సమయం ఇవ్వండి.

పిల్లలను క్రింది తెలిపినటువంటి సాధారణ సరదా యాక్టివిటీని చేయమనాలి:

వారికి సంబంధించిన కిడ్స్ హట్ ప్రాజెక్ట్ గ్రూప్' నుండి బయటకు (లేదా మీకు కావలిస్తే లోపలికి) వారి యొక్క గ్రూపుల్లో ప్రతి సభ్యునికి ఆ ప్రాజెక్ట్ గ్రూపులోని ఇతర సభ్యులను వారు నేర్చుకున్న విధంగా వైడ్, మీడియం, హెడ్ అండ్ షొల్డర్స్ షాట్ మరియు క్లోజప్ షాట్ లలో వీడియో తీయడం తీసే అవకాశం కల్పించాలి. (సంతోషం, బాధ, ఆశ్చర్యం, అలసిపోవడం, కోపం, ఆశక్తికరమైనవి మొ..వి)

ఇది చేయడానికి కెమేరా ఆపరేటరు కెమేరాతో సబ్జెక్ట్ / క్యారెక్టర్ ఎదురుగా నిలబడే విధంగా షాట్ ను ఏర్పాటు చేసుకోవాలి. మొదటి వైడ్ షాట్; సబ్జెక్ట్ కు దూరంగా నిలబడాలి. 4 నుండి 5 సెకన్ల పాటు వీడియోను రికార్డు చేసి తర్వాత ఆపి వేయాలి. (సూచన: వారు మనసులో 5 అంకెలు లెక్క బెట్టుకోవాలి) తదుపరి వారు తర్వాతి షాట్, సబ్జెక్ట్ కు దగ్గరగా మీడియం షాట్ ను క్రియేట్ చేయడానికి కదలాలి. మరల 5 సెకన్లు రికార్డు చేసి ఆపివేయాలి. హెడ్ అండ్ షోల్డర్స్ షాట్ ను తీయడానికి దగ్గరగా వెళ్ళి 5 సెకన్ల పాటు వీడియో తీసి ఆపివేయలి. ఒక సబ్జెక్ట్ కు ఇంకా దగ్గరకు వెళ్ళి క్లోజ్ అప్ యక్టివిటీను రికార్డు చేసి ఆపివేయాలి.

ప్రతి పిల్లలకు ఈ యాక్టివిటీ చేయడానికి అవకాశం కల్పించాలి.

ఇంకను మీకు సమయం ఉన్నట్లైతే పిల్లలను వారి ప్రాజెక్ట్ గ్రూపులోని సభ్యులతో ఇది చేయడానికి అవకాశం ఇవ్వండి.

**వీడియో క్లిప్స్ యొక్క విశ్లేషణ (సమయం 5 ని)**

మీరు చేయగలిగితే ఏదన్న ఒక గ్రూపు తీసిన వీడియోను ఎంచుకుని పెద్ద తెరపై వీక్షించండి. దీని వల్ల ప్రతి ఒక్కరు డాటా ప్రొజెక్టర్ ను ఉపయోగించడానికి వీలు కలుగుతుంది. వారిని షాట్స్ పైన వారి అభిప్రాయాలను అడగండి. మీకు కుదిరితే ఆ షాట్స్ ను ఇంకా మంచిగా ఎలా తీయవచ్చో వారికి చెప్పండి.

## బైబిల్ ని కమ్యూనికేట్ జేయండి 15 ని

**యాక్టివిటీ : (సమయం 10-20 ని)**

పిల్లల కోసం 8వ **కీర్తన** చదవండి.

పిల్లలు వారు ఈ వాక్యం నుంచి వినేదానికి ఏదైన గీయదలచుకుంటే ఒక పేపరు ఇవ్వండి (ఆప్షనల్)

తరువాత ఈక్రింది ప్రశ్నలను వారితో చర్చించండి.

- 8వ కీర్తనలో దేవుడు దేనిని సృష్టించాడో అడగండి. వాటి లిస్టును వ్రాయండి (నక్షత్రాలు, పక్షులు, జంతువులు , మొక్కలు మొ.. )
- పై లిస్టు లో లేనివి మీ పరిసరాలలో ఏమేమి చూస్తారు?
- దేవుడు చేసిన వాటిలో మీకు బాగా నచ్చినది ఏమిటి? ఎందుకు అంత ఇష్టపడతారు?
- ఈ వాక్య భాగం నుంచి నీవు దేవుని గురించి ఏమి తెలుసుకున్నావు?

## నైపుణ్యతలు అన్వయించండి 25 ని

**ప్రాజెక్టు: 8వ కీర్తన పై ఒక వీడియోను తయారు చేయండి**

**ఆ గ్రూపుల్లో పిల్లలను 8వ కీర్తన లోచూసిన వివిధ రకముల విషయములను వీడియో తీయమని చెప్పండి. ఇది వారు నేర్చుకున్న 4 రకముల షాట్స్ ను ప్రాక్టీస్ చేయడానికి ఉపయోగపడుతుంది. ప్రతి పిల్లవానికి ఈ నాలుగు షాట్లు వీడియో తీసే అవకాశం రావాలి.**

ఈ వీడియో ను వీలైనంత ఆసక్తికరంగా తీయడానికి ప్రోత్సహించండి. ఊరికే వీడియో తీయడం కాకుండ ఎదుటి వారికి దగ్గరగా వెళ్ళి క్లోజ్ అప్ షాట్ లో కన్ను, ముక్కు, చెవి లేదా నోటిని వీడియో తీయమనండి. ఇది చూసేవారికి ఆసక్తి కరంగా ఉంటుంధి.

**వీడియో క్లిప్స్ విశ్లేషణ - (సమయం 5-10 ని)**

స్క్రీన్ పై ఉన్న వీడియో క్లిప్స్ ను సమీక్షించి, ఏది మంచి షాటో, ఏది బాగా లేని షాటో వివిధ గ్రూపుల వారిని సమీక్షించడానికి ప్రయత్నించండి. దీని వల్ల వారికి కెమేరా పనిని ఎలా మెరుగు పర్చుకొనవచ్చో మీరు నేర్పించవచ్చు.

రికార్డింగ్ ను ఆపివేసినప్పుడు కెమేరా ను ఆఫ్ చేయడం మర్చిపోకండి.

కెమేరా బ్యాటరి చార్జింగ్ ఎలా పెట్టాలో వివరించండి. ఎలా చార్జ్ చేయాలో ఇవ్వబడిన సూచనలు పాటించండి.

## సమీక్ష 15 నిమిషాలు

## సమీక్ష – ఏమి షాట్?

పిల్లలను ఒకరికి ఒకరు దగ్గరగా కూర్చోమని వారికి వివిద రకముల ఫోటోలు ,బొమ్మలు చూపించండి (క్లోజ్అప్, మీడియం, వైడ్ షాట్ లు  చూపించేవి..) అవి చూపిస్తూ అవి ఏ షాట్ కు సంబంధించినవో చెప్పే ఆటను వారితో ఆడించండి. ( వైడ్, మీడియం, హెడ్ అండ్ షోల్డర్స్, క్లోజ్ అప్)

## పిల్లల ప్రార్థన

పిల్లలను ఒక సర్కిల్ గీసి దానిలో నిల్చోమని చెప్పండి. ప్రజల గురించి మనదేశంలో ఇంకా ఇతర దేశాలలో జరిగే ఈవెంట్స్ గురించి ప్రార్థన చేయండి. ఇప్పుడు కొద్దిగా ముందుకు జరగండి. మన సంఘంలోని జనుల గురించి ఇంకా ఈవెంట్స్ గురించి ప్రార్థించండి. ఇప్పుడు కొన్ని అడుగులు ముందుకు తీసుకుని వారికి ఇంకా దగ్గరగా నిలుచోండి.  మన గ్రూపు గురించి, మన అవసరతల గురించి ప్రార్థించండి. చివరిగా కూర్చొని దేవునితో మౌనంగా మాట్లాడండి.

## కిడ్స్ చాలెంజ్

ఈ వార ప్రార్థనలో మనకు దగ్గరగా ఉన్న, ఇంకా పొరుగున ఉన్న జనుల గురించి ఇంకా ఇతర విషయముల గురించి ప్రార్థించండి. మీ కొరకు మరియు ఇతరుల అవసరతల గురించి ప్రార్థించండి.

## ముగింపు

పిల్లలు పలు యాక్టివిటీస్ లో పాల్గొన్నందుకు వారికి ధన్యవాదాలు తెలపండి. మీకు సమయం ఉన్నట్లయితే ఏదన్నా సరదా ఆట ఆడించి ముగించండి.

పాఠం 3

# కంపోజిషన్ – మంచి షాట్ ను ఫ్రేం చేయడంఎలా?

సమయం:60-90 నిమిషాలు

| బైబిలు పఠనం మరియు సందేశం |
| --- |
| **యోహాను 14:1-7**– దేవునికి మనము ప్రతియొక్కరము ముఖ్యమైన వారమే. ప్రభువైన యేసు తనను అనుసరించే వారి కోసం తన తండ్రి రాజ్యంలో మనకు చోటు కల్పిస్తున్నారు. |
| **ప్రధాన ఆలోచన** |
| ▪ ఈ పాఠం పూర్తయ్యే సరికి వారు " రూల్ ఆఫ్ థర్డ్స్ " ను అర్థం చేసుకుంటారు<br>▪ రూల్ ఆఫ్ థర్డ్స్ ఉపయోగిస్తూ వారు వివిధ రకముల షాట్స్ ను తీయడం తెలుసుకుంటారు.<br>ముఖ్య పదాలు<br>థర్డ్స్ |
| **కంపోజిషన్**<br>**సిద్ధపాటు** |
| పిల్లలు రాక మునుపే మీరు పాఠంలోని సారాంశాన్ని బాగా తెలుసుకోండి. |
| **కావలసిన పరికరాలు** |
| కెమెరా, రేఖా చిత్రాలు, ప్రొజెక్టర్ లేదా మానిటర్, కంప్యూటర్, వర్క్ బుక్, పేపరు లేదా పెన్సిల్ (ఒక్కో విద్యార్థికి ఒకటి) చాక్ బోర్డ్ (బొమ్మలు గీయడానికి), బైబిలు (కుదిరితే పిల్లల కొరకు), ఇంకా పాఠం కొరకు తగిన వీడియోలు డౌన్ లోడ్ చేసుకోండి. వామప్ గేమ్ కొరకు కావలసిన ఆబ్జెక్ట్. |

## లెసన్ ప్లాన్

**ఊహలు రేకెత్తించడం 10 నిమిషాలు**

### స్వాగతం

పిల్లలకు స్వాగతం పలకడానికి అప్పెండిక్స్ (ఈ మ్యానువల్ చివరిలో ఉంటుంది) నుండి ఒక వామప్ / సరదా యాక్టివిటీ ను ఎంచుకోండి. ఇది పిల్లలు ఒకరికొకరు పరిచయం అవ్వడానికి ఉపయోగపడుతుంది. సరదా ఆట/ శక్తినిచ్చేది ఆడుకోవచ్చు.

**పిల్లల మాటలు**

*వారిని ఇంతకు ముందు పాఠం నుండి ఏమి నేర్చుకున్నా రో అడగండి. (వివిధ రకాల షాట్స్ ).*

పిల్లలను ఆ సబ్జెక్ట్ ను సరైన చోటు లో ఎలా పెట్టాలో, అవి సరైన చోటును పెట్టడానికి వారు ఏమి చెస్తారో అడగండి. (కిచెన్ లో సహాయ పడడం, శుభ్రం చేయడం )

వాటిని సర్రైన చోటులో పెట్టడానికి గల కారణాలను అడగండి?

**వామప్ గేమ్ : ఏది కదల్చబడింది?**

పిల్లలను సర్కిల్ లో కూర్చోమనండి. పది లేక ఇంకా కొన్ని ఆబ్జెక్ట్స్ ను ఆ సర్కిల్ మధ్యలో పెట్టండి. వాటిలో ఉన్న వస్తువులను జాగ్రత్తగా గమనించమనండి. ప్రత్యేకం గా ఒకదాని కొకటి ఎలా సంబంధం కలిగి ఉన్నాయో చూడమనండి. వారు కళ్ళు మూసుకుని ఉన్నప్పుడు ఒక వస్తువును కదపండి. వారు కళ్ళు తెరచినప్పుడు ఏ వస్తువు లేక వస్తువులు కదల్చబడ్డాయో చెప్పమనండి. ఎవరైతే సరిగ్గా అంచనా వేస్తారో వారికి తర్వాత వస్తువుని కదిపే అవకాశం కల్పించండి. ప్రతీ సారి గేమ్ మరింత సవాలుగా ఉండేటట్టు చూడండి.

**మీడియ అన్వేషణ 20 నిమిషాలు**

**రూల్ ఆఫ్ థర్డ్స్ ను వివరించండి (సమయం 10-20 ని)**

వివరణ: రూల్ ఆఫ్ థర్డ్స్ వెనుక ఉన్న ప్రధాన ఆలోచన ఏమిటంటే ఒక ఇమేజ్ ను కాని ఒక ఫోటోను కాని మూడు భాగాలుగా (నిలువుగా, అడ్డముగా) 9 పార్ట్ లు గా వచ్చే విధంగా ఊహించుకోండి. మీరు వీడియో తీసేటప్పుడు ఆ ఇమేజ్ లో దాని గుండా కనిపించని లైన్లు, షాట్ ను ఫ్రేం చేసు కోవడానికి ఉపయోగపడేవి ఉన్నాయని ఊహించు కోవాలి. ఈ లైన్లను దృష్టి లో పెట్టుకు నే 'రూల్ ఆఫ్ థర్డ్స్ ' ఫ్రేంలో ఉండవలసిన నాలుగు ప్రధాన భాగాలైన పాయింట్స్ ఆఫ్ ఇంటరెస్ట్ ఎక్కడ ఉండాలనేది గుర్తిస్తుంది.ఎక్కడైతే లైన్లు కలుస్తున్నాయో అది పాయింట్స్ ఆఫ్ ఇంటరెస్ట్. ఈ లైన్లు ఫ్రేంలోని సబ్జెక్ట్ ల స్థితిని చూసుకోవడానికి దోహద పడుతుంది. వేల సంవత్సరాల నుంచి, దృశ్య కల కూర్పు నిర్మాణం కొరకు ఈ రూల్ ఆఫ్ థర్డ్స్ ను ఉపయోగిస్తుంది. ఇది దృశ్యాన్ని ఎంతో శ్రావ్యంగా చూపిస్తుంది. అలానే ఇది కొత్తగా సినిమా తీసేవాళ్ళకి షాట్ లను సమర్ధవంతంగా ప్రణాళిక చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. 9 బాక్సుల గడులను లేదా నిలువు, అడ్డము గీతలను షాట్లు కంపోజ్ చేసుకోవడానికి ఉపయోగించవచ్చు. మీరు 'రూల్ ఆఫ్ థర్డ్స్ పై బాగా అనుభవం సంపాదించాక మీరు షాట్ తీసేటప్పుడు దానిని పాటించకుండా వీక్షకున్ని ఇబ్బంది లేదా వారికి నవ్వుని తెప్పించవచ్చు. ఇదంతా మీరు వీక్షకుని పై ఎటువంటి ప్రభావం పడాలనుకుంటున్నారో అనే దానిపై ఆధారపడి ఉంటుంది. రూల్ ఆఫ్ థర్డ్స్ షాట్ లో ఏమి జరుగుతుందో మనకు అర్ధం కావడానికి సహాయపడుతుంది, మరియు కొత్తగా వచ్చిన ఫిల్మ్ మేకర్స్ కు షాట్ లు ఎలా కంపోజ్ చేయాలో తెలుపుతుంది. ఈ క్రింది చిత్రాన్ని గీచి పిల్లలకు వివరించండి



## కొన్ని ఫ్రేం లను గీయండి

పైన ఉన్న విధంగా పిల్లలను ఒక పేపరు పై 3 ఫ్రేం లను గీయమనండి. ఒక్కో ఫ్రేం లో వివిధ చిత్రాలను గీయమనండి.

**హెడ్ అండ్ షోల్డర్స్ షాట్**

మీ ఫ్రేం లో ఒక ముఖమును గీయండి. తల భాగం పై కొద్దిగా ఖాళీ వదలండి, కళ్ళు మొదటి వరుస లోని మూడు గడులలోకి, భుజాలు క్రింద (3 వ వరుస) ఉన్న మూడు గడులలోకి వచ్చేవిధంగా గీయాలి.

ఈ విధంగా కళ్ళు 2 పాయింట్స్ ఆఫ్ ఇంటరెస్ట్ కలిగి, నోరు (తల కదలికను బట్టి) మాట్లాడేటప్పుడు 2 క్రింది పాయింట్స్ ఆఫ్ ఇంటరెస్ట్ ను టచ్ చేస్తాయి. ఈ రూలు సబ్జెక్ట్ ఎటు వైపు కదలాలో దానికి అనుకూలంగా ఉండాలి.



**మీడియం షాట్**

క్రింద ఉన్న విధంగా ఫ్రేం లో 3 బొమ్మలు గీయండి. మీడియం షాట్ కు, తలలు, మొదటి మూడు గడుల క్రిందకు రానివ్వండి. హెడ్ రూం (తల పై భాగం నుంచి ఫ్రేం వరకు) కు ఖాళీ వదలండి. రెండు తలలు ఇప్పుడు పాయింట్స్ ఆఫ్ ఇంటరెస్ట్ వద్ద ఉన్నాయి.



ఈ మీడియం షాట్ లో, బయటకు ఉన్న 2 బొమ్మలు 4 కీలక పాయింట్స్ ఆఫ్ ఇంటరెస్ట్. మీరు షాట్ తీసుకునే కోణాన్ని మార్చుకోవడం ఆ షాట్ లో జరగబోయే చర్య పై ఆధారపడి ఉంటుంది.

**వైడ్ షాట్**

ఒక వ్యక్తి వైడ్ షాట్ లో సైకిల్ పై ఉండడాన్ని గీయండి. ఆ వ్యక్తి అటు ఇటు కదలడానికి కొంత స్థలం కావాలి. దీన్ని లీడ్ రూం అని అంటారు. సబ్జెక్ట్ (వ్యక్తి) ముందు అతను ఏ దిశగా అయితే పయనించాలను కుంటున్నాడో లేదా వారి కళ్ళు వైపు కొంత స్థలము ఉండాలి. ఉదా: ఒక వేళ సబ్జెక్ట్ (వ్యక్తి) స్క్రీన్ కి కుడి వైపుకి ఉన్నట్లైతే కావలసిన స్థలము ఎడమ వైపుకి ఉండాలి.



ఈ వైడ్ షాట్ లో సైకిల్ పై వ్యక్తి లోయర్ కీ పాయింట్ ఆఫ్ ఇంటరెస్ట్ నుండి ఎడమ ప్రక్క ఉన్న టాప్ కీ పాయింట్ కు, లేదా క్రింద థర్డ్ షాట్ లోనే ఉండి లోయర్ లెఫ్ట్ కీ పాయింట్ ఆఫ్ ఇంటరెస్ట్ వైపు పయనించవచ్చు.

**వీడియోను పరీక్షించండి**

**మీ వీడియోను ఎన్నుకోండి :** [www.kidshubtv.com](http://www.kidshubtv.com) *లేదా* [www.max7.org](http://www.max7.org) నుండి తప్పిపోయిన గొర్రె ఉపమానం లేదా ది వైజ్ అండ్ ఫూలిష్ కానీ, లేదంటే మరేదన్న ఈ షాట్ ల కంపోజిషన్ వివరించేది. కంపోజిషన్ కొరకు థర్డ్స్ కాన్సెప్ట్ ను ఇంకా బలోపేతం చేయండి.

| **స్కిల్స్ అప్లయ్ చేయండి** | **30 ని** |
|---|---|

**ప్రయోగం : షాట్స్ కంపోజింగ్ (సమయం : 15-30 ని)**

పిల్లలను గ్రూపుకి 4 లేక 5 మంది సభ్యులు ఉండే విధంగా వారి కిడ్స్ హబ్ గ్రూపులోనికి వెళ్ళమనండి. వారు ఒకరు కెమేరా ఆపరేటరు గాను మరొకరు సబ్జెక్ట్ గాను ఉంటారు. ఒకే సబ్జెక్ట్ ను 3 సార్లు వివిధ రకాలుగా వీడియో కంపోజ్ చేయడానికి ప్రతీ గ్రూపు వారికి అవకాశం ఇవ్వండి. వారు వైడ్, హెడ్ అండ్ షోల్డర్స్, మీడియం, క్లోజప్ షాట్ లను ఎన్నుకోవచ్చు. ఒక్కో షాట్ కు 5 సెకన్ల చొప్పున వారు 3 వివిధ షాట్ లతో సినిమా రూపొందించడానికి ప్రయత్నించమనండి. థర్డ్స్ ను ఉపయోగించుకుంటూ సబ్జెక్ట్ ను ఫ్రేం చేసుకోవడానికి, అలానే 4 పాయింట్స్ ఆఫ్ ఇంటరెస్ట్ ఫ్రేం లో ఎక్కడ ఉంటాయో చూసుకోమనండి.

**ఫూటేజ్ యొక్క విశ్లేషణ (సమయం 15 నిమిషాలు)**

స్క్రీన్ పైన ఉన్నటువంటి వీడియో క్లిప్స్ ను వీక్షించి ఏది బాగా వచ్చిన షాటో, ఏది బాగా రాని షాటో చర్చించండి. వివిధ గ్రూపుల వారిని విశ్లేషించడానికి ప్రయత్నించండి. దాని వల్ల వారికి కెమేరా పనిని ఎలా మెరుగు పర్చుకోవచ్చో మీరు చెప్పవచ్చు.

కంపోజిషన్ ను మెరుగుపర్చుకోవడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయి. అది కెమేరాను మాత్రమే కొద్దిగా కదిలిస్తే మంచి షాట్ రావడానికి సరిపోతుంది. షాట్ యొక్క ఫ్రేమింగ్ లో చిన్న చిన్న కొద్దిపాటు మార్పు కూడా స్క్రీన్ పైన చూసినప్పుడు పెద్ద మార్పునే చూపిస్తుంది. వారికి షాట్ యొక్క ఫ్రేమింగ్ కష్టమౌతుంది అని మీరు భావించినప్పుడు వారు మెరుగు పర్చుకోవడానికి ఒకసారి రూల్ ఆఫ్ థర్డ్ ను గుర్తు చేయండి.

## బైబిల్ని కమ్యూనికేట్ చేయండి 10 ని

**యాక్టివిటీ : చదువుట, బొమ్మలు గీయుట** 5 ని

పిల్లలకు బైబిలు ఉన్నట్లైతే **యోహాను 14:1-7 వ** వచనం వరకు కలసి చదవండి. అందరి పిల్లలకు ఒక పేపరు ఇవ్వండి.వారు దానిని మడత గాని లేదా నిలువుగా లేక అడ్డముగా 9 ఫ్రేములు వచ్చే విధంగా గీయమనండి (ఇంతకు ముందు యాక్టివిటీ ని చూడండి). వారిని మూడు గ్రూపులుగా విడదీయండి. గ్రూపులో ఉన్న ప్రతి ఒక్కరిని వైడ్ షాట్ ను గీయమనండి.

- వారితో పాటు కొద్ది మంది స్నేహితులతో కలసి ఎన్నో గదులు కలిగిన దేవుని ఇళ్ళు.
- విచారించు స్త్రీ (బహుశా ఖాళీ చేతులను చూపిస్తూ)

రెండవ గ్రూపువారిని మీడియం షాట్ ను గీయమనండి. తోమా సందిగ్ధం తో దేవుని ప్రశ్నించడం.

మూడవ గ్రూపువారిని యేసు ప్రభువు "నేనే మార్గము, జీవమును, సత్యమును" అని నవ్వుతూ చెప్పిన వాక్యమును క్లోజప్ షాట్ లో తీయమనండి. వారు గీచేటప్పుడు 'రూల్ ఆఫ్ థర్డ్స్' లోని 4 పాయింట్లను గుర్తుచేయండి.

బైబిలు పఠనము చేసి మరల వారికి కొంత సమయము త్వరితముగా గీసే యాక్టివిటీ ను ఇవ్వండి. గ్రూప్పు వారు తయారు కాగానే మరల బైబిలు వాక్యమును మూడవ సారి చదివి, చదువుతున్నప్పుడు వారికి సంబంధించిన భాగం వారికి వినిపించినప్పుడు వారు గీసిన డ్రాయింగ్స్ పేపరును చేతితో పట్టుకుని చూపించమనండి.

**చర్చ (యోహాను 14 : 1-7)** **(సమయం 5 ని)**

- మీ కలల ఇల్లు లేదా ప్రదేశము ఎలా ఉండాలని కోరుకుంటారు?
- మీతో పాటు ఎవరు ఉండాలని కోరుకుంటారు?
- యేసు చెప్పిన వాటిలో మీకు ఆశ్చర్యం అనిపించినదేమిటి?
- యేసు ఎక్కడికి వెళుతున్నారు? *( పరలోకము - ఆయన తండ్రితో ఉండడానికి)*
- 6 వ వాక్యం లో యేసు ఆయన గూర్చి ఏమి చెప్పారు? "నేనే మార్గము, జీవమును, సత్యమును*! నా ద్వారానే తప్ప ఎవడును తండ్రి యొద్దకు రాడు."*
- ఇది మిమ్మల్ని ఏ విధంగా ఆలోచింప చేసింది?

## సమీక్ష 10 నిమిషాలు

**ఆటలు : థర్డ్స్ (సమయం 5 ని)** 5 ని

గ్రూపుగా అందరు కలసి బిగ్గరగా 'థర్డ్, థర్డ్, థర్డ్' అని అరవండి. మీ మోచేతులను వంచి మీ రెండు చేతులు మీకు ఎదురుగా పైకి పెట్టండి, మీరు థర్డ్ ని ఫ్రేమింగ్ చేస్తున్నట్లుగా ఊహించుకోండి. మీరు థర్డ్ అని పలికే ప్రతీసారి మీ చేతులను మీ ముఖమునకు ఎదురుగా ఎడమ నుండి కుడికి మూడు థర్డ్స్ ను మార్కింగ్ చేసే విధంగా కలపండి. ఇప్పుడు మీ రెండు చేతులను నిలువుగా ఉండే స్థితిలో మీ ముందు ఉంచండి. మరలా ఇదే విధంగా చేస్తూ మీ చేతులను మీ ముందు పైకి క్రిందకు కదుపుతూ మూడు ఇమేజినరి థర్డ్స్ ను ఫ్రేం చేస్తున్నట్లుగా విడగొట్టండి. దీనిని మూడు విభాగాలుగ విడగొట్టి రిపీట్ చేయండి: చిన్న ధ్వని, పెద్ద ధ్వని,అతి చిన్న ధ్వని మొ.. )

**పిల్లల ప్రార్థన** 5 ని

పిల్లలను, ఒక పేపరును 9 భాగాలుగా విభజించి ప్రేయర్ గ్రిడ్ చేయడానికి విభజించమనండి. వారు విభజించిన స్క్వేర్స్ లో వారు దేని గురించైతే ప్రార్థన చేయగలరో దానిని రాయడం లేదా గీయడం చేయమనండి. పిల్లలను ఇతర గ్రూపులోని వారిని వారియొక్క ప్రార్థన అవసరతల గురించి అడగవచ్చు. తరువాత కొంత సమయము మౌనంగా ఉండి ఈ విషయం కొరకు ప్రార్థన చేసుకోండి.

**కిడ్స్ చాలెంజ్**

ఈ వార ప్రార్థనలో మీ ప్రేయర్ గ్రిడ్ లో ఉన్నటువంటి వారియొక్క అవసరతల కొరకు ప్రార్థించండి.

**ముగింపు**

పిల్లలను వారు ఎన్నో యాక్టివిటీస్ లో భాగస్తులైనందుకు వారికి ధన్యవాదాలు తెలపండి. ఇంకా మీకు సమయం ఉన్నట్లైతే ఏదైన సరదా గేమ్ తో ఈ పాఠాన్ని ముగించండి.

పాఠం 4

# సబ్జెక్ట్ పై లైటింగ్ వేయడం ఎలా

సమయం 60-90 నిమిషాలు

| **బైబిలు పఠనం మరియు వాక్యోపదేశం** |
|---|
| **యోహాను 9 : 1-7**– దేవుడు లోకమునకు వెలుగై ఉన్నాడు. |
| **ప్రధాన ఉద్దేశ్యం** |
| ▪ ఈ పాఠం పూర్తయ్యేసరికి పిల్లలు సబ్జెక్ట్ పైన లైట్ కరెక్టుగా వేయడం నేర్చుకో గలగాలి. <br> ▪ సబ్జెక్ట్ కు వెలుతురు రావాలంటే లైటు ఎక్కడ ఉండాలో వివరించగలగాలి. |
| **ముఖ్య పదాలు** |
| సబ్జెక్ట్ <br> లైటింగ్ |
| **సిద్ధపాటు** |
| పిల్లలు రాక మునుపే మీరు పాఠంలోని సారాంశాన్ని బాగా తెలుసుకోండి. |
| **కావలసిన పరికరాలు** |
| కెమేరా, ప్రొజెక్టర్, టివి, మానిటర్ లేదా ఫూటేజ్ ను వీక్షించడానికి కంప్యూటర్, కళ్ళ గంతలు, కవర్ తో చుట్టబడ్డ స్వీట్లు (లేదా ఏదన్న వస్తువు - పట్టుకోవడానికి వీలుగా), బైబిల్స్ ( పిల్లలకు సరిపడా), కేండిల్స్. |

## పాఠ్య ప్రణాళిక

**ఊహాలు రేకెత్తించండి 10 నిమిషాలు**

### పిల్లలకు స్వాగతం

పిల్లలకు స్వాగతం పలకడానికి అప్పెండిక్స్ (ఈ మ్యానువల్ చివరిలో ఉంటుంది) నుండి ఒక వామప్ / సరదా యాక్టివిటీ ను ఎంచుకోండి. ఇది పిల్లలు ఒకరికొకరు పరిచయం అవ్వడానికి ఉపయోగపడుతుంది. సరదా ఆట/ శక్తినిచ్చేది ఆడుకోవచ్చు.

### ఆట: ట్రెజర్ హంట్

పిల్లలను ఒక సర్కిల్ చుట్టూ నిలబడమనండి. ఒక ముగ్గురు వాలంటీర్లను కళ్ళకు గంతలు కట్టుకోమనండి. నేలపై న కవర్ తో చుట్టిన 20 స్వీట్స్ (లేదా వస్తువులు - పట్టుకోవడానికి) ఉంచండి . ఇప్పుడు ఆ గంతలు కట్టుకున్న పిల్లలను ఆ స్వీట్స్ ను కనుక్కోమనండి (వారికి ఇది కష్టంగా ఉంటుంది). ఈ ఆటను మరల ఆడండి, కాని ఈ సారి గంతలు కట్టుకున్న పిల్లలకు సూచనలు ఇవ్వడానికి ఒక సహాయకుడు ఉండాలి.

- ఈ ఆటను మరలా ఆడండి , కాని ఈ సారి గంతలు కట్టుకున్న పిల్లలకు సూచనలు ఇవ్వడానికి ఒక సహాయకుడు ఉండాలి.
- ఈ ఆట పూర్తయ్యాక ఆ గంతలు కట్టిన పిల్లలను వారి అనుభూతిని అడగండి? ఎందుకు?
- **పిల్లల మాటలు**

పిల్లల గ్రూపుకు దగ్గరగా కూర్చోనండి. వారితో సంభాషణ మొదలుపెట్టడానికి ముందు కొన్ని ప్రశ్నలు అడగండి.

- ఏ రకముల లైట్లను మీరు ప్రేమిస్తారు (బాణసంచా,సూర్యుడు, చంద్రుడు, క్యాండిల్ మొ)
- వీడియో తేసేటప్పుడు వెలుతురు ఎందుకు ప్రధానమైంది?
- మనము తీసే వీడియో లో లైటు ఏమి చేస్తుంది? (నీడను ఆపుతుంది, నీడను వచ్చేటట్లు చేస్తుంది, మనము దానిలోని వస్తువులు చూడడానికి సహాయ పడుతుంది.)

## మీడియా అన్వేషణ 10 నిమిషాలు

- **యాక్టివిటీ: చేయకూడనివి (సమయం 10 ని)**

ఒక పిల్లవానిని కెమేరాను చూస్తూ లైట్, కిటికి, లేద టార్చ్ లైట్ కు ఎదురుగా నిలబడమనండి. (గమనిక: లైటు వారి వెనుకకు ఉండాలి). వారికి సంబందించినదేమన్న వారిని చెప్పమంటూ వీడియో రికార్డ్ చేయమనండి (ఉదా: ఈ మధ్య కాలంలో జరిగిన ఏదన్న సంఘటన). 15 సెకన్ల తరువాత ఆపివేయండి. కెమేరాను టీవి మానిటరుకు లేదా ప్రాజెక్టర్ కు కనెక్ట్ చేసి వీడియో ను వారికి చూపించండి.

వారిని ఇవి అడగండి:

- ఈ షాట్ లో తేడా ఏముంది?
- వారి ముఖము చీకటిగా ఎందుకు ఉంది?
- మాట్లాడే వారి ముఖము చూడడము ఎందుకు ప్రదానం?

కెమెరా ముందు మాట్లాడే వ్యక్తిని వీడియో తీస్తున్నప్పుడు కొద్ది పాటి నీడతో వారి ముఖము పై కాంతి పడేటట్లు చూసుకోవడం అనేది ప్రధాన మైన విషయం అని వారికి వివరించండి. సూర్యుడు లేదా లైట్ కాని వారి వెనుక భాగంలో ఉన్నట్లైతే వారి ముఖము మొత్తము చీకటి అవుతుంది. దీనిని బ్లాక్ లైటింగ్ అంటారు, ఇది వీడియో ఫూటేజ్ వాడకాన్ని వేస్ట్ చేస్తుంది కాబట్టి వీలైనంతగా దీనిని నిరోదించాలి. బ్లాక్ లైటింగ్ నిరోదించడానికి గాను, కెమేరా ఆపరేటరు వారి వీపును సూర్యునికి లేదా కాంతి వచ్చే దిశగా ఉండి, వారి సబ్జెక్ట్ వారి ముఖము పై కాంతి పడే చోట ఉండాలి. అలాగే ఆ వ్యక్తి సూర్యుని వైపు కాని లైట్ వైపు కాని చూడటాన్ని నిరోదించాలి, ఎందుకంటే వారి కళ్ళు మసక బారే అవకాశం ఉంది.

మీరు బయట ఉన్నప్పుడు, కాంతి ఎక్కడ ఉండాలి అని అనుకుంటున్నారు?

*(సూర్యుని యొక్క కాంతి సబ్జెక్ట్ కు 45 డిగ్రీల కోణం లో ఉండాలి. దీనివల్ల కాంతి సబ్జెక్ట్ కళ్ళపై పడదు, ఇంకా సబ్జెక్ట్ యొక్క ముఖమును ఎక్కువ శాతం కవర్ చేస్తుంది.)*

### పదాన్ని నేర్చుకోనండి : సబ్జెక్ట్

సబ్జెక్ట్: మీరు వీడియో తీసేది ఒక వ్యక్తిని కాని, జంతువుని లేదా వస్తువును, ఆర్ట్ వాడుక భాషలో సబ్జెక్ట్ అని అంటారు.

**బైబిల్ని కమ్యూనికేట్ చేయండి 30 నిమిషాలు**

**యోహాను 9 : 1-7 పిల్లలకోసం చదవండి.** 10 నిమిషాలు

వారు విన్నాక కళ్ళు మూసుకుని కథలో ఏమి జరుగుతుందో ఊహించుకోమనండి. ఒకసారి కథను చదవడం పూర్తయ్యాక మరల వారిని చదువుకోమని , బైబిలు మూసివేసి ప్రక్క వారికి ఆ కథను మరల చెప్పమనండి. అయితే ఆ కథను వినేవారు, చెప్పేవారు ఆ కథలో ఏదన్న సన్నివేశం మరచిపోయారేమో గమనించాలి.

ఒక పెద్ద గుంపుగా కూడుకుని ఈ ప్రశ్నలు చర్చించుకోండి:

- గ్రుడ్డివానిగా ఉండడం ఎంత కష్టమైన ది అని మీరనుకుంటున్నారు?
- ఈ కథలో మీకు అశ్చర్యం కలిగించిన అంశం ఏమిటి?
- కథ లోని వ్యక్తియొక్క పెద్ద సమస్య ఏమిటి?
- యేసు అతనిని ఎలా స్వస్థపరిచాడు?
- ఈ కథ దేవుని గురించి మనకు ఏమి చెపుతుంది?

"నేను లోకమునకు వెలుగై ఉన్నాను" అని యేసు ఎందుకు చెప్పారు. (దేవుడు ఎలా ఉంటాడో యేసు మనకు చూపించాడు. మన చీకటి, పాపపు ప్రపంచానికి ఆయన వెలుగుగా వచ్చారు. ఆయన మార్గంలో ఎలా నడచుకోవాలో మనకు మార్గనిర్దేశం చేసారు. దేవుడు మనలోని సత్యాన్ని చూడగలడు. మనలోని ప్రతీ మంచి చెడులను చూడగలడు. దేవుడే వెలుగై ఉండి సత్యాన్ని ప్రపంచానికి చూపించారు. అలానే ఆయన ద్వారానే మనము దేవుని తెలుసుకోగలం).

### నటించండి (10 ని)

పిల్లలను 4 లేక 5 గ్రూపులుగా విడిపోమనండి. ఈ బైబిలులోని కథను వారికి 10 నిమిషాలు సమయం ఇచ్చి ఇతర గ్రూపులోని వ్యక్తుల ముందు నటించమనండి. (యోహాను 9 : 1-7) ఆ గ్రూపులోని సభ్యులకు వివిధ రకముల దుస్తులు ఇచ్చి అభ్యాసమును ప్రదర్శించుటకు ఇవ్వండి.

ప్రతీ గ్రూపుకు ఈ బైబిలు కథను ప్రదర్శించుటకు అవకాశం ఇవ్వండి.

**స్కిల్స్ అప్లయ్ చేయండి 30 ని**

### గేమ్ : సూర్యుడు (లైటింగ్) ఎక్కడ ఉండాలి (సమయం 5 ని )

*వీడియో తీసేటప్పుడు సబ్జెక్ట్ (వ్యక్తి) ను కదపగలము కాని సూర్యుని కదల్చడానికి వీలుకాదన్న విషయాన్ని పిల్లలకు అర్థమయ్యేటట్టు వివరించండి.*

పిల్లలకు వారు సూర్యునిగా నటించే ఆట ఆడుతున్నామని చెప్పండి. మీరు (లీడర్/టీచరు) కెమేరా ఆపరేటరుగా ఉండి ఒక సబ్జెక్ట్ ను సెట్ చేసుకోండి. ఆ సబ్జెక్ట్ ను వీడియో తీసేటప్పుడు మీరు ఒక ప్రదేశమును ఎన్నుకుని పిల్లలను సూర్యునిగా ఉండమని అడగండి. మీరు సబ్జెక్ట్ యొక్క ముఖమును ను వీడియో తీసేటప్పుడు సూర్యుడు ఎక్కడ ఉండాలని వారు అనుకుంటున్నారో అక్కడ వారిని నిలబడమని చెప్పండి.

*ఆ గదిలో మీరు అటు ఇటూ కదలాడుతూ ఒక చోట ఆగుతుండండి. (పిల్లలు సబ్జెక్ట్ కు లైట్ రావడానికి ఎక్కడైతే సరైన చోటు ఉంటుందో అక్కడికి కదలడాన్ని ప్రాక్టీస్ చేస్తారు).*

**యాక్టివిటి :లైటింగ్ తో ఇంటర్వ్యూను వీడియో తీయడం. (సమయం: 15-20 ని)**

పిల్లలను కిడ్స్ హబ్ గ్రూప్ ప్రాజెక్ట్ గా ఉండమనండి. వారియొక్క చర్య ఏమిటంటే గ్రూపులోని ప్రతీ వ్యక్తిని ఇంటర్వ్యూ చేస్తూ వీడియో తీయడం. ఒక్కో ఇంటర్వ్యూ 30 సెకన్ల నిడివి ఉండి వివిధ ప్రాంతాలలో వీడియో తీయాలి. సబ్జెక్ట్ ను లైట్ తో సరైన స్పాట్ లో ఉండే విధంగా వీడియో తీయమనండి. వారికి సూర్యుడు ఎక్కడ ఉన్నాడో గమనించనీయండి. వారు ఇచ్చే ఇంటర్వ్యూ వారి కుటుంబ సభ్యుల గురించి కాని లేదా వారి స్కూలు గురించి కాని అవ్వొచ్చు. పిల్లలు నటించడానికి సిద్ధంగా ఉన్నట్లైతే వాళ్ళను రిపోర్టరు గా ఉండి, యేసు స్వస్థపరచిన గ్రుడ్డి వానిని ఇంటర్వ్యూ చేస్తున్నట్లుగా  చేయమని అడగండి.  కెమేరా ఆపరేషన్ లోను డైరెక్షన్ లోను వారి  పాత్రలను మార్చండి.

**వివరణ** : ఇంతకు ముందు మీరు సూర్యుని కాంతి ని  సబ్జెక్ట్ కు ఎలా వెయ్య వచ్చో నేర్చుకున్నారు. ఇప్పుడు దీనిని ఆచరణలో పెట్టాలి. మీరు ఇంటర్వ్యూను వీడియో చేస్తుండగా సరైన లైటింగ్ కోసం సబ్జెక్ట్ ను కదపాలా లేక కెమేరా ను కదపాలా అనేది మీకు అవగాహన వస్తుంది. మీరు కెమేరాను స్థిరంగా పట్టుకోవడం, కెమేరా ముందు మాట్లాడేటప్పుడు కెమేరాకు 1 మీటరు దూరంగా ఉండడం మర్చిపోవద్దు.

*వీడియో ఫూటేజ్ లో లైటింగ్ సరిపోతుందో లేదో అని ప్రతి ఇంటర్వ్యూ తర్వాత చెక్ చేసుకోండి.*

**ఫూటేజ్ విశ్లేషణ**

గ్రూపులోని ప్రతీవారిని ఇతరులతో కెమేరాను మార్చుకోమనండి. ప్రతీ గ్రూపు వారు ఇతర గ్రూపుల వారు వీడియో ఇంటర్వ్యూ లను చూసి ఎవరు అద్భుతమైన లైటింగ్ తో తీసారో చెప్పమనండి. గ్రూపులవారు వీడియోలను ఎన్నుకున్నాక, అందరూ కలసి పెద్ద గ్రూపుగా గుమిగూడి ఆ ఎన్నుకున్న ఇంటర్వ్యూ లను వీక్షించండి.

**సమీక్ష 5 ని**

సమీక్ష

పిల్లలను ఈ రోజు వారు ఏమి నేర్చుకున్నారో అడగండి. లైటు ఎందుకు అంత ప్రదానమో అడగండి?

**పిల్లల ప్రార్థన**

పిల్లలను సర్కిల్ లో కూర్చోమనండి. ఒక క్యాండిల్ ను వెలిగించి మధ్యలో పెట్టండి. పిల్లలను కళ్ళు తెరచి క్యాండిల్ ను చూస్తూ ప్రార్థన చేయమనండి. ఎవరైతే జనులు చీకటిలో ఉండి వారికి దేవుని వెలుగు అవసరమో వారి గురించి పిల్లలను

ప్రార్థించమనండి. ప్రతీయొక్కరూ ప్రార్థించడం పూర్తయ్యాక, అందరినీ కలసి క్రింది ఉన్న వాక్యాన్ని చెప్పమనండి. "**మీరందరు వెలుగు సంబంధులును, పగటి సంబంధులునై ఉన్నారు. మనము రాత్రి వారము కాము, చీకటి వారము కాము**" 1 థెస్స 5:5

**కిడ్స్ చాలెంజ్**

పిల్లలను ఆ వారమంతటిలో ఏమి గమనించారో, వారు చూచే వాటిలో కాంతి ఎలా ప్రాధాన్యం సంతరించుకుంటుందో అడగండి. వారు కాంతి ని చూసిన ప్రతీసారి, దేవుడు వెలుగై ఉన్నందుకు ధన్యవాదములు తెలుపమని ప్రోత్సహించండి. దేవున్ని చీకటిలో ఉన్న వారికి వెలుగు దారి చూపించమని అడగండి.

**ముగింపు**

పిల్లలను వారు ఎన్నో యాక్టివిటీస్ లో భాగస్తులైనందుకు వారికి ధన్యవాదాలు తెలపండి. ఇంకా మీకు సమయం ఉన్నట్లైతే ఏదైన సరదా గేమ్ తో ఈ పాఠాన్ని ముగించండి.

పాఠం 5

# కథను అర్థం చేసుకోవడం

**సమయం**: 60-90 నిముషాలు

| **బైబిలు పఠనం మరియు వాక్యోపదేశం** |
|---|
| **లూకా 15: 8-10**- దేవునికి ప్రతియొక్కరు ప్రధానమే. ఆయన ప్రతియొక్కరు ఆయన రాజ్యమునకు రావాలని కోరుకుంటారు. |
| **ప్రధాన ఉద్దేశ్యం** |
| ▪ ఆ పాఠం పూర్తయ్యేసరికి పిల్లలు ఆ కథలోని 4 అంశాలను గూర్చి వివరించగలగాలి.<br>▪ వీడియో లో ఒక చిన్న కథను వారు వివరించగలగాలి. |
| **ముఖ్య పదాలు** |
| ఎడిటింగ్<br>స్టోరీ బోర్డ్ |
| **సిద్ధపాటు** |
| ▪ పిల్లలు రాక మునుపే మీరు పాఠంలోని సారాంశాన్ని బాగా తెలుసుకోండి.<br>▪ పిల్లలు వేరే పాఠం నుండి తీసిన వీడియో ఫూటేజ్ నుండి ఒక చిన్న క్లిప్ ను ఎడిట్ చేయమనండి లేదా www.kidshubtv.com లేదా www.max7.org. నుండి **'ది లాస్ట్ సన్ '** డౌన్ లోడ్ చేసుకోమనండి. |
| **కావలసిన పరికరాలు** |
| కెమేరా, రేఖా చిత్రం, ప్రొజెక్టర్ లేదా టివి మానిటర్, కంప్యూటర్, వర్క్ బుక్ మరియు పెన్సిల్ (ఒక్కక్కరికి ఒకటి చొప్పున) చాక్ బోర్డ్ (బొమ్మలు గీయడానికి), బైబిల్స్. |

## పాఠ్య ప్రణాళిక

**ఊహాలు రేకెత్తించండి 15 నిముషాలు**

### స్వాగతం 3 ని

పిల్లల కోసం ఏదన్న వామప్ యాక్టివిటి ని కాని సరదా గేమ్ ని కాని అపెండిక్స్ ( లేదా మీకు తెలిసిన ) నుండి ఎన్నుకుని వారికి స్వాగతం పలకండి. ఇది వారు ఒకరికొకరు తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది.

### పిల్లల మాటలు 5 ని

పిల్లలకు దగ్గరగా కూర్చోండి. ఇంతకు ముందు పాఠం (ఇంటర్వ్యూ అండ్ లైటింగ్) నుండి వారు ఏమి నేర్చుకున్నారో అడగండి.

ఇప్పుడు వారికి మీకు చాల విలువైన వస్తువు ఒకటి చూపించండి. మీరు మీకు విలువైనది పోగొట్టుకున్న ఒక యధార్థ సంఘటన వారికి చెప్పండి. ఈ క్రింది ప్రశ్నను వారితో చర్చించండి:

- మీరు ఎప్పుడైన వేరే వారికి అంత ప్రధానమైనది కానిది, మీకు చాల విలువైనది పోగొట్టుకున్నారా?

**వామప్ గేమ్: వేడి మరియు చల్లని** 7 ని

ఇద్దరు పిల్లలను వాలంటీర్ లు గా ఉండమని చెప్పండి. ఒకరు కళ్ళకు గంతలు కట్టుకుని ఉంటే మరొకరు వారికి సూచనలు ఇచ్చే వారిగా ఉండాలి. కళ్ళకు గంతలు కట్టుకున్న వారికి కాకుండ మిగతావారికి కనిపించే విధంగా ఒక వస్తువును రూము లో ఉంచుతారు. వారు వేడి లేదా చల్లని అనే పదాలు మాత్రమే వాడాలి. వేడి అంటే వారు ఆ వస్తువుకు దగ్గరగా వస్తున్నారని, చల్లని అంటే వస్తువుకు దూరంగా వెలుతున్నారని అర్థం.

*ప్రత్యామ్నా య నియమాలు: ప్రతీ ఒక్కరు వేడి, చల్లని అని అరవచ్చు.*

**మీడియా అన్వేషణ 25 ని**

**కథ ఎన్నో షాట్ లతో తయారు చేయబడింది. (సమయం 10-15 నిముషాలు)** 15 ని

కథ ఎన్నో షాట్ లతో ఎలా తయారుచేబడిందో పిల్లలకు చెప్పండి. ఒక చిన్న వీడియో క్లిప్ లేదా సెగ్మెంట్ (మీరు ఇతర పాఠం లోని వీడియో ఫూటేజ్ ను తీసుకున్న లేక *wwwkidshubtv.com లేదా www.max7.org నుండి* ***"ది లాస్ట్ సన్" ను చూపించండి.***

గ్రూపులోని పిల్లలను ఆ వీడియో మొత్తం లో ఎన్ని క్లిప్స్ ఉన్నాయో లెక్కపెట్టి, కథలో ఎన్ని షాట్స్ ఉన్నాయో అని అడగండి. (చాలా ఉన్నాయి). క్రింద ఉన్న 7 బొమ్మలను ఉపయోగిస్తూ కథ లోని భాగాన్ని వారికి వివరించండి



## ఎడిటింగ్ (త్వరిత వివరణ )

2 ని

వివిధ షాట్లను వీడియో తీసి తర్వాత వాటిని సరైన క్రమంలో ఎలా ఎడిట్ చేస్తారో పిల్లలకు వివరించండి.. కథ సాఫీగా సాగడానికి వివిధ రకాల షాట్స్ ను ఎంపిక చేసుకుని తర్వాత వాటి నిడివిని తగ్గిస్తారు.




పైన ఉన్న రేఖా చిత్రాన్ని ఉపయోగించి లేదా మరలా ఉపయోగించి , ఫైనల్ షాట్ కన్న అసలు షాట్ ఎక్కువ నిడివి కలిగి ఉండాలని వారికి వివరించండి. ఒక 10 సెకన్ల షాట్ ను ఫైనల్ ఎడిట్ కొరకు ఏది ముఖ్యమో దానికి తగ్గట్టుగా ఎలా కట్ లేదా ఎడిట్ చేసి నిడివి ఎలా తగ్గించాలో పైన ఉన్నటువంటి 1 , 2 పాయింట్లు చూపిస్తాయి.

మీరు ఏమైతే వీడియో తీయాలని అనుకుంటున్నారో, దానికంటే ఎక్కువ నిడివి ఉండేది గా ప్రతీ షాట్ ను తీసుకున్నట్లు అయితే తర్వాత ఎడిట్ చేసుకోవడానికి ఎంతో వీలుగా ఉంటుందని మీరు గుర్తుపెట్టుకోవలసిన ముఖ్యమైన విషయం. మీరు షాట్ లోని నిడివి ని కట్ చేసుకోవచ్చు కాని, ఫిల్మ్ అయిపోయాక దానిని కలపలేము.

## పిల్లల మాటలు

3 ని

పిల్లలతో మీ చర్చ మొదలయ్యే ముందు వారిని ఈ క్రింది ప్రశ్నలను అడగండి.

- మీకు ఎంతో ఇష్టమైన కథ ఏమిటి ?
- అసలు ఈ లోకంలో కథలు అనేవి ఎందుకు ఉంటాయి? లేక మనము కథలు ఎందుకు చెప్పుకుంటాము?
- ఎన్ని రకముల కథలు ఉన్నాయి? (నిజమైన / ఫిక్షన్ / హాస్య / సీరియస్ / సైంటిఫిక్ / చారిత్రక / ఉపమానరీతి / కట్టుకథలు)

మీరు కథలోని కొంత భాగం స్లోగా , లేక బోరింగ్ గా అనిపిస్తే దాన్ని కట్ చేయాలని అనుకుంటారా? అది ఏ భాగమో ఆ లోచించుకోండి?

## వివరణ (సమయం 5-10 ని)

5 ని

కథ అనగా ఏమిటి? కీలక పాత్రధారికి జరిగే వరుస పరిణామాలే కథ. కథలు సాధారణంగా 3 భాగాలుగా ఉంటుంది. అవి ప్రారంభం (ఓరియంటేషన్), ఏదన్న సమస్య లేక అడ్డంకి , చివరిలో ఆ సమస్యకి పరిష్కారం.

**ప్రారంభం** - ఓరియంటేషన్. ఇక్కడ మనకు కథలోని కీలక పాత్రదారి పరిచయం అవుతారు. అతను/ఆమె ఎవరు , ఎక్కడ నివసిస్తారు, ఏమి చేస్తారు, వారి ప్రేరణ, అవసరతలు ఏమిటి అనేవి తెలుస్తాయి.

***ఇంటర్వెల్*** - *ఒక సమస్య లేదా అడ్డంకి పాత్రను ప్రభావితం చేస్తాయి. ఇది కథలో ఏమి జరగబోతుంది, ఆ సమస్యను లేదా అడ్డంకిని పాత్రదారి ఎలా అధిగమించాడు అనేది కథను ఇంకా ఆసక్తికరంగా చేస్తుంది. ఆ పాత్ర* యొక్క సమస్యను పరిష్కరించుకోవడానికి ఎన్నో మార్గాలను ఎన్నుకోవచ్చు. అది కొంత సమయం కూడ తీసుకోవచ్చు.

**ముగింపు** - సమస్య పరిష్కారమవుతుంది, స్పష్టత వస్తుంది. కథ లోని చిక్కు ముడులన్ని ఇక్కడ విప్పబడి వీక్షించే వారి లేదా చదివే వారు సంతృప్తి పడేలా చేస్తుంది. అన్ని కథలు ఇంచుమించు ఇదే నమూనా ను అనుసరిస్తాయి.

**బైబిల్ని కమ్యూనికేట్ చేయండి 20 ని**

"ది లాస్ట్ కాయిన్" కథను పిల్లలకు చదివి వినిపించండి. **లూకా 15:8-9**

## చర్చ 5 ని

పిల్లలతో కూర్చుని ఈ విషయాలు చర్చించండి.

- ఈ కథలోని స్త్రీ ని గురించి మనము ఏమి తెలుసుకున్నాము?
- ఈ కథ దేవుని గురించి మనకు ఏమి చెబుతుంది?
- దేవుడు మనకు ఉపమానములు ఎందుకు చెప్పాడు?
- ఈ కథలోని మూడు భాగాలు ఏమిటి?

## ప్రాక్టీస్ (స్టోరీ బోర్డింగ్ ) (సమయం 15-20 ని) 15 ని

లూకా 15 : 8-9 మరలా చదివి, ఇప్పుడు మీరు కథకు స్టోరీ బోర్డ్ క్రియేట్ చేయబోతున్నారని చెప్పండి. స్టోరీ బోర్డ్ అనగా మీరు ఏదైతె వివిధ షాట్ లతో ఫిల్మ్ చేయబోతున్నారో దానికి కావలిసిన ప్రణాళిక **చేసుకోవడం**. (7 వ పాఠం లో ఇది ఇంకా వివరంగా చెప్పబడుతుంది)
పిల్లలను వారియొక్క కిడ్స్ హట్ గ్రూపులోనికి వెళ్ళమనండి. ఒక్కో గ్రూపు వారిని స్టోరీ బోర్డ్ (గరిష్టంగా 8 షాట్ లు) ను గీయమనండి. పిల్లలు , ది లాస్ట్ కాయిన్ కథను ఆధారం చేసుకుని 8 షాట్ లు తయారు చేసుకోవచ్చు. ప్రతీ గ్రూపు వారు వారి వారి స్టోరీ బోర్డ్ ను వివరిం చవలసి వస్తుంది. డ్రాయింగ్ లు అంత వివరణాత్మకంగా ఉండనవసరం లేదు, బొమ్మలు కట్ చేసి అతికించినా పరవాలేదు.

మీ ప్రదర్శనతో వారు మొదలు కావడానికి సహాయపడొచ్చు.

***షాట్ 1: ప్రారంభ షాట్ అందులోని వ్యక్తి ఏ ప్రదేశం లో ఉంది అనేది.***

***షాట్ 2: 10 నాణెములు లెక్కపెట్టే క్లోజ్ అప్ షాట్.***

***షాట్ 3: పోగొట్టుకున్న ది దొరికినప్పుడు ఆ స్త్రీ యొక్క భావోద్వేగం.***

***షాట్ 4-7 : ఆ స్త్రీ నాణెములు కోసం వివిధ చోట్ల వెదికిన షాట్లు .***

***షాట్ 8: ఆ స్త్రీ కి నాణెము దొరికి సంతోషపడడం.***

* మొదటి రెండు షాట్లు ప్రారంభం (ఓరియెంటేషన్), 7 షాట్లు సమస్య లేదా అడ్డంకి అని, ఆఖరి షాట్ పరిష్కారం అని వారికి వివరించండి.

## స్కిల్స్ అప్లయ్ చేయండి 20 ని

**ఫిల్మింగ్ : లాస్ట్ కాయిన్ (సమయం: 20-30 నిమిషాలు)** 20 ని

**గ్రూపుల వారిని వారియొక్క కిడ్స్ హబ్ గ్రూపు లోకి చేరి, బయటకు వెళ్ళి 'ది లాస్ట్ కాయిన్ ' కథను ఫిల్మ్ చేయమనండి. వారు ఇంతకు ముందు గీచిన డ్రాయింగ్ లను స్టోరీ బోర్డ్ ను ప్రణాళిక చేసుకోవడానికి ఉపయోగించుకోమనండి. గ్రూపులోని ప్రతీవారికి ఏదో ఒక పని ఇవ్వండి. ఈ పనిని వారికి ఇవ్వండి ; డైరెక్టరు, కెమేరా ఆపరేటరు, లైట్ బాయ్, పాత్రదారి (స్త్రీ).**

## సమీక్ష 10 ని

**సమీక్ష**

పిల్లలను అడగండి:

- ఈ రోజు వారు ఏమి నేర్చుకున్నారు.
- ఫిల్మింగ్ చేసేటప్పుడు ఏది సులువైన పాత్ర, ఏది కష్టమైన పాత్ర అని వారిని అడగండి?
- లూకా 15: 8-10 మరలా చదవండి. 10 వ వాక్యాన్ని దృష్టిలో పెట్టుకుని పిల్లలను ఇలా అడగండి.
- నాణెమును పోగొట్టుకున్న స్త్రీ కథను మనకు ఏసు ప్రభువు ఎందుకు చెప్పాడు ?

*(10 వ వచనం: దేవునికి ప్రతియొక్కరు ప్రాముఖ్యమే. ఆయన యొద్దకు ప్రతియొక్కరు రావాలని, ఆయన రాజ్యములో/ కుటుంబం లో భాగస్తులు కావాలని ఆయన కోరుకుంటారు. ఒక్క వ్యక్తి యేసు వైపు తిరిగి అయనను అనుసరించిన, పరలోక రాజ్యం లో గొప్ప సంతోషకరం)*

**పిల్లల ప్రార్థన**

పిల్లలను వారికి ఎవరైతే చాలా విలువైన (ముఖ్యమైన) వారో వారిని జ్ఞాపకం చేసుకోమనండి. జతగా కూడి వారితో మీకు విలువైన వక్తి గురించి చెప్పండి. ఇప్పుడు ఇద్దరు కలసి వారి గురించి ప్రార్థన చేయండి. యేసు ప్రభువు వారిని కనుగొని, వారు దేవుని అనుసరించాలని ప్రార్థన చేయండి.

## కిడ్స్ చాలెంజ్

పిల్లలను ఒక చిన్న గ్రూపుగా ఉండమనండి. వారికి ఒకే విలువ గల రెండు కరెన్సీ నోట్ లను చూపించండి. ఒకటి స్ఫుటముగా ఉండి కొత్తదై, రెండవది చినిగి పాతదై ఉండాలి. ఇప్పుడు పిల్లలను ఈ రెండింటిలో ఏది విలువగలదో అడగండి. (రెండూ సమానమే) మనమందరము దేవుని దృష్టిలో సమానమే. ఒకరు ఎక్కువ, ఒకరు తక్కువ కాదు అన్న సత్యాన్ని వారికి తెలియచేయండి. ఈ వారపు సవాలు ఏమిటంటే దేవుడు ఎలాగైతే మనలను ప్రేమిస్తాడో మన తోటి వారిని అలాగు ప్రేమించడం.

## ముగింపు

పిల్లలు ఎన్నో యాక్టివిటీస్ లో భాగస్తులైనందుకు వారికి ధన్యవాదాలు తెలపండి. ఇంకా మీకు సమయం ఉన్నట్లైతే ఏదైన సరదా గేమ్ తో ఈ పాఠాన్ని ముగించండి.

పాఠం 6

# శబ్దాన్ని అర్థం చేసుకోవడం

**సమయం**: 60- 90 నిమిషాలు

**బైబిలు పఠనం మరియు వాక్యోపదేశం**

1 సమూయేలు 3:1-10 - దేవుడు సమూయేలును బాలునిగా పిలవడం.

**ప్రధాన ఆలోచన**

- ఈ పాఠం పూర్తయ్యేసరికి కెమేరా ముందు మాట్లడేటప్పుడు స్పష్టంగా మరియు బిగ్గరగా మాట్లాడాలనే విషయం పిల్లలకు అర్థం అవుతుంది.
- ఫిల్మింగ్ చేసేటప్పుడు వెనక వచ్చే శబ్దం వీడియో ఫూటేజ్ లో ఎలా ఇబ్బందికరంగా ఉంటుందనే విషయం వారికి అర్థం అవుతుంది.

**ముఖ్య పదాలు**

మైక్రో ఫోన్

వెనక వచ్చే శబ్దాలు

**సిద్ధపాటు**

- పిల్లలు రాక మునుపే మీరు పాఠంలోని సారాంశాన్ని బాగా తెలుసుకోండి.

**కావలసిన పరికరాలు**

కెమేరా, ప్రొజెక్టర్ లేదా మానిటర్, కంప్యూటర్, వర్క్ బుక్ మరియు పెన్సిల్,( పిల్లలకు ఒక్కోటి చొప్పున) చాక్ బోర్డ్ (రేఖా చిత్రాలు గీయడానికి), బైబిలు.

## పాఠ్య ప్రణాళిక

**ఊహలు రేకెత్తించండి 15 నిమిషాలు**

**పిల్లలకు స్వాగతం** 3 ని

పిల్లల కోసం ఏదన్న వామప్ యాక్టివిటీ ని కాని సరదా గేమ్ ని కాని అపెండిక్స్ (లేదా మీకు తెలిసిన ) నుండి ఎన్నుకుని వారికి స్వాగతం పలకండి. ఉదా.: వ్యక్తులకు వ్యక్తులు ఆట.

**యాక్టివిటి: ప్రతిధ్వని శబ్దము** 2 ని

పిల్లలను వారి శరీరంతో ఏమేమి ఆశక్తికరమైన శబ్దములు చేయవచ్చో అడగండి. ఒక్కొక్కరిగా వారిని పిలిచి ఆ శబ్దములను చేసి చూపించమనండి. ఇతరులను కూడ దానిని అనుసరించమనండి.

తర్వాత పిల్లల కోసం చిన్న లయ శబ్దములను చేసి ఇంకా చప్పట్ల శబ్దం మరియు కాలితో నేల మీద తొక్కినప్పుడు వచ్చే శబ్దం ను సౌండ్ ఎఫ్ఫెక్ట్స్ కోసం ఉపయోగించడానికి వీలుగా తయారుచేయండి.

### మీరు ఏమి వినగలరు? 3 ని

పిల్లలను ఒకసారి నిశబ్దంగా ఉండి వారి చుట్టూ వినబడే శబ్దాలను గమనించమనండి. వారికి వినబడే కొన్ని శబ్దములు ఏమిటి? ఒక నిమిషం పాటు ఆ శబ్దాలను విని వాటిని వర్క్ బుక్ లో లేదా ఒక పేపరు పై వ్రాయమనండి. పిదప తోటి వారు వ్రాసిన వాటితో సరిపోల్చుకోమనండి.

- మొత్తం కలిపి ఎన్ని శబ్దములు ఉన్నాయి?
- మీ తోటి వారితో పోల్చి చూచినప్పుడు మీ దానిలో లేని శబ్దం ఏమిటి?
- లేని శబ్దములు ఏమిటి?
- ఏవైన నిశబ్ద శబ్దములు విన్నారా?

### శ్రవణ ప్రయోగం (లిజనింగ్ ఎక్స్పెరిమెంట్ ) 2 ని

ఏ సందర్భం/ పరిస్థితి వినడానికి బాగుంటుంది అనే దానికి ప్రయోగం చేయబోతున్నామని గ్రూపులోని పిల్లలకు చెప్పండి. జతలుగా కలసి ఆ పని చేయమని చెప్పండి. ఒక్కో జత వారు ఏ సందర్భం మంచిదో అనే దాని పై 15 సెకన్లు చర్చించుకోవాలి. ఒకరు జవాబు చెప్పేటప్పుడు ఇంకొకరు వారిని ఏదన్నా ప్రశ్నలు అడగొచ్చు.

**పరిస్థితులు (సందర్భాలు):**

- ఒకరి వీపుకు ఒకరు ఆనుకుని కూర్చోవడం.
- ఒకరు నిలబడి ఉండగా వేరొకరు నేలపై కూర్చొని ఉండడం.
- ఒకరికి ఒకరు 1 మీటరు దూరంగా నిలబడడం.
- రూములో ఒకరికి ఒకరు 10 మీటర్లు ఎడముగా నిలబడడం .

### పిల్లల మాటలు 5 ని

- పిల్లలను గ్రూపుగా మీ దగ్గరకు కూర్చోమనండి. వారితో చర్చ మొదలుపెట్టే ముందు ఈ ప్రశ్నలు అడగండి. (ఆప్షన్: మీరు ఏదన్న సంధర్భం లో ఒక ముఖ్యమైన సూచన కోల్పోయిన విషయం చెప్తూ ముగించండి.
- ఏ సందర్భం/ పరిస్థితి వినికిడికి కష్టమనిపించింది (ఎందుకు)?
- ఏ సందర్భం/పరిస్థితి వినికిడికి సులువనిపించింది ?
- మీకు ఎప్పుడైనా చాలా ముఖ్యమైనది వినడానికి కష్టముగా అనిపించిదా? ఏమైంది?
  మీరు ఎదుటి వారు మీ మాటలు నిజంగా వింటున్నారనే విషయం మీకు ఎలా తెలుస్తుంది?

## మీడియా అన్వేషణ 25 ని

### వివరణ 1 ని

**మైక్రోఫోన్ అనగా ఏమి: ఇది కేమెరాలో శబ్దాన్ని రికార్డ్ చేస్తుంది. ఇది మాట్లాడే వ్యక్తికి దగ్గరగా ఉండాలి. ఎందుకంటే వారు మాట్లాడేది స్పష్టంగా రికార్డ్ కావాలి.**

*మైక్రోఫోన్ కెమేరా లో ఎక్కడ ఉందో గమనించి, పిల్లలను దానిపైన చేతి వేళ్ళు పెట్టకూడదని చెప్పండి. ఎందుకంటే దాని వల్ల శబ్దం సరిగా రికార్డు కాదు.*

### కేమేరా వైపు మాట్లాడడం 4 ని

పిల్లలతో మీ చర్చ మొదలయ్యేముందు వారిని ఈ ప్రశ్నలు అడగండి.

- మీరు వీడియో లో గనుక నెమ్మదిగా మృదువుగా మాట్లాడినట్టైతే ఎదుటి వ్యక్తులకు అది సరిగా వినబడుతుందా? ఎందుకు కాదు?
- మీరు బిగ్గరగా అరచినట్టైతే వారికి అర్థం అవుతుందా? ఎందుకు?
- వీడియో లో మాట్లాడడానికి సరైన పద్ధతి ఏమిటి? (ఉదా: బిగ్గరగా, స్పష్టంగా)

(ఆప్షనల్: యూట్యుబ్ వీడియోస్ నుంచి ఉదాహరణకు కొన్ని వీడియోలు స్పష్టంగా, మంచి శబ్దంతో గలవి చూపించండి. ఉదా: వార్తలు చదివేవారివి)

### యాక్టివిటీ - కేమేరాకు ఎంత దగ్గరగా ఉంటే మంచిది? 10 ని

పిల్లలను జతగా కూడుకుని కలసి చేయమనండి. వేరే గ్రూపువారికి వినబడకుండ వారికి ఇబ్బంది లేకుండ కొంచెం దూరముగా కూర్చోండి. (రూములో కావలిసిన చోటు లేకుంటే ఇద్దరు వాలంటీర్లను ఏర్పాటు చేసి గ్రూపులోని మిగతా వారి ముందు ప్రదర్శించమనండి.

వారి వాయిస్ రికార్డ్ కావడానికి కెమెరాకు ఎంత దూరంలో ఉండాలో గమనిచుకోమనండి. ఒకరు స్పీకరు ఇంకొకరు కెమెరా ఆపరేటరు. స్పీకరు కెమెరా వైపు ఉండి "నా జీవితం లో ఒక రోజు" లేదా "సమూయేల్ గుడిలో గడిపిన ఒక రోజు"  గురించి మాట్లాడమనండి. ఇంకా వారు ఎక్కడికి వెళతారు? వారు ఏమి తింటారు? వారు ఎవరెవరిని కలుస్తారు? అనేవి కూడా మాట్లాడవచ్చు.

క్లోజప్ షాట్ తో మొదలుపెట్టండి. దాని వల్ల మాట్లాడే వ్యక్తి నోరు ఫ్రేం లో చూడడానికి అవకాశం ఉంటుంది. 10 సెకన్ల పాటు రికార్డు చేయండి. తర్వాత రెండు అడుగులు వెనక్కి వెళ్ళి మరలా రికార్డు చెయ్యండి. అలా వెనక్కు కదులుతూ మాట్లాడేవారు నిల్చున్నది మొత్తం కనపడేవరకు 10 సెకన్ల పాటు రికార్డు చెయ్యండి. కెమెరా వైపు మాట్లాడేవారు మొదటి నుంచి ఎంత వాల్యూమ్ తో మాట్లాడుతున్నారో అదే వాల్యూమ్ తో చివరి వరకు మాట్లాడాలి.

### విశ్లేషణ 10 ని

పిల్లలను గ్రూపుగా కూర్చోమని టివి స్క్రీన్ లేదా ప్రొజెక్టరు పై కొన్ని వీడియో క్లిప్ లను ప్రదర్శించండి. ఇప్పుడు వాటిలో ఎంత దూరంగా ఉంటే ఏది మంచిగా సమర్ధవంతంగా రికార్డ్ అయ్యిందో విశ్లేషించండి.

## స్కిల్స్ అప్లై చేయడం 20 ని

### యాక్టివిటి: శబ్దముల (ధ్వనించే) ప్రాంతం 10 ని

పిల్లలను వారి కిడ్స్ హబ్ గ్రూపుగా విడిపోమనండి. ఒక్కో గ్రూపువారు వారి సభ్యులకు వివిధ పాత్రలు ఇవ్వండి. ఒక వ్యక్తి కెమేరా ఆపరేటరు గా ఉంటే ఇంకొకరు మాట్లాడేవారిగా ఉండాలి. మిగతా సభ్యులు అనవసర శబ్దములు చేసేవారిగా ఉండాలి. ఒక్కో గ్రూపువారు ఒక సభ్యున్ని మాట్లాడడం వీడియో తీస్తుండగా మిగిలిన వారు అనవసర శబ్దములు చేస్తుంటారు. ఆ రూములో గ్రూపుల వారు విస్తరించి శబ్దములు చేస్తుండమనండి, దాని వల్ల వీడియో తీసేటప్పుడు వెనక వచ్చే శబ్దముల వల్ల గందరగోళం ఏర్పడుతుంది.

కెమేరా ముందు మాట్లాడవలసిన వ్యక్తి మరలా " నా జీవితం లో ఒక రోజు" లేదా " సముయేల్ గుడిలో గడిపిన ఒక రోజు" గురించి మాట్లాడొచ్చు, వారి దినచర్య వివరిస్తూ. ఉదా: వారు ఇంటిలో చేసే పనులు కావొచ్చు, స్కూల్ లోని విషయాలు కావొచ్చు, వారు ఏ ఆట ఎప్పుడు ఆడతారు, వారి స్నేహితులు ఎవరు మొ ...

### వివరణ

బ్యాక్ గ్రౌండ్ శబ్దములు వీడియోకు ఆటంకం కావొచ్చు. వీడియో తీసేటప్పుడు నిశబ్దంగా ఉన్న పరిసరాల్లో తీయండి. ఎప్పుడైన మీకు అటువంటి ప్రదేశం దొరకనట్లైతే పరవాలేదు, దానికి మనమేమి చేయలేము. ఒక్కోసారి బ్యాక్ గ్రౌండ్ శబ్దాలు మనము వీడియో తీసేదాన్ని బట్టి, మీకు నిశబ్ద వాతావరణం బదులు సజీవ వాతావరణం కావాలనుకున్నప్పుడు ఇది ఉపయోగపడుతుంది. మీరు ఇలా తీసేటప్పుడు మాట్లాడుతున్న వ్యక్తి లేదా వ్యక్తులు చుట్టు పక్కల ఉన్న శబ్దాలను అదిగమించి గట్టిగా మాట్లాడవలసి వస్తుంది.

మీరు కెమేరా ముందు మాట్లాడే వ్యక్తి మాటలు స్పష్టంగా, అర్థం అయ్యేలా ఉండాలంటే ఏదన్నా నిశబ్ద వాతావరణంలో తీయాలి.

ఏదన్నా ప్రొఫెషనల్ వీడియో షూటింగ్ చేసేప్పుడైతే, డైరక్టరు కాని అసిస్టెంట్ కాని ' సెట్ లోని వారంతా నిశబ్దంగా ఉండాలి అని బిగ్గరగా చెప్తారు. దానివల్ల అక్కడ ఉన్న వారంతా మాట్లాడకుండా నిశబ్దంగా ఉంటారు.

### గ్రూపు సంభాషణ 7 ని

- చిన్న చిన్న గ్రూపులుగా కూడి, దూరముగా ఉండి వీడియో తీసేటప్పుడు వారు ఎదుర్కొన్న ఇబ్బందులు ఏమిటో చర్చించండి.
- మీ తోటి వారు మాట్లాడినది మీకు వినబడిందా?
- వేరే వారి ఇంటర్వ్యూ మీకు వినబడిందా?
- మీ తోటి వారిని ఇంటర్వ్యూ చేయడానికి ఏది సరైన ప్రదేశము. ఎందుకు?

## బైబిల్ని కమ్యూనికేట్ చేయండి 10 ని

### బైబిల్ పఠనం 3 ని

పిల్లలకు బైబిలు కథను చదివి వినిపించండి. 1 సమూయేలు 3: 1-10 దేవుడు సమూయేలును బాలునిగా పిలవడం.

పిల్లలను దగ్గరగా వృత్తాకారంలో కూర్చోమనండి. ప్రతీ వ్యక్తి వారి ఎడమ అరచేతిని మోకాలి పై పెట్టి, వారి కుడి చేతి వేలిని ప్రక్కన ఉన్న వారి చేతిని చూపిస్తూ ఉండమనండి. మీరు మరలా పై కథ చదువుతున్నామని చెప్పండి, కాని ఈ సారి మీరు సమూయేలు అని పలికే ప్రతీసారి ప్రక్కన ఉన్న వారి వేలిని లాగుతుండాలి.

### చర్చ 7 ని

పిల్లలతో కూర్చుని వారితో ఈ ప్రశ్నలు చర్చించండి.

- ఈ కథలో ఆసక్తికరమైన అంశం ఏమిటి?
- ఈ కథ నుంచి దేవుని గురించి మనము ఏమి తెలుసుకున్నాం?
- దేవుని మాటలు వినడానికి ఏది సరైన సమయం ? (ఎల్లప్పుడూ, ఎక్కడ ఉన్నా)
  దేవుని మాటలపై దృష్టి పెట్టడానికి మనము నిశబ్ద వాతావరణం ఎక్కడ వెతకాలి? మీకు నిశబ్ద ప్రదేశం ఎక్కడ ఉంది?

## సమీక్ష 15 ని

### పిల్లల ప్రార్థన

దేవుడు ప్రతీవారి ప్రార్థన వింటాడని వారికి గుర్తు చేయండి. దేవుడు వివిధ ప్రాంతాలను, వివిధ భాషలు మాట్లాడేవారు, వివిధ వయసుల వారు ఎవరైన సరే వారందరి ప్రార్థనలు వింటాడు. 'ఈ సమయంలో ఎంత మంది ప్రార్థనలో గడుపుతున్నారో అన్నది నాకు ఆశ్చర్యమే'

పిల్లలను ఆ గదిలో ఒంటరిగా  కూర్చొని దేవునితో మాట్లాడి/ ప్రార్థన  చెయ్యమనండి.

### ప్రశ్నలను సమీక్షించండి

పిల్లలకు దగ్గరగా కూర్చొని ఈ రోజు జరిగిన అంశాలను గూర్చి చర్చించండి.

- శబ్దం ఎందుకు ప్రధానమైనది.?
- మీరు వీడియో కోసం లొకేషన్  ఎంచుకునేముందు ఏమి ఆలోచిస్తారు? (వెనక వచ్చే శబ్దాలు ఎలా ఉన్నాయి. ఏదన్నా నిశబ్ద ప్రదేశం దొరుకుతుందా, మొ..)
- మాట్లాడేవారి వాయిస్ స్పష్టంగా వినపడటానికి కెమెరా కు మాట్లాడే వ్యక్తికి ఉండవలసిన దూరం ఎంత?

## కిడ్స్ చాలెంజ్

పిల్లలను వారి చుట్టూ ఏమి వినిపిస్తుందో అడగండి. (ప్రత్యేకంగా వారి చుట్టూ వున్న వాళ్ళు మాట్లాడేది, లేక వారి పరిసరాల్లో వినేది (టివి, కంప్యూటర్ లేక రేడియో) దేనిని ఎక్కువగా వినాలి? దేనిని తక్కువగా వినాలి?

## ముగింపు

పిల్లలు ఎన్నో యాక్టివిటీస్ లో భాగస్తులైనందుకు వారికి ధన్యవాదాలు తెలపండి. ఇంకా మీకు సమయం ఉన్నట్లైతే ఏదైనా సరదా గేమ్ తో ఈ పాఠాన్ని ముగించండి.

7 వ పాఠం

# స్టోరీ బోర్డింగ్

**సమయం**: 60-90 నిముషాలు

| |
|---|
| **బైబిలు పఠనం మరియు సందేశం** |
| 1 కొరింథీ 12: 12-20- మనమందరము దేవుని కుటుంబంలో భాగస్తులము. మనమందరము 'దేవుని శరీరం'. మనమందరము దానిలో పాలిభాగస్తులవ్వాలి. |
| **ప్రధాన ఉద్దేశం** |
| ▪ ఈ పాఠం పూర్తయ్యేసరికి పిల్లలు ఒక కథను సృష్టించి , దానికి స్టోరీ బోర్డ్ తయారుచేసుకోగలగాలి. ▪ ఈ పాఠం పూర్తయ్యేసరికి పిల్లలు బైబిలు లోని ఒక కథను ఎన్నుకుని వారి కిడ్స్ హబ్ ప్రాజెక్ట్ కొరకు షూట్ చేయగలుగుతారు. |
| **కీలక పదాలు** |
| **పాత్రధారులు** |
| **సిద్ధపాటు** |
| పిల్లలు రాక మునుపే మీరు పాఠంలోని సారాంశాన్ని బాగా తెలుసుకోండి. |
| **కావలసిన పరికరాలు** |
| కెమెరా, రేఖా చిత్రం, ప్రొజెక్టర్ లేదా టివి మానిటర్, వర్క్ బుక్ మరియు పెన్సిల్ (ఒక్కొకరికి ఒక్కోటి) చాక్ బోర్డ్ (బొమ్మలు గీయడానికి) కొద్ది పాటి తాడు (కేటర్ పిల్లర్ (గొంగళిపురుగు) ఆటను ఆడడానికి), బైబిల్స్ (కుదిరితే ఒక్కో కిడ్స్ హబ్ గ్రూపు ప్రాజెక్ట్ కు ఒక్కోటి). |

## పాఠ్య ప్రణాళిక

**ఊహలు రేకెత్తించండి** 15 నిముషాలు

**పిల్లలకు స్వాగతం** 3 ని

పిల్లల కోసం ఏదన్న వామప్ యాక్టివిటీ ని కాని, సరదా గేమ్ ని కానీ అపెండిక్స్ నుండి ఎన్నుకుని వారికి స్వాగతం పలకండి.

## వామప్ గేమ్ : కేటర్ పిల్లర్ (గొంగళిపురుగు) 7 ని

*ఈ యాక్టివిటీ వీడియో లోని పాత్రధారులంతా ముఖ్యమైన వారేనని పిల్లలకు అర్థం అయ్యేలా చేస్తుంది.*

పిల్లలను గ్రూపుకు 6-8 మంది వ్యక్తులు ఉండేవిధంగా విభజించండి. ఒక్కో టీమ్ వారు లైనులో వరుసగా నిలబడి వెనక ఉన్న వారు ముందు ఉన్న వారి భుజాలపై చేతులు వేయమనండి. చివర నిలబడిన వ్యక్తికి ఒక 'తోక' లేదా చిన్న తాడును ఇవ్వండి. వారి వెనుక నిక్కరుకు లేదా ప్యాంట్ కు ఆ తాడును తోక లాగ పెట్టుకోమనండి. మీరు వారిని 'గో' అని చెప్పగానే వారిని చుట్టూ తిరగమనండి. లైను లో ఉన్న మొదటి వ్యక్తిని ఇతర గ్రూపులోని వారి తోకను లాగమనండి. ప్రతీ గ్రూపు వారు వారియొక్క తాడు (తోకను) ఊడిపోకుండా కాపాడుకోవాలి. వారి తోక గనుక ఊడినట్లైతే వారు గేమ్ లో ఓడిపోయినట్టే. ఏ టీమ్ అయితే తోక ఊడిపోకుండా చివరి వరకు ఉంటారో వారు గెలిచినట్టు. ఈ గేమ్ ను మూడు నాలుగు సార్లు ఆడండి.

- కొంత సమయం పాటు ఆడిన తరువాత పిల్లలను మరల తిరిగి ఒకే గ్రూపుగా కూర్చోమనండి. వారు ఇంకా ఈ గేమ్ గురించి క్షుణ్ణంగా తెలుసుకోవడానికి ఈ క్రింది ప్రశ్నలు అడగండి
- గేమ్ ను ఎవరు బాగా ఆనందించారు.?

టీమ్ లో బాగా అతి ముఖ్యమైన వ్యక్తి ఎవరు? (ముందున్న వారు, వెనక లేక మధ్యలో)

*చాలా మంది టీమ్ లోని ప్రతీ వ్యక్తి ముఖ్యమని తెలుసుకుంటారు.*

**ఈ పదాన్ని నేర్చుకోండి : 'క్రూ'** (సాంకేతిక నిపుణులు)

వారు ఇంకా గ్రూపుగా ఉండగానే 'క్రూ' అనే పదానికి అర్థం ఏమిటో వారికి వివరించండి.

**క్రూ (సాంకేతిక సిబ్బంది): వీడియో లేదా ఫిల్మ్ ప్రాజెక్ట్ లో కలసి పనిచేసే వ్యక్తుల సమూహాన్ని 'క్రూ' (సాంకేతిక నిపుణులు) అని అంటారు. ఒక సాదారణ వీడియో 'క్రూ' వివిధ పాత్రలు పోషించే కొంత మంది వ్యకులతో కూడుకుని ఉంటుంది. (ఉదా: డైరెక్టర్, కెమేరా ఆపరేటర్, లైటింగ్, సౌండ్, లైట్ బాయ్స్, మేకప్ మొ...)**

## పిల్లల మాటలు 5 MINS

- పిల్లలతో చర్చ మొదలయ్యే ముందు వారిని ఈ క్రింది ప్రశ్నలు అడగండి. అలాగే వారికి మీరు ఏదన్నా టీమ్ లో పనిచేసిన సందర్భాన్ని వారితో పంచుకోండి.
- టీమ్ లో పనిచేయడం లో ఉన్న మంచి విషయం ఏమిటి?
- వీడియో ఫిల్మ్ 'క్రూ' లో ఉన్న వివిధ పాత్రలు ఏమిటి?

## బైబిల్ కమ్యూనికేట్ చేయండి 10 MINS

## బైబిల్ రీడింగ్ 5 MINS

**1 కొరింథీ 12: 12-20 : ఈ వాక్యభాగమును చదివి దాని గురించి చర్చించండి. మీరు దీనిని ఎన్నో విధాలుగా చెయ్యవచ్చు.**

- మీరు 1 కొరింథీ 12:12-20 వ అధ్యాయాలు చదువుతూ గ్రూపు లోని ప్రతి వ్యక్తికి ఒక్కో వాక్యాన్ని చదివే అవకాశం వచ్చే విధంగా బైబిలును పాస్ చెయ్యండి. మరలా చదివి ఒక్కో వాక్యాన్ని ఒక్కో వ్యక్తి ఎంత మృదువుగా చదవచ్చో గమనించండి.
- లేదా పిల్లలను 3 గ్రూపులుగా విభజించండి. ఒక్కో గ్రూపు శరీరంలోని ఒక్కో భాగాన్ని సూచిస్తుంది. "పాదము" (15 వ వచనం); "చెవి" (16,17 వ వచనం); "కన్ను "(17 వ వచనం). పిల్లలను మీ చుట్టూ దగ్గరగా చేర్చుకుని 12-13 వచనాలు చదవండి. మీరు 14 వ వచనం చదవగానే పిల్లలను తిరిగి వారి 3 గ్రూపుల్లోకి వెళ్ళమనండి. చదవడము, అడగడము కొనసాగిస్తూ 'పాదం ' గ్రూపు వారిని 15 వ వచనంలో ఏమి చెప్పబడిందో మరలా అడగండి. తర్వాత 'చెవి' గ్రూపు వారిని 16 వ వచనం ఏమి చెప్పబడిందో మరలా చెప్పమని అడగండి. 17 వ వచనం పూర్తయ్యేవరకు చదవడం కొనసాగిస్తూ 'చెవి', 'కన్ను' గ్రూపుల వారిని మీరు చదువుతుండగా నటించమనండి. మీరు 18 -20 వచనాలు చదువుతున్నప్పుడు వారందరినీ మరల మీ చుట్టూ గుమిగూడమనండి.
- **చర్చ** 5 ని

పిల్లలతో కూర్చొని ఈ క్రింది విషయాలు చర్చించండి.

- ఈ బైబిలు వాక్య భాగంలో మీకు బాగా నచ్చిన అంశం ఏమిటి?
- ఇంతకు ముందు ఆడిన కేటర్ పిల్లర్ (గొంగళి పురుగు) ఆట ఎలా ఉంది (లేదా ఇంతకు మునుపు బైబిలు అధ్యాయం చదివిన విధానం ఎలా ఉంది) ఇంతకు ముందు విన్న బైబిలు సందేశం?
- ఈ అధ్యాయం మన గురించి ఏమి చెబుతుంది?
- ఈ అధ్యాయం దేవుని గురించి ఏమి చెబుతుంది?

## మీడియా అన్వేషణ 20 ని

### స్టోరీ బోర్డ్ ను వివరించండి 5 ని

స్టోరీ బోర్డ్ మీరు తీయబోయే వీడియోను ప్రణాళిక చేసుకోవడానికి సహాయం చేస్తుంది. ఇది ఏదైన సీన్ లేదా ప్రోగ్రాం తీయాలనుకున్నప్పుడు దానికి కావలసిన ముఖ్యమైన అంశాలను మరియు షాట్ టు షాట్ గీచుకునే చిత్రాల సమాహారమే స్టోరీ బోర్డ్. కథలోని పాత్రలు పలికే సంభాషణలు కూడా స్టోరీ బోర్డ్ లోని భాగమే. స్టోరీ బోర్డ్ చూడడానికి కార్టూన్ స్ట్రిప్ లాగ ఉంటుంది. కాకపోతే కొంచెం పొడవు వుంటుంది. మీరు తీయబోయే ప్రతీ షాట్ కు ఫ్రేం ఉంటుంది.



[స్టోరీ బోర్డ్ రేఖా చిత్రం]

## ప్రాజెక్ట్ ను వివరించండి

5 ని

పిల్లలు ఇప్పుడు కిడ్స్ హాట్ ప్రాజెక్ట్ గ్రూపులో పనిచేయబోతున్నారు. పిల్లలు ఈ రోజు 'షోకేస్ ' (10 వ పాఠం లో చూడండి) లో ఇతరులకి చూపించడానికి ఒక చిన్న వీడియో (2-4 నిమిషాలు) చేయబోతున్నారని వారికి చెప్పండి. ఈ సెషన్ లో స్టోరీ బోర్డ్ ను ప్రణాళిక చేసుకుంటున్నాం. తర్వాత ఈ ఫిల్మును ప్రొజెక్ట్ చేసి, దానిని ఎడిట్ చేసిన తరువాత షోకేస్ లో మన తల్లితండ్రులకు, స్నేహితులకు చూపిస్తాము.

5 వ పాఠంలో "ది లాస్ట్ కాయిన్" వీడియో యొక్క స్టోరీ బోర్డ్ సంక్షిప్త చిత్రాలను చూసాము. ఈ రోజు మనము ఒక షార్ట్ ఫిల్మ్ కు స్టోరీ బోర్డ్ తయారుచేయబోతున్నాము. మీరు షార్ట్ ఫిల్మ్ కోసం ఏమైతే షాట్లు తీయాలను కుంటున్నారో అవి స్టోరీ బోర్డ్ లో పూర్తిచేసుకుంటారు.

గ్రూపుగా మీ ప్రాజెక్ట్ కోసం మీరు ఎంచుకున్న కథను చదువుకోవాలి. ఈ క్రింది విషయాలను దృష్టిలో పెట్టుకోవడం మర్చిపోవద్దు:

- ఇది ఎలాగు స్క్రిప్ట్ చేయబడుతుంది (మనుషులు ఏమంటారు)?
- ఏ విధమైన షాట్స్ మీరు ఉపయోగిస్తారు?
- మీరు ఎక్కడ ఫిల్మ్ చేయబోతున్నారు?

కెమేరా ఆపరేటరు, డైరెక్టరు, యాక్టర్లు ఎవరనేది నిర్ణయించుకోండి.

సాంకేతిక నిపుణులుగా మీరు కథను బాగా అవగాహన చేసుకోవడానికి ఎన్నో సార్లు దాన్ని చదవండి. ఒక్కో సాంకేతిక నిపుణుడు స్టోరీ బోర్డ్ /స్క్రిప్ట్ ను వారియొక్క కోణం లో చూడాలి. కెమేరా ఆపరేటర్లు, యాక్టర్లు, డైరెక్టరు, (లైట్ బాయ్ లు, లైటింగ్, సౌండ్).

## కథను ఎన్నుకోవడం

10 ని

కిడ్స్ హాట్ ప్రాజెక్ట్ గ్రూపువారిని క్రింది ఉన్న బైబిల్ కథను ఎన్నుకోమనండి. ఒక్కొక్కరికి ఒక్కో అంశం ఇవ్వండి. వారు ఎన్నుకున్న కథను వీడియో తీయడానికి వీలుగా కుదిరితే ఒక్కో గ్రూపుకి ఒక్కో బైబిల్ లేదా కథ ఉన్న కాపీని ఇవ్వండి.

- జక్కయ్య - లూకా 19: 1-10
- తప్పిపోయిన కుమారుడు - లూకా 15: 11-31
- గ్రుడ్డి వాడైన బర్తిమయి - మార్కు 10: 46-52
- సిలోయము కోనేరు - యోహాను 9: 1-11
- మంచి సమరయుడు - లూకా 10: 25-37

యేసు తుఫానును నిమ్మళపర్చడం - మత్తయి 8: 23-27

*టీచరుగా, పిల్లలు వీడియో తీయడానికి వీలుగా ఉండే ఇతర కథలను మీరు కూ డా పొందుపర్చవచ్చు*

| నైపుణ్య ప్రదర్శన 25 ని |
|---|

**కిడ్స్ హబ్ ప్రాజెక్ట్ గ్రూపు సమయం**

పిల్లలను వారు గ్రూపుగా పనిచేసి వారికి కేటాయించిన కథను స్టోరీ బోర్డ్ గా చేయడానికి ప్రణాళిక రూపొందించుకున్న తరవాత ఈ ప్రశ్నల కు సమాధానం చెప్పి అప్పుడు సాంకేతిక నిపుణుల పాత్రలు నిర్ణయించుకోమనండి. (పైన తెలిపిన విధంగా).

పిల్లలందరినీ ఈ ప్రక్రియను దోహదం చేయడానికి ప్రోత్సహించండి.

| సమీక్ష 10 ని |
|---|

**పిల్లల ప్రార్థన**

పిల్లలను వారి గ్రూపులో ఉండి ప్రార్థన చేసుకోమనండి. వారి ప్రాజెక్ట్ పూర్తయి, వారు తీస్తున్న కథకు సరైన అర్థం చూపించగలగడానికి, చూస్తున్న వారు దాని అర్థం తెలుసులోగలగడానికి పిల్లలకు కావలసిన జ్ఞానాన్ని ఇవ్వమని దేవున్ని అడగండి.

**రివ్యూ (సమీక్ష) ప్రశ్నలు**

- పిల్లలతో దగ్గరగా కూర్చొని ఈ రోజునుంచి ఈ కాన్సెప్ట్స్ చర్చించడానికి వారికి దగ్గరగా కూర్చోనండి
- సాంకేతిక నిపుణులు / టీమ్ ఎందుకు ముఖ్యము?

పిల్లలు వారి స్టోరీ బోర్డ్ ను ఎలా ప్రదర్శించబోతున్నారో మరియు వారు బైబిలు కథను ఎలా తెరకెక్కించబోతున్నారో సంక్షిప్తంగా వివరించమనండి.

**కిడ్స్ చాలెంజ్**

పిల్లలను వారు ఏ టీమ్ కు చెందిన వారో తెలుసుకోమనండి. ఈ వారపు చాలెంజ్ ఏమిటంటే వారు వారి టీమ్ లో మంచి సభ్యుడు ఎలా కాగలడో తెలుసుకోవడం.

**ముగింపు**

పిల్లలను వారు ఎన్నో యాక్టివిటీస్ లో భాగస్తులైనందుకు వారికి ధన్యవాదాలు తెలపండి. ఇంకా మీకు సమయం ఉన్నట్లైతే ఏదైన సరదా గేమ్ తో ఈ పాఠాన్ని ముగించండి.

8వ పాఠం

# బేసిక్ ఎడిటింగ్

సమయం: 60 – 90 ని

**బైబిలు పఠనం మరియు సందేశం**

**లూకా 15 : 8-10 - దేవుడు తన సొంత కుమారుని మనలను పాపము నుండి విమోచించడానికి ఈ లోకమునకు పంపెను. (పిల్లలు 5 వ పాఠం నుంచి దీనిని తెలుసుకోవచ్చు).**

**ప్రధాన ఉద్దేశం**

- ఈ పాఠం పూర్తే య్యేసరికి పిల్లలు ప్రాధమిక షాట్లను ఎలా కట్ చెయ్యి చ్చో, సాధారణ ఎడిటింగ్ ఎలా చెయ్యొచ్చో తెలుసుకుంటారు.
- వివిధ షాట్లను ఎలా ఎడిట్ చెయ్యొచ్చో తెలుసుకుంటారు.

**కీలక పదాలు**

**రియల్ టైం**

**ఎడిట్**

**సిద్ధపాటు**

- పిల్లలు రాక మునుపే మీరు పాఠంలోని సారాంశాన్ని బాగా తెలుసుకోండి.
- 'ది లాస్ట్ కాయిన్ ' కిడ్స్ హబ్ ప్రాజెక్ట్ వీడియో నుండి 2 వెర్షన్లు **వేరే వేరే సంగీతంతో కనీసం ఒక షాట్ ను ఎడిట్ చేయండి.**

**కావలసిన పరికరాలు**

ప్రొజెక్టరు లేదా టీవి మానిటర్, కంప్యూటర్, వర్క్ బుక్ మరియు పెన్సిల్ (ఒక్కొకరికి ఒకటి) చాక్ బోర్డ్,(చిత్రాలను గీయడానికి) , బైబిల్, కంప్యూటర్/లేదా ఎడిటింగ్ వీడియోను ప్రదర్శించడానికి ఎడిటింగ్ ప్రోగ్రాం, 5 వ పాఠం నుండి కిడ్స్ హబ్ ప్రాజెక్ట్ గ్రూపులోని వీడియో లోని 'ది లాస్ట్ కాయిన్ ' (ఎడిట్ చేసింది)

## పాఠ్య ప్రణాళిక

**ఊహలు రేకెత్తించడం 15 ని**

## పిల్లలకు స్వాగతం

పిల్లల కోసం ఏదన్న వామప్ యాక్టివిటీ ని కాని సరదా గేమ్ ని కాని అపెండిక్స్ నుండి ఎన్నుకుని వారికి స్వాగతం పలకండి.

## వామప్ గేమ్ (వెనుక భాగం లో గీయడం) (సమయం 5 ని) 6 ని

ఈ గేమ్ లో పాల్గొనేవారిని గ్రూపుకి 10 మంది చొప్పున లైనులో నిలబడమనండి. ఒక సాధారణ చిత్రాన్ని లైనులో ఆఖరున నిలబడిన వ్యక్తికి చూపించండి (ఉదా: త్రికోణం, స్టార్ (నక్షత్రం) మబ్బు). మీరు 'గో' అని చెప్పగానే లైనులో ఆఖరున ఉన్న వ్యక్తిని వారి ముందు ఉన్న వ్యక్తి వీపు పై వారు చెప్పిన గుర్తును సరైన ఆకారంలో వారి వేలితో గీయమనండి. వారు రెండు సార్లు మాత్రమే గీయాలి. తర్వాత ఆ వ్యక్తి వారి ముందు ఉన్న వ్యక్తి వీపుపై దానిని గీస్తూ మొదట నిలబడిన వక్తి వీపుపై గీసే వరకు కొనసాగించండి. ఏ గ్రూపు వారైతే సరైన ఆకారమును ముందు నిలబడిన వ్యక్తి వరకు గీస్తారో వారే విజేతలు.

ఈ గేమ్ ను మొదటి సారి ఆడిన తరువాత వారిని ఈ ప్రశ్నలు అడగండి:

- సందేశం ఎక్కడ ఆగి, మారింది? ఎందుకు?
- ఈ సందేశం మీకు క్లిష్టమైనదిగా అనిపించిందా?
- మీరు దీనిని ఇంకా మంచిగా ఎలా చెయ్యొచ్చు?

ఈ గేమ్ ను మరలా ఆడి ఈ సారి వేరే గుర్తును (సందేశం) వాడండి.

## పిల్లల మాటలు 6 ని

పిల్లలను గ్రూపుగా మీకు దగ్గరగా కొర్చోమనండి. మీ జీవితంలో మీకు నిజంగా ఉత్తేజం కలిగించిన సందర్భం వారితో పంచుకోండి. పిల్లలను వారి జీవితంలో జరిగిన 3 ముఖ్యమైన ఘట్టములను చెప్పమనండి. పిల్లలతో చర్చను మొదలుపెట్టండి.

- మీ జీవితంలో ఏవైన ఘటనలు మీరు ముందుకు దాటిపోవాలనుకునేవి ఉన్నాయా?
- మీ జీవితంలో నుంచి ఏమైనా ఎడిట్ చెయ్యాలని (తొలగించాలని) అనుకుంటున్నారా?

## పదాన్ని నేర్చుకోండి : రియల్ టైం (అసలు సమయం) మరియు ఎడిట్ (సరిచేయు) 3 ని

**అసలు సమయం: సమయం మనం అనుభవించేది. సినిమాల్లోను, టివి ప్రోగ్రాం లోను చూపించే సన్నివేశాలు ఎక్కువ శాతం అసలు సమయం నుంచి తక్కువ నిడివి గలవిగా ఎడిట్ చేయబడినవే.**

**ఎడిట్ (సరిచేయు): స్క్రిప్ట్ చేసుకున్న దాని నుంచి వీడియో ఫైనల్ ప్రోగ్రాం కు కావలసిన దానిని సరైన పద్దతిలో పెట్టేదే ఎడిటింగ్. డిజిటల్ ఎడిటింగ్, డిజిటల్ ఎడిటింగ్ సాఫ్ట్ వేర్ ను ఉపయోగించి కంప్యూటర్ లో చేస్తారు.**

బైబిల్ని కమ్యూనికేట్ చేయండి 10 ని

**బైబిల్ పఠనం** **5 ని**

**లూకా 15 : 8-10: 5 వ పాఠం నుండి మీరు చూసిన 'ది లాస్ట్ కాయిన్ ' కథను ఎవరైన వాలంటీర్ ను చదవమనండి.**

5 వ పాఠం నుండి కిడ్స్ హబ్ ప్రాజెక్ట్ లోని 'ది లాస్ట్ కాయిన్ ' వీడియో ను వీక్షించండి.

**చర్చ** **5 ని**

పిల్లలను పార్ట్నర్ తో కూర్చొని ఈ క్రింది ప్రశ్నలు గురించి మాట్లాడుకోమనండి.

- దేవుడు ఈ లోకమునకు ఎందుకు వచ్చాడనుకుంటున్నారు?
- ఆయన మనుష్యులను వెదుక్కుంటూ ఎందుకు వచ్చారు?

మనుష్యులను కనుగొనడానికి దేవుడు ఏమి చేసాడు?

పిల్లలను మరలా పెద్ద గుంపుగా కూడుకుని వారి సమాధానాలు ఇతరులతో పంచుకోమనండి.

*దేవునికి మనమందరము ఎంత విలువైనవారమో అని యేసుని గురించి మాట్లాడుకోండి. మనము ఎంత చిన్న వారమని కాదు కాని, ఆయన మనలను కనుగొని రక్షించడానికి వచ్చాడు. మన పాపముల కొరకు ఆయన సిలువపై చనిపోయిన విషయాన్ని వారికి వివరించండి. దేవుడు తన కుమారుని ఇది చేయడానికి పంపి ఎలా మనము సదాకాలము ఆయన కుమారులుగా ఉండాలనుకున్నాడో వారికి చెప్పండి. ఈ విధంగా దేవుడు మనలను వెదుక్కుంటూ వచ్చాడు.*

**మీడియా అన్వేషణ** **25 ని**

**చర్చ (సమయం 5-10 ని)** **5 ని**

- పిల్లలతో చర్చ మొదలుపెట్టే ముందు ఈ ప్రశ్నలు అడగండి.
- సినిమా పూర్తయిన తరువాత ఎందుకు ఎడిటింగ్ చేయాలి?
- ఎడిటింగ్ అంటే ఏమిటి? (ఒక వీడియో లోని అనవసర సీన్లను తొలగించి, సరైన పద్ధతిలో ఏర్పాటు చేసి, అనవసర సీన్లను కట్ చేసి, సినిమాలోని సంగీతంతో అనుసంధానం చేయడం మొ)

ఎవరు సినిమాను చూసారో అడగండి? అది అసలు సమయం కాదని గమనించారా? (అసలు సమయం వివరించండి: ఏదన్నా కథ నిజ జీవితం లో 1 సంవత్సరం పట్టేది సినిమాలో 15 నిమిషాలలో అయిపోతుంది)

**చూడండి: కిడ్స్ హబ్ ప్రాజెక్ట్ గ్రూప్ 'ది లాస్ట్ కాయిన్ ' వీడియోలు (సమయం 20-30 ని)** **20 ని**

ఇప్పుడు వారు తీసిన వీడియోలను ఎలా విమర్శించాలో నేర్చుకొనే సమయం.పిల్లలను వారు తీసిన ఒక ' ది లాస్ట్ కాయిన్ ' ను చూడమని చెప్పి, ఇప్పుడు వారు సినిమా విమర్శకులని చెప్పి ఏ షాట్ సమర్థవంతంగా ఉందో ఏది లేదో అని నిర్ణయించమనండి.

- ఏదన్నా షాట్ యొక్క నిడివి ఎక్కువగా ఉందా?

- ఏదన్నా  షాట్ మరీ ఎక్కువగా కట్ చేయబడిందా?
- కథ స్పష్టంగా అర్థం అవుతుందా?

వీడియో లో సంగీతం ఎలా ఉపయోగించారో చర్చించుకోండి. వివిధ రకములైన సంగీత శైలులు వీడియోలోని మూడ్ ను ఎలా మారుస్తుందో చర్చించుకోండి. అదే 'ది లాస్ట్ కాయిన్ ' వీడియో 2 వివిధ సంగీత నేపధ్యం కలిగినవి చూపించండి. సంగీతం వీడియోలోని అనుభూతిని ఎలా మారుస్తుందో చర్చించుకోండి.

## స్కిల్ల్స్ అప్లయి చేయండి 20 ని

### ఎడిటింగ్ ప్రక్రియను గమనించండి 20 ని

పిల్లలకు వారు తీసిన 'ది లాస్ట్ కాయిన్ ' ఫూటేజ్ ఎలా ఎడిట్ చేయబడిందో చూపించండి.

పిల్లలు చూడగలగడానికి ఒక చిన్న ఎడిటింగ్ ప్రోగ్రాం కలిగిన కంప్యూటర్ను ఏర్పాటు చెయ్యండి. 'ది లోస్ట్ కాయిన్ 'కథలోని ఎడిట్ చేయని ఫూటేజ్ భాగాన్ని మొత్తం ఆ ప్రోగ్రాంలో లోడ్ చేయండి. మీరు ఎడిటింగ్ చేయడాన్ని అందరు చూడడానికి వీలుగా కంప్యుటర్ కు ఒక డేటా ప్రాజెక్టర్ను అనుసంధానించండి. పిల్లలకు ఎలా ఎడిట్ చేయాలో చూపించండి. అన్ని ఫూటేజ్ లను షాట్స్ గా కటింగ్ చేయడం మొదలుపెట్టండి. అప్పుడు ఒక్కో షాట్ యొక్క నిడివి ఎంత ఉండాలో నిర్ణయించుకొని దాన్ని క్రమంలో పెట్టండి. అప్పుడు పిల్లలు అసలు వీడియో ఫూటేజ్ లో ఎలా ఎడిట్ చేయాలో నిర్ణయించుకుంటారు.

మీరు షాట్ లను క్రమంలో పెట్టుకుంటూ, వీడియో ను చూస్తూ వీడియో మొదటి షాట్ వరకు వెళ్ళాలి.

## రివ్యూ (సమీక్ష) 10 ని

### పిల్లల ప్రార్థన

పిల్లలను గుంపుగా కూర్చొని ప్రార్థించమనండి. వారి ప్రాజెక్ట్ కొరకు వారికి కావలసిన జ్ఞానాన్ని ఇవ్వమని దేవున్ని అడగండి.

### రివ్యూ (సమీక్ష)  ప్రశ్నలు

వారు గుంపుగానే ఉండి ఈ క్రింది వాటిని చర్చించుకోమనండి:

- ఎడిటింగ్ అనే ప్రక్రియ ఎందుకు అంత ముఖ్యమైనది?

## కిడ్స్ చాలెంజ్

పిల్లలను వారికి ఉన్నటువంటి చెడు అలవాట్లను వారి జీవితంలోనుంచి ఎలా తొలగించుకోవాలనుకుంటున్నారో ఆలోచించుకోమనండి. దీని గురించి వారు ఏమి చెయ్యోచ్చు?

## ముగింపు

పిల్లలు ఎన్నో యాక్టివిటీస్ లో భాగస్తులైనందుకు వారికి ధన్యవాదాలు తెలపండి. ఇంకా మీకు సమయం ఉన్నట్లైతే ఏదైనా సరదా గేమ్ తో ఈ పాఠాన్ని ముగించండి.

9 వ పాఠం

# కిడ్స్ హబ్ ప్రాజెక్ట్

సమయం: 3 గంటలు

**బైబిలు పఠనం మరియు సందేశం**

జక్కయ్య - లూకా 19: 1-10

తప్పిపోయిన కుమారుడు - లూకా 15: 11-31

గ్రుడ్డి వాడైన బర్తిమయి - మార్కు 10: 46-52

సిలోయము కోనేరు - యోహాను 9: 1-11

మంచి సమరయుడు - లూకా 10: 25-37

యేసు తుఫానును నిమ్మళపర్చడం - మత్తయి 8: 23-27

**ప్రధాన ఉద్దేశం**

- ఈ పాఠం పూర్తయ్యేసరికి వారు 7 వ పాఠంలో ఏది స్టోరీ బోర్డ్ చేసారో దానిని ఫిల్మ్ చేయగలుగుతారు.
- అలానే వారు సాంకేతిక నిపుణులుగా కలసి పనిచేసిన వివిధ పాత్రలు పోషించిన అనుభవాన్ని నేర్చుకుంటారు.

**సిద్ధపాటు**

- పిల్లలు రాక మునుపే మీరు పాఠంలోని సారాంశాన్ని బాగా తెలుసుకోండి.

**కావలసిన పరికరాలు**

కెమేరా, గీచిన చిత్రాలు, ప్రొజెక్టర్ లేదా టివి మానిటర్, కంప్యూటర్, వర్క్ బుక్ మరియు పెన్సిల్,(ఒక్కొక్కరికి ఒక్కోటి) చాక్ బోర్డ్, (చిత్రాలు గీయడానికి), బైబిల్స్..

## పాఠ్య ప్రణాళిక

**ఊహలు రేకెత్తించండి 15MINS**

### పిల్లలకు స్వాగతం 5 MINS

పిల్లల కోసం ఏదన్న వామప్ యాక్టివిటీ ని కానీ సరదా గేమ్ ని కాని అపెండిక్స్ నుండి ఎన్నుకుని వారికి స్వాగతం పలకండి. పిల్లలను వారు ఇంతకు ముందు పాఠంలో నుంచి వారు ఆడిన ఏదన్నా గేమ్ ను మరలా ఆడుకోమనండి లేదా వారు ఇష్టంగా ఆడుకునే ఏదన్న గేమ్ ను మిగతా గ్రూపువారికి నేర్పమనండి.

### పిల్లల మాటలు 10 MINS

పిల్లలను గుంపుగా మీకు దగ్గరగా కూర్చోమనండి. మీకు జరిగిన ఏదన్నా ఉత్తేజకరమైన సంఘటన వారితో పంచుకోండి. వారి జీవితంలో జరిగిన ఏదన్నా 3 గుర్తుంచుకోదగ్గ సంఘటనలు పంచుకోమనండి. పిల్లలతో చర్చను ప్రారంభించండి.

- మీ జీవితంలో ఏమన్నా సంఘటనలు మీరు దాటుకుని వచ్చెయ్యాలనుకున్నారా?
- మీ జీవితంలో నుంచి ఏమి తొలగించాలనుకుంటున్నారు?

**బైబిల్ని కమ్యూనికేట్ చేయండి 10 MINS**

### పిల్లల ప్రార్థన 5 MINS

పిల్లలను కిడ్స్ హట్ ప్రాజెక్ట్ గ్రూపుగా కూర్చోమనండి. వారు ఎన్నుకున్న బైబిలు కథను తెరకెక్కించడానికి ప్రార్థించమని ప్రోత్సహించండి. బైబిలులోని నిజమైన వాక్యాన్ని వారు ఖచ్చితంగా ప్రదర్శన చేయగలగడానికి సహాయము చేయమని ప్రార్థించమనండి. వీరి వీడియోలను వీక్షించే వారు, వారు విని, చూచి అందులోని సందేశానికి స్పందించాలని ప్రార్థించండి.

ఒకసారి ఇది పూర్తిచేయగానే దీనిని చేయడానికి గల ప్రాదాన్యతను వారికి వివరించండి - దేవుని వాక్యానికి రూపకల్పన చేయడం. వారు ఎంచుకున్న కథను వారు అనుకున్న రీతీగా, వారి స్టోరీ బోర్డ్ బైబిల్ స్క్రిప్ట్ కు సరితూగేలా మరలా ఒకసారి ఆ కథను చదువుకోమని చెప్పండి.

### బైబిల్ రీడింగ్ 5 MINS

- జక్కయ్య - లూకా 19: 1-10
- తప్పిపోయిన కుమారుడు - లూకా 15: 11-31
- గ్రుడ్డి వాడైన బర్తిమయి - మార్కు 10: 46-52
- సిలోయము కోనేరు - యోహాను 9: 1-11
- మంచి సమరయుడు - లూకా 10: 25-37
- యేసు తుఫానును నిమ్మళపర్చడం - మత్తయి 8: 23-27

**మీడియా అన్వేషణ 2 MINS**

### సినిమా తీసే ప్రక్రియను వివరించండి 2 MINS

కిడ్స్ హట్ ప్రాజెక్ట్ గ్రూప్స్ షోకేస్ కొరకు వారు ఈ రోజు వారు ఎన్నుకున్న బైబిల్ స్టోరీని తెరకెక్కించబోతున్నారని చెప్పండి.

7 వ పాఠం లో స్టోరీ బోర్డ్ ను వారు పూర్తి చేసి ఉంటారు.

సినిమా తీసే ప్రక్రియలో వారి పాత్రలు ఏమిటో వారు తెలుసుకోవాలి (డైరక్టర్, కెమేరా ఆపరేటర్, యాక్టర్)

ఈ రోజు వారికి సినిమా తీయడానికి, కొంతవరకు ఎడిటింగ్ చేసుకోవడానికి సమయం ఉంటుందని వివరించండి.

## స్కిల్స్ అప్లయి చేయండి 120 MINS

### యాక్షన్ : చిన్న కథలను తెరకెక్కించడం

వారు ఎన్నుకున్న బైబిలు కథను తెరకెక్కించడానికి ఒక్కో గ్రూపుని బయటకు పంపించండి. వీడియో తీయడానికి వైడ్, మీడియం, హెడ్ అండ్ షోల్డర్స్ మరియు క్లోజప్ షాట్ లను వారికి గుర్తుచేయండి. వారు ఇంకా ఏదన్న అదనపు షాట్ లు (తొలగించ దగినవి) తీయగలరేమో చూడండి. దీని గురించి వారికి వివరించకుండా వారి సొంత ఆలోచనతో తీయగలరేమో చూడండి. ఎట్లాగైనా ఎడిటింగ్ సమయంలో అదనపు షాట్ లు తొలగించుకోవచ్చు కాబట్టి ఇబ్బంది లేదు.

*టీచరుగా మీరు ఆ రోజు భాగం పూర్తయ్యాక కెమేరాలను సేకరించి కథలోని ఫూటేజ్ లను షోకేస్ లో చూపించడానికి వీలుగా దానిని ఎడిట్ చేసుకోవాలి. ఇది కొంత సమయం తీసుకోవచ్చు కాబట్టి మీరు సిద్ధపాటు కలిగి ఎవరినైన సహాయము అడగవచ్చు.*

## రివ్యూ (సమీక్ష) 10 MINS

### పిల్లల ప్రార్థన

పిల్లలను ఒక పెద్ద గ్రూపుగా కూర్చోమనండి. కిడ్స్ హబ్స్ మీడియా ట్రయినింగ్ అంతటా ఏమి జరిగిందో దాని గురించి దేవునికి ధన్యవాదములు తెలుపమనండి.

### రివ్యూ (సమీక్ష) ప్రశ్నలు

వారితో ఈ క్రింది సమస్యలను గూర్చి చర్చించండి:

- సినిమా తీసే ప్రక్రియ పట్ల వారు సంతోషముగా ఉన్నారా?
- వారు చేసిన దాని గురించి వారు సంతోషముగా ఉన్నారా?
- వారికి ఏది కష్టంగా అనిపించింది?
- వారు తీసిన సినిమాను షోకేస్ లో ప్రదర్శించేందుకు ఏ విషయమై సంతోషముగా ఉన్నారు?

### ముగింపు

పిల్లలను వారు ఎన్నో యాక్టివిటీస్ లో భాగస్తులైనందుకు వారికి ధన్యవాదాలు తెలపండి. ఇంకా మీకు సమయం ఉన్నట్లైతే ఏదైనా సరదా గేమ్ తో ఈ పాఠాన్ని ముగించండి.

**10 వ పాఠం**

# షోకేస్ (ప్రదర్శన)

సమయం: 60-90 ని *

** పిల్లలతో రిహార్సల్ చేయడానికి, ప్రదర్శన ఏర్పాటుకు, వీడియోలు ఎడిట్ చేసుకోవడానికి, ప్రదర్శన కొనసాగించడానికి, కావలసిన సమయం మీరే నిర్ణయించండి.*

## ప్రధాన ఆలోచన

- కిడ్స్ హబ్స్ మీడియా ట్రయినింగ్ లో పాల్గొన్న పిల్లలు చేసిన క్రియలు మరియు వారు తీసిన సినిమాను వీక్షించడానికి వారి తల్లితండ్రులను, స్నేహితులను, ఆహ్వానించడానికి ఈ షోకేస్ ఒక వేదిక.
- పిల్లలు ఈ ఈవెంట్ మొత్తం లో వారు ఏమి నేర్చుకున్నారో వారి కుటుంబానికి, స్నేహితులకు చెబుతారు.
- ఇక్కడ ప్రదర్శించబోయే వారు తీసిన షార్ట్ ఫిలింస్ గురించి వివరణ (సంగ్రహముగా) వారికి చెప్పవచ్చు.

## సిద్ధపాటు

- సిద్ధముగా ఉన్న అన్ని కిడ్స్ హబ్స్ ప్రాజెక్ట్ గ్రూపుల వారు తీసిన వీడియోలను ఎడిట్ చేసుకోవాలి.
- అందరి కుటుంబము, స్నేహితులను ఆహ్వానించామని నిర్ధారణ కండి.
- మీరు ప్రదర్శన ఎక్కడ చేయాలనుకుంటున్నారో ఆ చోటుని సిద్ధం చేసుకోండి (డెకరేషన్, కూర్చోవడానికి స్థలం, స్పీకరు (తగిన సమయం అనుకుంటే దేవుని వాక్య సందేశం ఇవ్వడానికి వీలుగా), భోజనం (తగినది అనుకుంటే) మొ.

## కావలసిన పరికరాలు

కెమేరా, ప్రాజెక్టరు లేదా టీవి మానిటర్, కంప్యూటర్, మాట్లాడడానికి/ ఉపన్యాసం ఇవ్వడానికి తగిన వీడియోలను డౌన్ లోడ్ చేసుకోండి , ప్రదర్శించబోయే సినిమాలు ఎడిట్ చేయబడ్డాయని నిర్ధారణకు వచ్చి, అలంకరణ మరియు లైటింగ్, అల్పాహారం/ భోజనం (తగినది అనుకుంటే).

**ప్రదర్శనకు ముందు: రూము అలంకరణ మరియు ప్రోగ్రాం ఆర్గనైజింగ్**

**ప్రదర్శనకు తయారు కావడం**

ఈ **ప్రదర్శన** ఏ రూంలో అయితే చేయబడుతుందో ఆ రూమ్ ను పిల్లలతో కలసి అలంకరించండి

కొద్ది మంది పిల్లలను **ప్రదర్శన** జరిగే ఈవెంట్ లో మాట్లాడమనండి. ఈ పిల్లలు పెద్ద సంఖ్యలో ఉండే ప్రేక్షకుల ముందు మాట్లాడగలనని నమ్మకముగా ఉండాలి. పిల్లలు ఏ విషయమై మాట్లాడాలి అనేది ఈ క్రింద కొన్ని సూచనలు ఇవ్వబడ్డాయి.

- సూత్రదారుడు (ప్రదర్శనలో ఏమి జరగబోతుందో పరిచయం చేసి ప్రకటించాలి)
- మనము ఏమి నేర్చుకున్నాము
- ఎదుర్కున్న కొన్ని క్లిష్టమైనవి
- తర్వాత ఏమిటి? (ఉదా: ముందుముందు వారు గ్రూపుగా తీయబోయే వీడియో ప్రాజెక్ట్ ల ఆలోచన )
- ప్రార్థన
- బైబిల్ రీడింగ్

*ఇక్కడ వారు ఏమి చేయాలో అని సందిగ్ధం లో ఉన్నట్లైతే వారికి మీరు సహాయము చేయవచ్చు.*

**ఏర్పాటు**

రూము లేదా స్థలము అలంకరణ పూర్తయ్యాక వీడియో ప్రదర్శనకు కావలసిన పరికరాలు ఏర్పాటు అయ్యాయని నిర్ధారణకు రండి. వీడియోలన్నీ ఎడిట్ చేయబడి, సేవ్ చేసి ప్రదర్శనకు సిద్ధంగా ఉన్నయో లేదో చూసుకోండి. మీరు పవర్ పాయింట్ లో సిద్ధహస్తులైతే ప్రదర్శనకు సిద్దంగా ఉన్న బైబిలు కథలన్నీ ఒక పేజిలో పొందుపరచుకోండి.

**ప్రదర్శన**

**ప్రదర్శన నమూనా ప్రోగ్రాం**

- **ప్రారంభ ప్రార్థన - మీరు తర్ఫీదు చేసిన పిల్లల గురించి తెలిసిన ఎవరైనా సేవకుడుగాని, పాస్టరు లేదా ఒక నాయకుడిని గాని మీరు అడగవచ్చు)**
- **పాట**
- **ఫోటో వీడియో (ట్రయినింగ్ సమయం లో తీసిన ఫోటోలతో చిన్న వీడియో ప్రదర్శన)**
- 'ది లాస్ట్ కాయిన్ ' కథ పరిచయం (పిల్లలు)
- **లోస్ట్ కాయిన్ వీడియో (కుదిరితే 5 వ పాఠం మరియు 7 వ పాఠం నుంచి ఒక వీడియో)**

- **కిడ్స్ హబ్ ప్రాజెక్ట్ వీడియోస్ (ఒక్కో గ్రూపు నుంచి పిల్లలు వారు తీసిన వీడియోలను పరిచయం చేసి దానిని వివరించడం.**
- ఇద్దరు పిల్లలు వారు ఏమి నేర్చుకున్నారో వారి అనుభవాన్ని పంచుకోవాలి
- **దేవుని సందేశం**
- **సర్టిఫికేట్ పంపిణి (పిల్లలు కిడ్స్ హబ్ ప్రాజెక్ట్ ట్రయినింగ్ పూర్తిచేసినందుకు గాను)**
- **ఆఖరు వీడియో** (*ఇది [www.kidshubtv.com](http://www.kidshubtv.com) లేదా [www.max7.org](http://www.max7.org) నుండి బైబిలు యానిమేషన్ లేదా కిడ్స్ హబ్ ప్రాజెక్ట్ గ్రూపు వీడియో*)
- **ముగింపు ప్రార్థన**

# అపెండిక్స్

| గ్రూపుకి ఉత్సాహాన్నిచ్చేవి, మరియు ఆటలు | |
|---|---|
| అద్దం | జతలుగా ఉండి , ఒకరు అద్దం లాగ నటిస్తారు . ఉదా: ఈ రోజు ఉదయాన్నే లేచి మేకప్ వేసుకుంటున్నట్టు |
| మీ పేరును వ్రాయండి | చేతి వేలితో, మోచేతితో, పాదముతో |
| హాట్ పొటాటొ | సర్కిల్ చుట్టూ యాక్షన్ చేస్తూ తిరగడం, ఎదుటి వారి ఊహకి తగ్గట్టుగా స్థానం మారడం. |
| హలో – హాయ్ | 'హలో' అని అంటే ప్రతిస్పందన 'హాయ్' (ఫోను లాగ చెవికి పెట్టుకోవాలి). |
| ది షూ లేసెస్ | జతలుగా ఉండి, ఒకరి షూ లేస్ లు కట్టడం, ఒక్కోరు ఒక చేతినే వాడుతూ. |
| బనాన సాంగ్ (అరటిపండు పాట) | సాహిత్యం (యాక్షన్ తో కూడిన). ప్రతీసారి పాటను పాడు/శ్లోకం యాక్షన్ ను మారుస్తూ వుండండి.<br>లోకం లోని అరటి పండ్లు (బనానాస్) ఏకం కమ్మని!<br>దెన్ యు పీల్ బనాన, పీల్ పీల్ బనాన , దెన్ యు పీల్ బనాన , పీల్ పీల్ బనాన....<br>దెన్ యు స్లైస్ బనాన, స్లైస్ స్లైస్ బనాన, దెన్ యు స్లైస్ బనాన, స్లైస్ స్లైస్ బనాన...<br>**పీల్ (రైట్ ఆర్మ్ ఆర్క్స్ డౌన్ దెన్ లెఫ్ట్ ఆర్మ్)**<br>**స్లైస్ (జాజ్ హేండ్స్, నీస్ క్రోస్ )**<br>**మాష్ (బీట్ ఫిస్ట్స్)**<br>**ఫ్రై (ఇండొనేసియ - మిమిక్ స్టిర్ ఫ్రై విత్ హేండ్స్)**<br>**షేక్ (ఉక్రైన్ - మిమిక్ షేకింగ్ ఎ మిల్క్ షేక్ ఓర్ కోక్టైల్)**<br>**ఈట్ ( హేండ్స్ అప్ హై మోషన్ ఇంటూ మౌత్ -ఆల్టెర్నేట్ సైడ్స్)**<br>**గో బనానాస్ (క్రేజి - సెస్)!!** |
| హేంగ్ ఎబౌట్ ! | హేంగ్ ఎబౌట్, థంబ్స్ ఔట్, రిస్ట్స్ టుగేదర్, ఎల్బోస్ టుగేదర్, నీస్, టోస్, బోటం ఔట్, హెడ్ బేక్, టంగ్ ఔట్. |
| డం డం డీ-డం | డం,డం డీ డం (వన్ హేండ్ స్క్వీజ్ నోస్,అదర్ హేండ్ క్రోస్ ఓవర్ హోల్డ్ ఆల్టర్నేట్ ఇయర్) ...<br>డం, డం డీ డ డం (గెట్ ఫాస్టర్ అండ్ హార్డర్ - ఇండోనేసియ )<br>ఫ్రం యుక్రైన్, ఇన్ సర్కిల్ స్లాప్పింగ్ నీస్ ఆఫ్ సెల్ఫ్ అండ్ పెర్సన్ నెక్స్ట టు యు . |

| | |
|---|---|
| దిస్ అండ్ దట్ | లీడరు కొన్ని యాక్షన్లు వరుసగా ఇది చెప్తూ చేయాలి ' దిస్, దిస్, దిస్, దిస్, దట్...'<br>(పిల్లలు మీరు 'దిస్' చెప్పినప్పుడు కాపి చేస్తారు, 'దట్' చెప్పినప్పుడు కాదు. ( "సైమన్ సేస్" గేమ్ లాంటిది) |
| మోలిక్యూల్స్ ఇన్ మోషన్ | అటూ ఇటూ తిరగండి కానీ ఒకరికొకరు గుద్దుకోకూడదు: ఈదండి, దూకండి, ప్రక్కకు కదలండి, ఎండ్రకాయలా పరుగెత్తండి (ఎంత వరకు వెళ్ళాలో లీడర్ చెప్తాడు) |
| మెక్సికన్ కరాటె | జతలుగా ఉండి , 1-2-3 'గో' అని చెప్పగానే - ఒక్కో వ్యక్తి వీలైనన్ని వేళ్లని బయటకు పెట్టి -ఎవరైతే చేతి వేళ్ళను ఎదుటి వారి చేతులపై పెడతారో వారు విజేతలు . |
| పేపర్, సిజర్, రాక్ | జతలుగా గాని టీమ్ గా గాని ఆడండి. పేపర్ (చేతిని ఫ్లాట్ గా), రాక్ (చేతిని పిడికిలి గా), సిజర్స్ ( చూపుడు వేలు, మధ్య వేలు కత్తెర కు ఉన్న బ్లేడ్ లాగ) పెట్టాలి. 3 కలసి ఒక జతగా ఏర్పడి వారికి కావలసినది ఎన్నుకోవాలి. రాక్ సిజర్ ను తలపడాలి, సిజర్ పేపర్ ను తలపడాలి, పేపర్ రాక్ ను తలపడాలి. ఒక జతగా ఆడేవాళ్ళు టీమ్. ఈ ఆటలో ఒక టీమ్ వారు పరుగెత్తాలి, ఇంకో టీమ్ వారు వారిని పట్టుకోవడానికి ప్రయత్నించి తర్వాత టిప్ చేయాలి. గెలిచిన వారు ఓడిన వారిని చేజ్ చెయ్యాలి.<br>ఇంకా టీమ్ లో ఎవరూ మిగిలకపోయినా, లేదా లీడరు ఆపమని చెప్పినా ఈ గేమ్ ముగుస్తుంది. |
| స్లో మోషన్ - రియల్లీ ఫాస్ట్ | షేక్ హై - షైక్ స్లో - ఫ్రీజ్ ! |
| హ్యూమన్ మెషిన్ (మర మనిషి) | ఒక వ్యక్తి శబ్దముతో కూడిన కదలికను కనుగొంటారు, వారు శబ్దమును దానికి సంబందించిన యాక్షన్ చేసి చూపిస్తే మరొకరు ఆ యాక్షన్ కు మరొక యాక్షన్ మరియు శబ్దమును జత చేసి చేస్తారు. ఇలా కొనసాగిస్తూ మిగిలన వారందరూ దీనిలో పాల్గొనే వరకు ఇది కొనసాగుతుంది. |
| ఒకరికొకరు పైకి లాగుకోండి | 3,4,5,6,?!! జతలుగా చేతులు పట్టుకుని , పాదము మధ్యలో ముట్టుకోవాలి. |
| పాస్ చేస్తు ఉండండి | ఒక లైనులో వెనక నిలబడిన వ్యక్తి వీపుపై ఒక సందేశాన్ని (గుర్తును) వ్రాస్తారు. ఎదుట ఉన్న వారు ఏమి వ్రాసారో ఊహించి దానిని వారి మునున్న వారి వెనుక వ్రాస్తూ మొదట నిలబడిన వ్యక్తి వరకూ రాస్తూ ఉండాలి. మొదటి వారు అది కరెక్ట్ గా చెప్పగలగాలి.<br>(ఉదా: త్రికోణము, స్మైలీ ఫేస్, అరటి పండు, గడియారం... |
| కాయిన్ డేట్ | ఒక్కో సభ్యునికి ఒక నాణెమును ఇవ్వండి. ఒక్కో వ్యక్తి వారికి పరిచయం లేని వేరొక వ్యక్తిని కలిసి ఆ కాయిన్ పై ఉన్న సంవత్సరం లో వారి జీవితంలో జరిగిన ఏదన్న సంఘటన వారికి చెప్పాలి. ఒకసారి ఇది పూర్తికాగానే వారు ఇంకొక వ్యక్తి దగ్గరకు వెళ్లి వారికి వీరి వ్యక్తి గత కథను చెప్పమనండి. దీని 5 నిముషాలు కేటాయించండి. |

<table>
<tr><td>యాక్షన్ నేమ్స్</td><td>ఒక పెద్ద సర్కిల్ లో నిలబడండి. వారి పేరును తెలియచేయడానికి వారు ఏదన్నా  యాక్షన్ను చేస్తారు. సర్కిల్ లో మొదట నిలబడిన వ్యక్తి వారి పేరును చెప్పి యాక్షన్ చేస్తారు.ప్రతీఒక్కరు ఆ పేరు చెప్పి , యాక్షన్ ను తిరిగి చేస్తారు. వారి ఎడమ ప్రక్క ఉన్న వారు అలానె  పేరు చెప్పి యాక్షన్ చేస్తూ కొనసాగిస్తూ తిరిగి  మొదట చెప్పిన వారి వరకూ చేయాలి. ఈ గేమ్ చాలా  ఫాస్ట్ గా చురుగ్గా ఉంటుంది.</td></tr>
<tr><td>నవ్వు మాత్రమే అసలైన భాష</td><td>మనుషులందరు మాట్లాడే ఒకే భాష నవ్వు అని ఊహించుకోండి. రూములోని ప్రతిఒక్కరు ఇతరులను మాట్లాడకుండ నవ్వు తోనే పలకరించుకోమనండి. ప్రతిఒక్కరినీ కదలి రూంలోని వారందరినీ ఒక నిమిషం పాటు ఇలా  పలకరించుకోమనండి.</td></tr>
<tr><td>ఈ నవ్వుని పాస్ చేయండి</td><td>ఈ పొడిగింపు ఆట లో మీరు ఒకసారి మాత్రమే ఒకరిని పలకరించాలి. ఒకరు నవ్వు తెప్పించే హ్యాండ్ షేక్,  నవ్వుతో  దీన్ని  ప్రారంబిస్తారు. ఒకసారి ఎవరైతే ఒక వ్యక్తిని పలకరిస్తారో ఆ వ్యక్తి మరల ఇంకొక వ్యక్తిని అలా  పలకరించుకుంటూ కొనసాగించండి. ఇది గ్రూపులోని ప్రతి వ్యక్తికీ చేరడానికి ఎంత సమయం పడుతుంది?</td></tr>
<tr><td>క్యాండీస్ ను కనుగొనండి</td><td>కొన్ని క్యాండీస్ ను నేలపై పరచండి. కొంత మందికి కళ్లగంతలు కట్టి ఎవరి సహాయం లేకుండా వారిని కనుగొనమనండి. 60 సెకన్ల తరువాత, వీరికి వాలంటీర్లను సహాయం చెయమనండి. వారిని ముట్టుకోకుండా దారిని మాత్రమే చెప్పాలి. ఇంకొక  60 సెకన్ల తరువాత వాలంటీర్లను కళ్ళగంతలు కట్టుకున్న  వారిని ఆ క్యాండీ ఎక్కడ ఉందో దాని వద్దకు తీసుకువెళ్ళమనండి.</td></tr>
<tr><td>నాకు ఇష్టమైనది ఏమిటి</td><td>ట్రయినర్ ఏదన్నా  ప్రకటించిన ప్రతీసారి ఒక్కో సభ్యుడు వారు ఆ రూములో ఏది వారికి ఇష్టమైనదో దాని వద్దకు వెళ్ళమనండి.<br>ఉదా:  "మీకు ఐస్ క్రీం ఇష్టమైతే ఎడమ వైపుకి లేదా పిల్లలు గనుక పండ్లు ఇష్టమైతే కుడి పక్కకు".<br><br>ఈ క్రింది ఉన్న చార్ట్ ప్రకారం ఈ గేమ్ ను ఆడండి, ఇంకా మీ సొంత ఆలోచనతో చేసుకోవచ్చు.
<table>
<tr><th>గో టు ద లెఫ్ట్ ఇఫ్ యు...</th><th>గో టు ద రైట్ ఇఫ్ యు...</th></tr>
<tr><td>మీరు  జూ  కి వెళ్ళడానికి ఇష్టపడతారా?</td><td>మీకు  ఆట వస్తువు ఇవ్వడానికి ఇష్టపడతారా?</td></tr>
<tr><td>మీ ఆట వస్తువులను మీరే తయారుచేసుకోండి</td><td>మీరు ఎక్కువగా కొనుక్కున్నది</td></tr>
<tr><td>మీ చిన్న నాటి సంగతులను జ్ఞాపకం తెచ్చుకోండి</td><td>మీరు కొంచెం మాత్రమే గుర్తుపెట్టుకునివుంటే</td></tr>
<tr><td>చర్చికి వెళ్ళడానికి మీకు ఇష్టం</td><td>మీరు చర్చి ను ఎప్పుడూ ఇష్టపడలేదు, ఎప్పుడూ వెళ్ళలేదు</td></tr>
<tr><td>ఒంటరిగా ఉండడానికి ఇష్టపడతారు</td><td>ఇతరులతో కలసి ఉండడానికి ఇష్టపడతారు</td></tr>
</table></td></tr>
<tr><td>కంటేజియస్</td><td>ఒక వ్యక్తిని ఎన్నుకుని వారిని మద్యలో ఉండమని ఇతరులందరినీ రూము చుట్టూ నిలబడమనండి. అందరిని చనిపోయిన వారిగా కదలకుండా ఉండమనండి. (నిలబడే ఉండి)</td></tr>
</table>

| | |
|---|---|
| (అంటువ్యాధి) | వారిలో కదలిక గాని శబ్దము గాని ఉండకూడదు. మధ్యన ఉన్న వ్యక్తి కంటేజియస్ స్థితిలో ఉన్నాడని అది మిగతా వారికి కూడ అంటుకుంటుందని చెప్పండి.<br>కాని వారు వారిని అంటుకుని మాత్రమే కదల్చవచ్చు.<br>వారు రూములో ఎవరినైన ముట్టుకున్న, వారు వెంటనే బ్రతికిన స్థితికి రావాలి .<br>ఆ మధ్యలో ఉన్న వ్యక్తి చేస్తున్న యాక్షన్లు మరియు శబ్దములు మిగతావారు అనుసరించాలి.<br>ఉదా: మధ్యలో ఉన్న వ్యక్తి చప్పట్లు కొడుతూ కంటేజియస్ గా ఉంటాడు.<br>వారు కదిలి వ్యక్తుల మధ్యకు వచ్చి వారిని ముట్టుకోగానే వారు బ్రతికిన స్థితికి వచ్చి చప్పట్లు కొడుతుంటారు. ఈ గేమ్ ను 2 లేదా 3 సార్లు ఆడండి<br>ఇది మీరు నవ్వుతో కూడుకున్నది గా చెయ్యవచ్చు, విచిత్రమైన నడకతో, పాట పాడుతూ, తుమ్ముకుంటూ, డ్యాన్స్ చేస్తూ, లేదా ఎవరన్న వారి సొంత ఆలోచనతో చేయమనండి. |